PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 226 | విజయవాడ, బుధవారం 19 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 19 March 2025 | Rs

పిడిఎఫ్ లేని సభను ఊహించలేం!

- శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు
- ఏడుగురు సభ్యులకు వీడ్కోలు

2

విను వీధి వీడి..

సునీతా, విల్మోర్‌లను తీసుకుని ఫ్లోరిడా తీరంలో దిగనున్న డ్రాగన్ క్యాప్సూల్

భారత్‌కు రావాలంటూ సునీతకు మోడీ ఆహ్వానం

7

ఇదేం పోలిక!

• కుంభమేళాను దండి యాత్రతో పోల్చిన ప్రధాని మోడీ

- ప్రతిపక్షాల ఆగ్రహం
- దద్దరిల్లిన లోక్‌సభ
- నేటికి వాయిదా

లోక్‌సభలో నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష సభ్యులు.. ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ చరిత్రలోనే కుంభమేళా ఒక మైలురాయి అని, దండి మార్చ్ లాగానే ఇది దేశాన్ని ఏకం చేసిందని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. నాటి జాతీయోద్యమంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మహాత్ముడు నడిపిన దండి యాత్ర ఓ ఉజ్వల ఘట్టం. స్వాతంత్ర్య సాధన లక్ష్యంతో సాగిన ప్రజా ఉద్యమం. దానితో ఏవిధంగానూ సరితూగని కుంభమేళాను దండియాత్రతో పోల్చడం పట్ల ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తొక్కిసలాట గురించి కనీస ప్రస్తావన కూడా లేకుండానే ప్రకటన చేయడంపైనా నిలదీశాయి. ప్రధాని ప్రకటనపై ప్రశ్నలు సంధిస్తూ ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభ దద్దరిల్లింది. సభ పలుమార్లు వాయిదా పడింది. ప్రధాని ప్రకటనపై స్పందించడానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అనుమతి కోరగా, స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇవ్వలేదు. కుంభమేళా సంబంధిత విషాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించడానికి కూడా ప్రధాని సిద్ధంగా లేరని రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రధాని వైఖరిపై ప్రతిపక్షాలు తీవ్రంగా నిరసన తెలిపాయి. తొలుత సభా కార్యకలాపాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైనా ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభ బుధవారానికి వాయిదా పడింది.

జనవరి 29న ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో అధికారిక లెక్కల ప్రకారం 30 మంది మరణించారు. ఫిబ్రవరి 18న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తులకు కేంద్ర ప్రభుత్వం, యుపి ప్రభుత్వ నిర్వహణా లోపమే కారణమని ప్రతిపక్షాలు విమర్శించాయి.

కేంద్రం వద్ద డేటా వుండదన్న మంత్రి

మహాకుంభమేళాలో తొక్కిసలాటపై యుపి ప్రభుత్వం దర్యాప్తు చేపట్టిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సభకు తెలిపారు. కుంభమేళాలో మరణాలు, గాయపడిన బాధితులకు సంబంధించిన డేటా కేంద్రప్రభుత్వం వద్ద లేదని చెప్పారు. కాంగ్రెస్ ఎంపి కె.సి.వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఈ విషయం తెలిపారు. శాంతి భద్రతలు, పోలీసులు ఈ రెండు అంశాలు రాష్ట్రానికి సంబంధించినవని అన్నారు. మతపరమైన కార్యక్రమాల నిర్వహణ, జనాల రద్దీ, వారికి సౌకర్యాల కల్పన, తదితర అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే వస్తాయన్నారు. ఒకవేళ ఏదైనా విపత్తు సంభవించి దర్యాప్తు చేపట్టాలన్నా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని సమర్థించుకుని రాగలవని చెప్పారు. కేంద్రం వద్ద అటువంటి వాటికి సంబంధించిన డేటా ఏమీ వుందని ఆయన రాతపూర్వక సమాధానంలో స్పష్టం చేశారు.

భారత్ గొప్పతనాన్ని ప్రపంచమంతా చూసింది : ప్రధాని మోడీ

అందరి సహకారంతో మహా కుంభమేళా విజయవంతమైందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ దండి మార్చ్ లాగానే ఇది దేశాన్ని ఏకం చేసిందని, భారత్ గొప్పతనాన్ని ప్రపంచం మొత్తం చూసిందని అన్నారు.

'నవభారతదేశం'లో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అనుమతి లేదు : రాహుల్‌గాంధీ

ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేతను పార్లమెంటులో మాట్లాడేందుకు అనుమతించాలని, కానీ 'నవ భారతదేశం'లో వారికి అనుమతి ఇవ్వబడదని రాహుల్‌గాంధీ విమర్శించారు. లోక్‌సభలో మాట్లాడేందుకు మిగతా 7లో

రాజ్యాంగ విరుద్ధం!

- జమిలీ ఎన్నికలపై జెపిసికి స్పష్టం చేసిన ఎ.పి.షా

న్యూఢిల్లీ : 'ఒక దేశం ఒక ఎన్నిక' రాజ్యాంగ విరుద్ధమైన ప్రతిపాదన అని ఢిల్లీ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎ.పి. షా స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన బిల్లును పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ముందు ఆయన సాక్ష్యమిస్తూ ఇందుకు సంబంధించి 12 పేజీల నోట్‌ను అందజేశారు. ఈ బిల్లు ప్రజాస్వామ్య సూత్రాలను, సమాఖ్య స్వభావాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేయాలని సిఫార్సు చేయడానికి ఎన్నికల కమిషన్‌కు అధికారం ఇవ్వడంతో సహా అనేక అంశాల్లో ఈ బిల్లు లోపభూయిష్టంగా వుందని మాజీ లా కమిషన్ చైర్మన్ కూడా అయిన షా చెప్పారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదిత బిల్లు రాజ్యాంగపరమైన అవసరాలన్నింటినీ నెరవేరుస్తోందని పేర్కొంటూ సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, షా వాదనలను తిరస్కరించారు.

దాదాపు ఐదు గంటలపాటు సాగిన విచారణలో బిజెపి ఎంపి పి.పి.చౌదరి నేతృత్వంలోని జెపిసి సభ్యులు సాల్వే, షాలను పలు ప్రశ్నలు అడిగారు. ఈ సమావేశం సానుకూలంగా సాగిందని చౌదరి వ్యాఖ్యానించారు. కమిటీ అభిప్రాయాలు కోరిన న్యాయ నిపుణుల్లో షా కూడా వున్నారు. ఒక దేశం ఒక ఎన్నిక ప్రతిపాదనతో ఆయన తీవ్రంగా విభేదించారు. పూర్తి స్థాయిలో ఐదేళ్ల కాలానికి అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని షా స్పష్టం చేశారు. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం ఆదా అవుతుందనే వాదనను కూడా షా కొట్టిపారేశారు. ఈ బిల్లు ప్రతిపాదనలకు ప్రత్యామ్నాయాలు ఏమిటని కమిటీ ప్రశ్నించగా, తన అభిప్రాయాలను తర్వాత కమిటీతో పంచుకుంటానని షా చెప్పారు.

విదేశీ వర్సిటీలను తీసుకొచ్చేందుకు కృషి

- అమరావతిలో బిట్స్ ఏర్పాటుకు 70 ఎకరాల భూమి కేటాయింపు
- ప్రైవేట్ యూనివర్సిటీల సవరణ బిల్లు చర్చలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెద్దయెత్తున ప్రైవేట్, విదేశీ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విదేశీ యూనివర్సిటీలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటి, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. శాసనసభలో మంగళవారం ఆయన 'ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల (స్థాపన, క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు-2025ను ప్రవేశపెట్టారు. దీనిని శాసనసభ ఆమోదించింది. అనంతరం బిల్లుపై జరిగిన చర్చలో సభ్యులు కొణతాల రామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎం ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 2016లో తెచ్చిన ప్రైవేట్ వర్సిటీల చట్టానికి గత ప్రభుత్వం ఐదు సవరణలు చేసిందని, అవి యుజిసి గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా ఉన్నాయని, గ్రీన్‌ఫీల్డ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలంటే టాప్-100 గ్లోబల్ వర్సిటీతో జాయింట్ డిగ్రీ ఉండాలని నిబంధన విధించారన్నారు. ఈ విషయంలో యుజిసి నిబంధనలు వేరుగా ఉన్నాయన్నారు. పూర్తిస్థాయిలో చర్చించి ఆ చట్టాన్ని సవరించాల్సి ఉందని, విశాఖలో ఎఐ వర్సిటీ, అమరావతిలో స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పలు ప్రైవేట్ వర్సిటీలు ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుతో చర్చలు జరుపుతున్నాయని, యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఎఎంఇ వర్సిటీ ఫిలిప్పీన్స్ ఆసక్తి కనబరచాయన్నారు. అమరావతి, విశాఖపట్నంకే కాకుండా ఇన్సెంటివ్‌లు ఎక్కువగా ఇచ్చి రాయలసీమకు కూడా వర్సిటీలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కనిగిరి ప్రాంతానికి ట్రిపుల్ ఐటి ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ పేర్కొన్నారు. వర్సిటీలకు సంబంధించి సవరణ చేయాలంటే శాసనసభ, మండలికి మాత్రమే అధికారం ఉందని, అందుకే ఈ సవరణ బిల్లు ప్రతిపాదిస్తున్నామని మంత్రి తెలిపారు. అమరావతిలో బిట్స్ ఏర్పాటుకు 70 ఎకరాల భూమి కేటాయించేందుకు కేబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

అమ్మేసే నిర్ణయంలో మార్పు లేదు

- 'ఉక్కు' ప్రైవేటీకరణ ఆగిందా? అన్న పబ్లిక్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదుపై కేంద్రం తాజా సమాధానం
- టిడిపి కూటమి మోసానికి మరో సాక్ష్యం
- ఆందోళనలో కార్మికులు, నిర్వాసితులు

7

డీలిమిటేషన్‌తో మోడీ సర్కారు మరో కుట్ర

- మావోయిస్టుల పేరుతో గిరిజనులపై దాడులు
- సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) పేరుతో మోడీ ప్రభుత్వం మరో కుట్రకు తెరతీస్తోందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. విజయవాడలోని దాసరి భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్‌లలో బిజెపి ప్రభావం లేకపోవడంతో అక్కడ బలం పుంజుకోవడానికి అనేక కుయుక్తులు పన్నుతోందని చెప్పారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాల హక్కులను కాల రాస్తోందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ విరుద్ధ చర్యల్ని వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య పార్టీలతో దేశ స్థాయిలో ఇండియా ఐక్య సంఘటన ఏర్పడిందన్నారు. పోలీసుల పహారాలో చత్తీస్‌గఢ్ ఉందని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లో ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల అణచివేత ముసుగులో భద్రతా దళాలు అమాయక గిరిజనులపై దాడులకు తెగబడుతున్నాయని చెప్పారు. మావోయిస్టులు, గిరిజనులను అణచివేసి ఆ భూములను కార్పొరేట్ రంగాలకు అప్పగించడానికి కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను తిరిగి రాయడానికి మితవాద, మతవాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. ఎయిర్ టెల్, జియో కలిసి స్పెక్ట్రమ్‌ను ఏలాన్ మస్క్‌కు ధారాదత్తం చేయడానికి సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. మస్క్ పెంటగాన్‌కు మద్దతు ఇస్తున్నాడని, తద్వారా దేశ రహస్యాలను అమెరికా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం, ఒకే ఎన్నికలు తదితర రాజ్యాంగ వ్యతిరేక విధానాలను మోడీ ప్రభుత్వం అవలంభిస్తోందన్నారు. ఉత్తరాది,దక్షిణాది అనే ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తూ, ప్రజల మధ్య చిచ్చు రేపేలా ఈ విధానాలు ఉన్నాయని తెలిపారు. సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా క్షేత్ర స్థాయి నుంచి పార్టీ పునర్నిర్మాణమే లక్ష్యంగా దృష్టి కేంద్రీకరించామని, ఆ దిశగా పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్నట్లు మిగతా 7లో

వడదెబ్బకు రైతు మృతి

ప్రజాశక్తి- రామచంద్రాపురం (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు వడదెబ్బతో మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యుల కథనం ప్రకారం... రైతు ఎం.చంగల్రాయ యాదవ్ (65) మంగళవారం ఉదయం తన పొలానికి వెళ్లారు. పొలం పనులను 11 గంటలకు ముగించుకొని ఎండలో ఇంటికి చేరుకున్నారు. ఆ తర్వాత కాసేపటికే కళ్లు తిరుగుతున్నాయంటూ కుటుంబ సభ్యులకు తెలిపి కింద పడిపోయారు. 108 వాహనంలో తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసం మోగిన డప్పులు!

- మహాధర్నాకు భారీగా తరలివచ్చిన కళాకారులు
- భోజనానికి వెళుతున్న నాయకుల అరెస్టు
- తీవ్ర నిరసనతో విడుదల

డప్పు కళాకారుల పోరాటానికి మద్దతు తెలియజేస్తున్న వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

డప్పు కళాకారుల డప్పుల దరువుతో విజయవాడ ధర్నాచౌక్ మంగళవారం హోరెత్తింది. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం (ఎపిడికెఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతల నుండి తరలివచ్చిన డప్పు కళాకారులు ధర్నా చౌక్‌లో కదం తొక్కారు. వయో పరిమితి లేకుండా డప్పు కళాకారులందరికి డప్పు డ్రస్సు, గజ్జెలు ఇచ్చి డప్పు పండుగ నిర్వహించాలని, జిల్లాల్లో డప్పు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని నినదించారు. వీరి నినాదాలు, డప్పుల మోతతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. కార్యక్రమం ముగిసిన తరువాత భోజనానికి వెడుతున్న సంఘ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సిఐ దురుసుగా ప్రవర్తించడం, నోటికొచ్చినట్లు మాట్లాడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం కావడంతో అరెస్ట్ చేసిన వారిని పోలీసులు విడిచిపెట్టారు. అంతకుముందు ఎపిడికెఎస్ అధ్యక్షులు ఎండి ఆనంద్ అధ్యక్షతన జరిగిన సభలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ మాట్లాడుతూ డప్పు కళాకారులపై ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు. డప్పు కళాకారులకు పింఛన్ నాలుగు వేలు మాత్రమే ఇస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటక కళాకారులకు ఇచ్చిన విధంగానే డప్పు కళాకారుల పింఛన్ ఏడు వేల రూపాయలకు పెంచాలన్నారు. డప్పు కళాకారుల మిగతా 7లో

డిఎస్‌సి మరింత జాప్యం!

- ఖాళీల భర్తీకి ఎస్‌సి వర్గీకరణతో లింకు
- నిరుద్యోగుల్లో ఆందోళన



మెగా డిఎస్సీ కోసం నిరుద్యోగుల ఆందోళన (ఫైల్)

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కూడా మరింత జాప్యం కానుందని సమాచారం. ఎస్‌సి వర్గీకరణతో ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం లింకు పెట్టడమే దీనికి కారణం. అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ పరిణామంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో మెగా డిఎస్‌సి పైనే తొలి సంతకం చేస్తానని నిరుద్యోగులకు హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పటి వరకు కేవలం సంతకాన్ని మాత్రం చేసిన సంగతి తెలిసింది. కానీ, ఆ తరువాత ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు. మరోవైపు పాఠశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 16 వేలకు కుదించారు. నేడో రేపో నోటిఫికేషన్ వస్తుందంటూ ప్రభుత్వంలోని కీలక నేతలు ప్రకటనలు చేశారు. దీంతో నోటిఫికేషన్ ఖాయమని నిరుద్యోగులు భావించారు. ఈ దశలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలపై అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఏక సభ్య కమిషన్ నివేదికను కేంద్ర ఎస్సి కమీషన్‌కు పంపుతామ అక్కడి నుండి అనుమతి వచ్చిన తరువాత వర్గీకరణ చేస్తామని వివరిస్తోంది. మరోవైపు వర్గీకరణ విషయం తేలిన తరువాతే డిఎస్సి, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ అంతా ఇప్పటికిప్పుడు పూర్తి కాదన్న అభిప్రాయం పరిశీలకుల్లోనూ, నిపుణుల్లోనూ వ్యక్తమవుతోంది. దీంతో డిఎస్‌సితో పాటు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కూడా వెనక్కిపోయినట్టేనని భావిస్తున్నారు.

వ్యూహం ప్రకారమేనా...

రాష్ట్ర విభజన అనంతరం సుమారు 1.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. గత పదేళ్లలో వేలాదిగా ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్ట లేదు. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తీసుకుని వారితో పని చేయించుకోవడంతోపాటు, ఉన్న శాశ్వత ఉద్యోగులపైనే పని భారం పెంచుతోంది. ఖాళీలను భర్తీ చేసే విషయంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు సిద్ధంగా లేని ప్రభుత్వం తెరవెనుక ఉండి నడిపిస్తున్నదే ఈ కథ అనే ఆరోపణలు ఉన్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047లో సైతం ప్రభుత్వ యంత్రాంగంలో లేటరల్ రిక్రూట్‌మెంట్, అప్రెంటిస్ విధానం, ఎ.ఐ వినియోగం వంటివి ప్రముఖంగా ప్రస్తావించారు. దీనినిబట్టి లక్షలాది ఖాళీలను భర్తీ చేసే యోచన ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని స్పష్టం అవుతోంది. నిరుద్యోగుల ఆగ్రహాన్ని పక్కదోవ పట్టించేందుకు ప్రభుత్వం రకరకాల దారులను అన్వేషిస్తోంది. అందులో భాగంగానే వర్గీకరణను కూడా ఒక సాకుగా వాడుకుంటోందన్న అభిప్రాయాలు బలంగా వినవస్తున్నాయి.

మరిన్ని చిక్కులు ...!

వర్గీకరణను 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా తొలుత ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు చాలా సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం మిగతా 7లో

తాడిపత్రి మండలం తలారిచెరువు వద్ద ఉన్న ఏపి జెన్‌కో పవర్ ప్లాంట్‌లో ప్యానెల్‌ను పరిశీలిస్తున్న వి.శ్రీనివాసరావు

విద్యుత్ ఒప్పందాలను పునఃసమీక్షించాల్సిందే...

- రైతుకు నష్టం, వినియోగదారుడిపై భారం వేసేలా నిర్ణయాలు
- అదాని కేసులో మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించాలి : వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందాలు రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉండడమే కాకుండా వినియోగదారుడిపైనా భారం మోపే విధంగా ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల ధరలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. రైతులకు, వినియోగదారులకు నష్టం కలిగించేలా ఉన్న విద్యుత్ ఒప్పందాలను పరిశీలించి ధర తగ్గించి కొనుగోలు చేయాలని కోరారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం ఆయన అనంతపురం జిల్లాలో పర్యటించారు. తాడిపత్రి ప్రాంతంలోని తలారి చెరువు వద్ద 20 ఎకరాల్లో ఉన్న ఎపి జెన్‌కో పవర్ మిగతా 7లో

వైద్య బీమాలోకి ఎల్‌ఐసి

- ఈ నెలలోనే ఓ సంస్థలో వాటా కొనుగోలు
- ఎల్‌ఐసి ఛైర్మన్ సిద్ధార్థ మోహంతి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) అతి త్వరలోనే వైద్య బీమా రంగంలోకి అడుగు పెట్టనుంది. ఇందుకోసం ఓ ఆరోగ్య బీమా సంస్థలో వాటా కొనుగోలుకు చర్చలు జరుపుతోంది. ఇదే విషయాన్ని ఎల్‌ఐసి ఛైర్మన్ సిద్ధార్థ మోహంతి మంగళవారం వెల్లడించారు. వైద్య బీమా కంపెనీలో వాటాల కొనుగోలు అంశంపై మార్చి 31 కల్లా పూర్తి స్పష్టతను ఇవ్వనున్నామని చెప్పారు. అయితే ఏ కంపెనీలో వాటా కొనుగోలు చేసే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. కాగా.. మెజారిటీ వాటా 51 శాతం లేదా అంతకంటే ఎక్కువ వాటాను మాత్రం కొనుగోలు చేయడం లేదన్నారు. దీంతో మైనార్టీ వాటాను కొనుగోలు చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఎల్‌ఐసి విలువ, బోర్డు నిర్ణయాలు ఇతరత్రా అవకాశాల్ని పరిగణనలోకి తీసుకొని మిగతా 7లో

ఎన్‌ఎస్‌ఎసి సమావేశానికి మంత్రి జనార్ధనరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ (ఎన్‌ఎస్‌ఎసి) కమిటీ సమావేశంలో రాష్ట్ర ఆర్‌అండ్‌బి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి పాల్గొననున్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 19న ఎన్‌ఎస్‌ఎసి సమావేశం జరగనుందని ఆ శాఖ వెల్లడించింది. కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాలశాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సుదీర్ఘ తీర ప్రాంతం గల దేశంలో మారిటైమ్ రంగ అభివృద్ధి, పోర్టుల అనుసంధానం, ఆధునీకరణ, బ్లూ ఎకానమీకి ప్రోత్సాహం వంటి కీలక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకోనున్నారు. సమావేశానికి తీర ప్రాంత రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

జలవనరులశాఖలో ఇద్దరు ఇఇల సస్పెన్షన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బదిలీలు చేసినా విధుల్లో చేరని ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఇరిగేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. బదిలీల్లో భాగంగా శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా ఎస్ మల్లికార్జునరావు, ఎస్ లక్ష్మనాయక్‌లను నియమించారు. వారు విధుల్లో చేరలేదు. దీంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ద్రవ్యోల్బణం నియంత్రణకు చర్యలు

- మంత్రివర్గ ఉప సంఘం (జిఒఎం)

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ద్రవ్యోల్బణం నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం (జిఒఎం) పేర్కొంది. సచివాలయంలో మంగళవారం మార్కెట్ ధరల పర్యవేక్షణపై సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంత్రుల బృందం భేటీ అయ్యింది. భేటీలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలను ఎప్పటికప్పుడు సమీక్షించి వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. బియ్యం, కందిపప్పు, వంట నూనె, టమోటా, ఉల్లిపాయల ధరల స్థిరీకరణపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ధాన్యంపై మార్కెట్ రుసుము (రెండు శాతం నుంచి ఒకశాతం తగ్గించేందుకు కేబినెట్ ఆమోదానికి నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తృణ ధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ సగటు 3.61 శాతం కంటే రాష్ట్ర ద్రవ్యోల్బణం రేటు 2.44 శాతం తక్కువగా నమోదైందన్నారు. దేశ వ్యాప్తంగా తక్కువగా ద్రవ్యోల్బణం నమోదవుతున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం నాలుగో స్థానంలో వరుసగా 3 నెలలు ఉందని మంత్రుల బృందం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 154 మండల కేంద్రాలు, 151 రైతు బజార్ల నుంచి ప్రతిరోజూ సిపియాప్ ద్వారా ధరలను సేకరించి వాటిపై విశ్లేషణ చేస్తున్నట్లు మంత్రులకు అధికారులు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13 జిల్లాలకు ఉన్న ధర నివేదిక కేంద్రాలను 26 జిల్లాలకు పెంచేలా ఏప్రిల్ నుంచి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



యనమల రామకృష్ణుడు, దువ్వారపు రామారావు, బిటి నాయుడు, పర్చూరి అశోక్‌బాబు, కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, పాకలపాటి రఘువర్మ

పిడిఎఫ్ లేని సభను ఊహించలేం!

- శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు
- ఏడుగురు సభ్యులకు వీడ్కోలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిడిఎఫ్ సభ్యులు లేని సభను ఊహించలేమని శాసనమండలి ఛైర్మన్ కె మోషేన్ రాజు అన్నారు. ఈ నెల 29తో పదవీకాలం పూర్తవుతున్న యనమల రామకృష్ణుడు, దువ్వారపు రామారావు, బిటి నాయుడు, పర్చూరి అశోక్‌బాబు, కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, పాకలపాటి రఘువర్మకు ఛైర్మన్ సహా, మంత్రులు, ఎమ్మెల్సీలు మంగళవారం మండలిలో ఘనంగా వీడ్కోలు పలికారు. వీరిలో బిటి నాయుడు తిరిగి మండలికి ఎన్నిక కావడంతో ఆయనకు వీడ్కోలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోషేన్ రాజు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజలకు మంచి చేసే నిర్ణయాలు తీసుకుంటే పిడిఎఫ్ సభ్యులు సమర్ధిస్తారని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే విమర్శిస్తారని చెప్పారు. పార్టీలకు అతీతంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలను, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ, రైతుల, కార్మికుల సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం చేస్తున్న కృషి మరువలేనిదన్నారు పదవీకాలం ముగిసినందున ఇప్పటి వరకు నాలుగు గోడల మధ్య ప్రస్తావించిన సమస్యలనే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూపిడిఎఫ్ సభ్యులు లక్ష్మణరావుతోపాటు పలువురు సభ్యులు 2007 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, రైతుల సమస్యలు, నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. సీనియర్ సభ్యులు యనమల రామకృష్ణుడు హయాంలోనే శాసనసభ ప్రత్యక్ష ప్రసారాలు అమలులోకి వచ్చాయన్నారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. పెద్దల సభలో పాల్గొంటే తమకు కొంత అనుభవం, గణాంకాలు తెలుస్తున్నాయని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. వీడ్కోలు సభ నిర్వహించడం మంచి సంప్రదాయం అని దీనిని కొనసాగించాలన్నారు. పదవీకాలం పూర్తయిన సభ్యులంతా గత ఆరేళ్లలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. మండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్, చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, సభ్యులు వెంపాడ చిరంజీవి, చంద్రగిరి ఏసురత్నం, తోట త్రిమూర్తులు, మర్రిరాజశేఖర్, టి కల్పలత, కంచర్ల శ్రీకాంత్, కుంభా రవిబాబు, పండుల రవీంద్ర, మొండితోక అరుణ్‌కుమార్, వంకా రవీంద్ర, మురుగుడు హనుమంతరావు, వరుదు కల్యాణి తదితరులు మాట్లాడారు. వీడ్కోలు సభలో పిడిఎఫ్ సభ్యులు లక్ష్మణరావు ముగింపు ఉపన్యాసం చేస్తూ 2007 నుంచి తాము ఐదుగురు ముఖ్యమంత్రుల హయాంలో పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాడామని తెలిపారు. వైఎస్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, ట్రిపుల్ ఐటిలను సమర్ధించామని, అలాగే గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశామన్నారు. పిడిఎఫ్ సభ్యులు ఐవి రావు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్ల సమస్యలపై చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి, తిరిగి చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి వద్ద అనేక పోరాటాలు చేశామన్నారు. గరిష్టంగా 43 శాతం ఫిట్‌మెంట్ సాధించిన ఫలాలు ఉద్యోగులు, పింఛనుదారులు పొందుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీగా లేకున్నా ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు. పి రఘువర్మ మాట్లాడుతూ.. మండలిని రద్దు చేయాలన్న ప్రతిపాదనకు వ్యతిరేకంగా పోరాడామన్నారు. ఇంకా బిటి నాయుడు, దువ్వారపు రామారావు, అశోక్‌బాబు తదితరులు మాట్లాడుతూ.. ఆరేళ్లలో రెండు ప్రతిపక్ష, అధికార పక్షపాత్రను పోషించామని తెలిపారు.

క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి

- మండలిలో పిడిఎఫ్ సభ్యులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఐ వెంకటేశ్వరరావు, బి గోపిమూర్తి కోరారు. రాష్ట్రంలో క్రీడా ప్రాంగణాల సంఖ్య, కొత్తగా ఏర్పాటుచేసే వాటి వివరాలు చెప్పాలని క్రీడాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డిని శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో మంగళవారం కోరారు. రాష్ట్రంలో 25 స్టేడియాలు, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాలు 44 ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా సభ్యులు వెంకటేశ్వరరావు, గోపిమూర్తి మాట్లాడుతూ.. క్రీడలపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో ఇప్పటికీ స్టేడియాలు ఏర్పాటు చేయలేదని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల క్రీడా స్థలాలు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని తెలిపారు. కొన్ని ఎయిడెడ్ విద్యాసంస్థలు ఆట స్థలాలను షాపింగ్ కాంప్లెక్సులుగా నిర్మిస్తున్నాయని తెలిపారు. క్రీడా స్థలాలు లేని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు నిరాకరించాలని కోరారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆటల పోటీలు సింథటిక్ ట్రాక్‌లపై జరుగుతున్నాయని, రాష్ట్రంలోనూ ఈ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థల్లో సుమారు 240 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారని చెప్పారు. వీరిని జిల్లా ప్రాధికారిక సంస్థల్లో విలీనం చేయాలని కోరారు. గత ప్రభుత్వం క్రీడా వికాస కేంద్రాల్లో తీసుకొచ్చిన ప్లే అండ్ పే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభ్యులు మాట్లాడిన అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్లే టు పే విధానంపై విమర్శలు వచ్చాయని, ఈ విధానాన్ని రద్దు చేసి ఉచితంగా శిక్షణ ఇచ్చే సౌకర్యం కల్పిస్తామని మంత్రి సమాధానం చెప్పారు.

50 ఏళ్లకే పింఛను పరిశీలిస్తున్నాం : మంత్రి కొండపల్లి

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛను అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని సెర్ప్ సిఇఒ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. '50 ఏళ్ల వయసు గల అందరికీ పింఛను పథకం' కింద 2024-25 కాలంలో ఎంతమందికి పింఛన్లు అందించారని వైసిపి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, టి మాధవరావు, బి ఇజ్రాయిల్... మంత్రిని అడిగారు. పింఛను పథకం కింద 50-59 ఏళ్ల వయసు గల వికలాంగులు, వితంతువులకు 12,09,732 మందికి అందించామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా వైసిపి సభ్యులు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 9 నెలలు ముగిసినా ఇప్పటి వరకు ఈ పథకం కార్యరూపం దాల్చలేదన్నారు. ఈ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ఏదైనా సమాచారం సేకరించిందా? లేదా అని ప్రశ్నించారు. మంత్రి మాట్లాడుతూ.. 50 ఏళ్లకే పింఛన్ ఎన్నికల హామీ ఉందని, దీనికి కార్యాచరణ ఉందన్నారు. దీనిపై అంచనాలు సిద్ధం చేస్తున్నామని, భవిష్యత్తులో అమలు చేస్తామన్నారు.

ప్రభుత్వ తీరు వినాశకరం

- ముఖ్యమంత్రికి వైసిపి ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలకు వైద్యసేవలు అందించే ఆస్పత్రి నిర్మాణ విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వినాశకరమని వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్... ముఖ్యమంత్రికి మంగళవారం లేఖ రాశారు. సుమారు ఐదు లక్షల మంది జనాభాకు నందిగామ ఆస్పత్రి ప్రధాన చికిత్సా కేంద్రంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో దీన్ని 100 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు ఆలోచన చేసి భూసేకరణకు రూ.2.5 కోట్లు, నిర్మాణానికి రూ.31.98 కోట్లు మంజూరు చేస్తూ జిఒ 46 ఇచ్చిందని పేర్కొన్నారు. స్థానిక రైతులు నిర్మాణానికి అవసరమైన ఐదెకరాల భూమిని బడ్జెట్లో కేటాయించిన ధరకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. దీనిలో భాగంగా జాతీయ రహదారికి ఆనుకుని స్థలంలో ఆస్పత్రి నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. 2024 మార్చిలో శంకుస్థాపన కూడా చేశారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం దీనిపై భిన్నవైఖరి తీసుకోవడంతో ఆస్పత్రి నిర్మాణం నిలిచిపోయిందని వివరించారు. అలాగే ప్రస్తుతం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి ఐదెకరాల స్థలంలో 100 పడకల ఆస్పత్రి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పిచ్చమ్మకు కన్నీటి వీడ్కోలు

- ముగిసిన అంత్యక్రియలు
- నివాళులర్పించిన జగన్, వైసిపి నాయకులు

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న జగన్, విజయమ్మ

ప్రజాశక్తి-మేదరమెట్ల (బాపట్ల జిల్లా)

రాజ్యసభ సభ్యులు, టిటిడి పాలకమండలి మాజీ అధ్యక్షులు వైవి. సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రం పిచ్చమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు. బాపట్ల జిల్లా మేదరమెట్లలోని వారి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్. జగన్‌హన్ రెడ్డి మేదరమెట్లలో పిచ్చమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో వైఎస్.విజయమ్మ, జగన్‌మోహన్ రెడ్డి మేనమామ రవీంద్రారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు ప్రణీత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రులు ఆదిమూలం సురేష్, అంబటి రాంబాబు, వైసిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున, వరికూటి అశోక్ బాబు, వరికూటి అమృతపాణి, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాణ్యం హనిమిరెడ్డి, చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు, జోగి రమేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మహాధర్నాలో పాల్గొన్న ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

తొలగింపులు ఆపకపోతే సమ్మెకు సిద్ధం

- స్టీల్‌ప్లాంట్ ఇడి వర్క్స్ కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కాంట్రాక్టు కార్మికుల తొలగింపును ఆపకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు ఉక్కు యాజమాన్యాన్ని హెచ్చరించారు. కార్మికుల తొలగింపులను నిరసిస్తూ స్టీల్ ప్లాంట్ ఇడి వర్క్స్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మహాధర్నా చేపట్టారు. స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని రీజనల్ లేబర్ కమిషనర్ ఆదేశించిప్పటికీ ఉక్కు యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. కార్మికులను తొలగించడానికి బలవంతంగా మెడికల్ టెస్టులు చేస్తుండటం దుర్మార్గమన్నారు. ఇప్పటికే సుమారు వెయ్యి మందిని తొలగించారని, మరో వెయ్యి మందిని తొలగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చింది కార్మికులను తొలగించడానికా? అని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం కలుగజేసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కాంట్రాక్టు కార్మికులను తొలగించకుండా చూడాలని కోరారు. అనంతరం జిఎం (హెచ్ఆర్) భానుకు వినతిపత్రం అందజేశారు. తొలగింపులను నిరసిస్తూ ఈ నెల 23న గాజువాక నుంచి కూర్మన్నపాలెంలోని ఉక్కు దీక్షా శిబిరం వరకూ పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జి.శ్రీనివాసరావు, మంత్రి రవి, కె.వంశీ, ఉరుకూటి అప్పారావు, వేణు, ఉమ్మిడి అప్పారావు, రామిరెడ్డి, చట్టి నర్సింగరావు, సోమరాజు. అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల విలీనంపై నిరసన

ప్రజాశక్తి-చాగల్లు (తూర్పుగోదావరి)

తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చాగల్లు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (జూనియర్ బేసిక్)ను మరో పాఠశాలలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, సిపిఎం నాయకులు ధర్నా చేశారు. 1938లో ప్రారంభమైన ఈ పాఠశాలను పక్క గ్రామమైన నెలటూరు పాఠశాలలో మూడు, నాలుగు, ఐదు తరగతులను విలీనం చేసి ఈ పాఠశాలను ఫౌండేషన్ పాఠశాలగా చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు, సిపిఎం, సిఐటియు నాయకులు వ్యతిరేకించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ పిల్లలు ఒకటిన్నర కిలోమీటర్ల దూరం ప్రతిరోజూ నడిచి వెళ్లి రాలేరని, తమ గ్రామంలోని పాఠశాలను విలీనం చేయరాదని కోరారు. ఈ ధర్నాల్లో సిఐటియు నాయకులు గారపాటి సుబ్బారావు, కంకటాల బుద్ధుడు, ఎస్‌కె ఆదాం పాల్గొన్నారు.

ప్రపంచంలోనే మెరుగ్గా 'మనమిత్ర'

- వాట్సాప్ గవర్నెన్స్‌పై లఘు చర్చలో మంత్రి లోకేష్
- వందరోజుల్లో ఎఐ ఆధారిత వాయిస్ సేవలు
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణ
- కార్యాలయాల చుట్టూ తిరగకుండా శాశ్వత పత్రాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మనమిత్ర పేరుతో అందిస్తున్న వాట్సాప్ సేవలను ప్రపంచంలోనే మెరుగైన సేవగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై మంగళవారం అసెంబ్లీలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి 500 రకాల ప్రభుత్వ సేవలను మనమిత్ర వాట్సాప్ ద్వారా అందిస్తామని తెలిపారు. 1983లో ఎన్‌టిఆర్ పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారని, సింగపూర్ సిటిజన్ సర్వీసు ద్వారా సిఎం చంద్రబాబు ప్రేరణ పొంది విద్యుత్ బిల్లులను ఎలాక్ట్రానిక్ పద్ధతిలో తీసుకొచ్చారని తెలిపారు. ప్రైవేటు సేవలన్నీ ఇంటిముందుకు వస్తున్నప్పుడు ప్రభుత్వ సేవలు ఎందుకు రావడం లేదనే అంశంపై ఆలోచన చేశామని, దానికి అనుగుణంగా ప్రభుత్వ సేవలను కూడా ఇంటిముందుకు తెచ్చేలా పాలన సాగిస్తున్నామని వివరించారు. ఆఫీసులకు వెళితే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని, లేనిపోని సమస్యలు వస్తున్నాయని వివరించారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలంలో ఎంపిటిసిలు టిడిపి, జనసేన కలిసి గెలుచుకున్న రిజర్వేషన్ విషయంలో అప్పటి ఎమ్మెల్యే అడ్డుపడ్డారని, కుల ధ్రువీకరణ పత్రం అందకుండా చూశారని తెలిపారు. అక్కడ నుండే తనకు వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన మొదలైందని వివరించారు. విజిబుల్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లో పరిపాలన ఉండాలనేది తన నినాదమని తెలిపారు. ప్రజల దైనందిన జీవితంలో రాజకీయ నాయకులు, అధికారుల అవసరం ఉండకూడదనే ఉద్దేశంతోనే ఉన్నామని చెప్పారు. కొత్త యాప్‌తో అవసరం లేకుండా వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందించే అవకాశాన్ని వినియోగించుకునేలా చేశామని తెలిపారు. ప్రస్తుతం 200 సేవలు అందిస్తున్నామని, తర్వాత వాటిని పెంచుతామన్నారు. సింగపూర్‌తో స్మార్ట్ నేషన్ ఇనిషియేటివ్ కింద ఎఐపవర్‌తో సేవలు అందిస్తున్నారని వివరించారు. యుఎఇ వంటి దేశాలు వాట్సాప్ ఆధారిత సేవలు అందిస్తున్నాయని, దీనిలో విప్లవాత్మక మార్పులు వస్తాయని బలంగా నమ్ముతున్నట్లు వివరించారు. దీనిలో ప్రజలకు నేరుగా అందించే సేవలు, రెండోది హ్యూమన్ ఇంటర్వెన్స్, సంస్కరణలు అమలు ద్వారా సేవలు అందించడం వంటి పద్ధతులు పాటించనున్నట్లు తెలిపారు. ఒకసారి సర్టిఫికెట్ ఇచ్చాక మళ్లీ మళ్లీ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండా పర్మినెంట్ సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. క్లిష్టతరమైన సేవలను చట్టాలను సవరించి సర్వీసులు అందుబాటులోకి తేస్తామని చెప్పారు. వీటికి ట్యాంపరింగ్ అవకాశం లేకుండా క్యూఆర్ కోడ్, ఎఐ ఎనేబుల్ చేశామని తెలిపారు. దీనివల్ల ఖర్చు తగ్గుతుందని పేర్కొన్నారు. ఎపిపిఎస్‌సి డాక్యుమెంట్ వెరిఫికేషన్ కూడా సమయం తీసుకుంటోందని, నూతన విధానంలో క్యూఆర్ కోడ్ వెరిఫికేషన్ సులభతరం చేస్తామని తెలిపారు. పేమెంట్స్ అన్నీ ఒకే ప్లాట్‌ఫాం మీదకు తీసుకొచ్చామని చెప్పారు. ఎఐ చాట్‌బాట్ ద్వారా బస్ టికెట్లు, ఇతర సేవలను వాయిస్ కాల్‌తో అందేలా చూస్తామని తెలిపారు. దేవాదాయశాఖలో 77 సేవలను మనమిత్రలోకి తీసుకొచ్చామని, టిటిడి సేవలను కూడా అందులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. విద్యుత్‌శాఖకు సంబంధించి 39 సర్వీసులు అందిస్తున్నామన్నారు. మొత్తంగా 25 లక్షల సేవలు ఇప్పటి వరకూ అందించామని పేర్కొన్నారు. త్వరలో విద్యార్థుల ఫలితాలు కూడా వాట్సాప్ ద్వారానే పంపిస్తామని చెప్పారు. 2025 జనవరి నుండి 1.23 కోట్ల ట్రాన్సాక్షన్స్ జరగ్గా, వాట్సాప్ ద్వారా 41.4 శాతం అందించామని వివరించారు. ప్రజలు సులభంగా సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. దీనిలో ఎటువంటి హ్యాకింగ్ ఉండదని, గతంలో తప్పుడు ప్రచారం చేస్తే రూ.10 కోట్లు ఇస్తానని సవాల్ చేశానని, స్పందన లేదని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విధానాన్ని వాట్సాప్ గవర్నెన్స్ కిందకు తీసుకొస్తామని చెప్పారు. ఈ చర్చలో సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, బొజ్జల సుధీర్‌రెడ్డి, నజీర్ అహ్మద్, ఎన్ ఈశ్వరరావు, లోకం మాధవి, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఆదినారాయణరెడ్డి, కొణతాల రామకృష్ణ, జివి ఆంజనేయులు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, బూర్ల రామాంజనేయులు, విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు.

కర్నూలు పిఎఫ్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పెన్షనర్స్

కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలివ్వాల్సిందే..

- పలు జిల్లాల్లో పిఎఫ్ కార్యాలయాల వద్ద ఆందోళనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇపిఎస్ - 95 పెన్షనర్స్ ఆలిండియా కో-ఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో పిఎఫ్ కార్యాలయాల ఎదుట పెన్షనర్లు ఆందోళనలు చేపట్టారు. భార్యాభర్తలకు మెడికల్ సదుపాయం కల్పించాలని, సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణ రాయితీలను పునరుద్ధరించాలని నినాదాలు చేశారు.

విశాఖలోని మర్రిపాలెంలో ఉన్న రీజనల్ పిఎఫ్ కార్యాలయం సమీపంలో నిరసన తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్‌రావు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కనీస పెన్షన్ రూ.9000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించకుండా అర్హులందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరంలో పిఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి.శంకరరావు, కార్యదర్శి ఒఎస్‌ఎన్ మూర్తి మాట్లాడారు.

కర్నూలు పిఎఫ్ కార్యాలయం ముందు ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె సుధాకరప్ప అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. బిఎస్‌ఎన్‌ఎల్ డిఒటి పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.యాకోబు పాల్గొన్నారు. కడప పిఎఫ్ ఆఫీస్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... పెన్షనర్ల సమస్యలపై గతంలో బిజెపి ప్రభుత్వం వేసిన హై పవర్ కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలోని పిఎఫ్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం పిఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

డిగ్రీలు చదివి కూలి పనులకు వెళ్తున్నాం

- రాజధాని ప్రాంత యువత ఆవేదన
- అప్పుల రాజధాని వద్దు ప్రజా చైతన్య యాత్రలో సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

'పనులు దొరకడం లేదు.. డిగ్రీలు చదివి కూలి పనులకు వెళ్తున్నాం.. సోలార్ కనెక్షన్లు తీసుకోకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తున్నారు.. టిడ్కో ఇళ్లకు బకాయిలు చెల్లించాలని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తున్నారు' అంటూ సిపిఎం నాయకుల వద్ద రాజధాని ప్రాంత ప్రజలు, యువత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలు మంగళవారం పలు జిల్లాల్లో శనివారం కొనసాగాయి. వీధి దీపాలు, పారిశుధ్యం, ఇంటి పన్ను, తదితర సమస్యల గురించి స్థానికులు ఏకరువు పెట్టారు. పోడు భూములకు పట్టాల ఇప్పించాలని, మంచినీరు అందించాలని గిరిజన రైతులు, మహిళలు కోరారు.

రాజధాని ప్రాంతమైన నిడమర్రులో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సిహెచ్ బాబూరావు

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రులో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో రాజధాని ప్రాంత వాసులు మాట్లాడుతూ.. రాజధాని ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని, యువతకు పనులు దొరకడం లేదని, డిగ్రీలు చదివిన వారు సైతం కూలి పనులకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు సంవత్సరాల నీటి ఛార్జీలు రూ.4800లు ఒకేసారి చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారంటూ నోటీసులు చూపారు. ఇళ్ల బకాయిల పేరుతో వేలాది రూపాయలు వడ్డీలతో సహా చెల్లించాలని బ్యాంకు అధికారులు బెదిరిస్తున్నారని వాపోయారు. సూర్యఘర్ పథకంలో భాగంగా సోలార్ విద్యుత్ అందిస్తామని చెబుతున్నారని, సోలార్ కనెక్షన్లు తీసుకోకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అధికారులు బెదిరిస్తున్నారంటూ స్థానిక దళితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ అప్పుల రాజధాని కాదు, ప్రజా రాజధాని కావాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, పవన్... మోడీ భజన ఆపి, కేంద్రం నుండి రాజధాని గ్రాంట్ల కోసం ఒత్తిడి తేవాలన్నారు. రాజధానిలో స్థలాల కేటాయింపు బడా కంపెనీలకు కాదు, పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణానికి రూ.50 వేల కోట్లు అవసరం కాగా, కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట తూర్పు మాలపల్లిలో నీటి పన్ను చెల్లిస్తున్నా మున్సిపాలిటీ అధికారులు మంచినీరు సక్రమంగా సరఫరా చేయడంలేదని ప్రజలు వాపోయారు. విశాఖ జివిఎంసి 62వ వార్డు పరిధిలో ప్రజా సమస్యలపై సర్వే చేపట్టారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, మధురవాడ కె2 కాలనీలో సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాల్టీలోని బలిఘట్టంలో పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నేతలు టిడ్కో ఇళ్లను పరిశీలించారు. వాటిని లబ్ధిదారులకు తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ గాంధ గ్రామంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ఆధ్వర్యంలో గిరిజన మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలో సిపిఎం నేతల ఎదుట గిరిజన రైతులు మాట్లాడుతూ తాత ముత్తాతల కాలం నుంచి అడవినే నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని, పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని తెలిపారు. తక్షణమే పోడు భూములకు పట్టాల ఇప్పించాలని కోరారు. కర్నూలు నగరంలోని శ్రీరాం నగర్, బుధవారపేటలో సిపిఎం నేతలు పర్యటించి ప్రభుత్వాల విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల జూన్ నెల కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల జూన్ నెల కోటాను మంగళవారం టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ రోజు 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన యాత్రికులు ఈ నెల 20 నుండి 22వ తేదీ లోపు సొమ్ము చెల్లించాలి. వెబ్‌సైట్ ద్వారా మాత్రమే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టిటిడి కోరింది.

విజన్-2047 బూటకం

- వైసిపి నేత సాకే శైలజానాథ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చంద్రబాబు విజన్-2047 ఒక బూటకమని, తాతొక విజనరీ అని చెప్పుకుంటేనే ఈ నాటకమని మాజీ మంత్రి, వైసిపి నేత సాకే శైలజానాథ్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సంపద సృష్టి అనేది ఒక భ్రమ అని పేర్కొన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే ఆలోచన లేదని, గత రెండు విజన్‌లోనూ చంద్రబాబు సాధించిందేమీ లేదని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుకు ధారదత్తం చేశారని, పి4తో ఇప్పుడు ప్రజల ఆస్తులను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు.

రాయలసీమపై సిఎం వివక్ష : శ్రీకాంత్‌రెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుతో రాయలసీమ ప్రాంతం నష్టపోతోందని వైసిపి నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే రాయలసీమ ఎత్తిపోతలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, కేంద్రం నుండి అనుమతులు తీసుకురాలేని స్థితిలో ఉన్నారా? అని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.

డైమ్లర్ విద్యుత్ ట్రక్ అమ్మకాల్లో 17 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ (డిఐసివి) మాతృసంస్థ డైమ్లర్ ట్రక్ తన 2024 ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. యూరప్, ఆసియా మార్కెట్లలో బలహీన డిమాండ్ నెలకొన్నప్పటికీ మెరుగైన ప్రగతిని కనబర్చినట్లు తెలిపింది. 2024లో తమ బ్యాటరీ, విద్యుత్ ట్రక్ అమ్మకాలు 17 శాతం పెరిగాయని వెల్లడించింది. స్థూలంగా గ్రూప్ రెవెన్యూ 3 శాతం తగ్గి 54.1 బిలియన్ యూరోలుగా నమోదయ్యిందని పేర్కొంది. గతేడాది అంతర్జాతీయంగా 12 శాతం తగ్గుదలతో 4,60,409 యూనిట్ల ట్రక్కుల విక్రయించినట్లు తెలిపింది. ఆసియా సెగ్మెంట్ రెవెన్యూ 13 శాతం తగ్గి 6,111 మిలియన్ డాలర్లుగా చోటు చేసుకుందని పేర్కొంది.

'మధ్యాహ్న బడి భోజనం'కు నిధులు పెంచాలి

- మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ధర్నా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్‌లో మంగళవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి కార్మికులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. జోన్‌ల వారీ మెనూ రద్దుచేసి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే మెనూ అమలు చేయాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా మెనూ ఛార్జీలను రూ.20కు పెంచాలని నినదించారు. ప్లకార్డులు ప్రదర్శించారు.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు ఉత్తర అధ్యక్షతన జరిగిన సభలో రమాదేవి మాట్లాడుతూ.. కార్మికుల వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు పెంచాలన్నారు. ప్రతి నెల ఐదో తేదీ లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని, 9, 10 తరగతులకు వండి పెడుతున్న వర్కర్లకు వేతనాలు, యూనిఫాం ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన భోజన పథకాన్ని రద్దు చేసి కార్మికులకు అప్పగించాలని అన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని, ఉపాధి భద్రత కల్పించాలని, ప్రమాద బీమా

ధర్నాలో మాట్లాడుతున్న దయా రమాదేవి

సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్మికుల భవిష్యత్ పోరాటానికి దిక్సూచిగా నిలుస్తుందని, ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు ఎస్‌కెహెచ్ సుప్రజ, పి కల్పన, శివకుమారి, మంగశ్రీ, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

ప్రజా సంఘాల సంఘీభావం

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ తదితరులు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్ర ధర్నాకు సంఘీభావం ప్రకటించారు.

నంద్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులు

మెయిన్స్ పరీక్ష నిర్వహించండి

- నంద్యాల కలెక్టరేట్ ఎదుట కానిస్టేబుల్ అభ్యర్థుల ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కోర్టులో ఉన్న హియరింగ్ కేసును వేగంగా పరిష్కరించి, మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టరేట్ ఎదుట కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి.రామన్న, జిల్లా అధ్యక్షులు మధు శేఖర్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాట్లాడారు. మెయిన్స్ పరీక్షను తక్షణమే నిర్వహించకపోతే విజయవాడలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌కు డివైఎఫ్ఐ నాయకులు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు వినతి పత్రం అందజేశారు.

అర్బన్ అథారిటీలకు హెచ్ఓడి నియామకం

- అర్బన్ లోకల్ బాడీలకు భవననిర్మాణాలు, లే అవుట్ల అనుమతులిచ్చే అధికారం
- అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ సవరణ బిల్లు చర్చలో మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అర్బన్ అథారిటీలకు ఇప్పటి వరకు హెచ్ఓడిలు ఎవరూ లేరని, ప్రస్తుతం తాము తీసుకొచ్చిన ఎపి మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ సవరణ బిల్లు-2025తో ఒక హెచ్ఓడిని నియమించనున్నట్లు అధికారం అథారిటీలకు ఉంటుందని రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఎపి మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ సవరణ బిల్లు-2025ను శాసనసభలో ఆయన ప్రవేశపెట్టారు. సభ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది. బిల్లుపై జరిగిన స్వల్ప కాలిక చర్చలో వెలగపూడి రామకృష్ణబాబు, రామాంజనేయులు , విష్ణుకుమార్‌రాజు మాట్లాడారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ అనేక రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన తర్వాత ఈ బిల్లును సభ ముందుకు తీసుకొచ్చామన్నారు. అర్బన్ లోకల్ బాడీలకు భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతుల అధికారం కల్పించామన్నారు. ప్రస్తుతం 21 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఉన్నాయని, మొత్తం 83శాతం జనాభా అర్బన్ అథారిటీల పరిధిలోనే ఉన్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో టిడిఆర్ బాండ్లు, భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులకు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తొలగించేందుకు స్థానిక సంస్థలకు అధికారాలు ఇస్తూ సవరణ బిల్లును తీసుకొచ్చినట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు.

రహదారిపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

తాగునీటి కోసం రహదారిపై బైఠాయింపు

ప్రజాశక్తి - మంత్రాలయం (కర్నూలు)

తాగునీటి కోసం కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం కల్లుదేవకుంట గ్రామస్తులు రహదారిపై బైఠాయించారు. సమస్యను పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి కదలబోమని మంత్రాలయం-ఎమ్మిగనూరు జాతీయ రహదారిపై దాదాపు మూడు గంటల పాటు ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. దాదాపు రెండు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తహశీల్దార్ ఎస్.రవి ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. ఆందోళనను విరమించాలని సిఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ గ్రామస్తులకు సర్ది చెప్పబోయారు. సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని మహిళలు తేల్చి చెప్పారు. ప్రస్తుత తాగునీటి పైపులైన్ వేసి 40 ఏళ్లవుతుందని, అందుకే పైపు లీకేజీ వల్ల తాగునీటి సమస్య ఏర్పడుతోందని, త్వరలో కొత్త పైపులైన్ వేసి శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరిస్తామనిఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకట రమణ హామీ ఇచ్చారు. తాత్కాలికంగా ట్యాంకర్లతో నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

ఎస్‌సి వర్గీకరణను నిరసిస్తూ ఆందోళన

ప్రజాశక్తి - నరసాపురం (పశ్చిమగోదావరి జిల్లా)

రాజకీయ లబ్ది కోసం టిడిపి కూటమి ప్రభుత్వం మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టి రాజ్యాంగ విరుద్ధంగా ఎస్‌సి వర్గీకరణ చేయాలని చూస్తోందని పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని మాల సంఘాల నాయకులు మండిపడ్డారు. ఎస్‌సి వర్గీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నరసాపురం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో దళిత నాయకులు ధర్నా చేసి, మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోడాది శ్రీధర్ మాట్లాడుతూ జనాభా లెక్కలు లేకుండా 2011 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఏర్పాటు చేసిన రాజీవ్‌మిశ్రా కమిషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాకిలేటి ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా దళితుల ఐక్యతను దెబ్బతీసేలా ఎస్‌సి వర్గీకరణ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. జాప్ కెండే మాట్లాడుతూ తక్షణమే ఎస్‌సి వర్గీకరణ రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించడంతో నేషనల్ హైవే-216పై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో అడిదల్ శరత్, కొల్లాబత్తుల రవి కుమార్, జిల్లెల దిలీప్, గాది రవి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గిరిజన రైతులు

జీడి పిక్కలకు కిలో రూ.200 మద్దతు ధర ప్రకటించాలి

- 48 గంటల ధర్నా విజయవంతం

ప్రజాశక్తి - పార్వతీపురం

జీడి పిక్కలకు మద్దతు ధర కిలో రూ.200 నిర్ణయించాలని, 80 కిలోల బస్తాకు రూ.16 వేలు ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన గిరిజన రైతులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన 48 గంటల ధర్నా విజయవంతమైంది. సోమవారం ఉదయం ప్రారంభమైన ధర్నా శిబిరంలో గిరిజన రైతులు రాత్రి అక్కడే భోజనం చేసి బస చేశారు. మంగళవారం ఉదయం శిబిరం వద్దనే వంటావార్పు నిర్వహించి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంత సమస్యల పట్ల టిడిపి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. మన్యం జిల్లాలో గిరిజన రైతులు ఉత్పత్తి చేస్తున్న జీడి పిక్కలకు గిట్టుబాటు ధర లేక దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సాలూరు, సీతంపేట, గుమ్మలక్ష్మీపురం, కురుపాంలో జీడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వంద పడకల ఆస్పత్రులను నిర్మించాలని, గిరిజన యూనివర్సిటీ, పిజి, బిఇడి కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ధర్నా శిబిరం వద్దకు పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు గేదెల రామకృష్ణ, బత్తిన మోహనరావు, తదితరులు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రామస్వామి, సీదరపు అప్పారావు, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, సిఐటియు నాయకులు బివి రమణ, జి వెంకటరమణ, గిరిజన రైతులు పాల్గొన్నారు.



టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం అందిస్తున్న దాతలు

టిటిడికి రూ.1.23 కోట్లు విరాళం

ప్రజాశక్తి - తిరుమల

టిటిడికి చెందిన ఎస్‌వి అన్నదానం, ఎస్‌వి ప్రాణదానం, ఎస్‌వి విద్యాదానం విభాగాలకు మంగళవారం రూ.1.23 కోట్లు విరాళం అందింది. కర్నాటక రాష్ట్రం బళ్లారికి చెందిన శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధులు తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరికి డిడిలను అందజేశారు. రూ.1,01,11,111 విరాళాన్ని అన్నప్రసాదం ట్రస్ట్‌కు, రూ.11,11,111 విరాళాన్ని ప్రాణదానం ట్రస్ట్‌కు, రూ.11,11,111 విరాళాన్ని విద్యాదానం ట్రస్ట్‌కు సదరు సంస్థ ప్రతినిధులు డిడిలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి అభినందించి సత్కరించారు.

21న శ్రీవారిని దర్శించుకోనున్న సిఎం

ఈనెల 21న సిఎం చంద్రబాబునాయుడు కుటుంబసమేతంగా తిరుమల చేరుకోనున్నారు. మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకోనున్నారు. అనంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో యాత్రికులకు అన్నప్రసాదాన్ని వడ్డించనున్నారు. ఒక్కరోజు అన్నప్రసాదానికి అయ్యే ఖర్చు రూ.44 లక్షలను టిటిడి ఎస్‌వి అన్నప్రసాదం ట్రస్టుకు విరాళంగా ఇవ్వనున్నారు.

ఓలా, ఊబర్, ర్యాపిడో డ్రైవర్ల ఆందోళన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఓలా, ఊబర్, ర్యాపిడో యాప్స్‌లో రాడార్ ట్రిప్పులను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో క్యాబ్ డ్రైవర్లు మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ ఓలా, ఊబర్, ర్యాపిడో యాప్స్‌తో విశాఖపట్నంలో సుమారుగా నాలుగు వేల మంది లింక్డై ఉన్నారన్నారు. పర్మిట్ నుంచి వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో డిటిసి దగ్గర అంగీకరించిన అంశాలను కూడా అమలు చేయకుండా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయన్నారు. దీంతో క్యాబ్ ఓనర్లు, డ్రైవర్లకు ఏదైనా ఇబ్బంది వస్తే ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికే బేరాలు లేక, కారు ఇఎంఐలు చెల్లించలేక, పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు, వైద్యం ఖర్చులు భరించలేక,

నిరసన తెలుపుతున్న క్యాబ్ డ్రైవర్లు

కుటుంబాలను పోషించుకోలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఉన్నాయని తెలిపారు. ఓలా, ఊబర్, ర్యాపిడోలో రాడార్ (బ్రాడ్ కాస్ట్, మల్టీ కాస్ట్) ట్రిప్పులను తీసివేయాలని డిమాండ్ చేశారు. రాడార్ సిస్టమ్ వల్ల ట్రిప్పు బదులుగా డ్రైవర్లకు ఒకేసారి వెళ్తోందని, ముందుగా ఎవరు యాక్సెప్ట్ చేస్తే వాళ్లకు బుకింగ్ ఒకే అవుతోందని తెలిపారు. దీంతో అదేపనిగా మొబైల్ చూస్తూ ఉండాల్సి వస్తోందని, ఇది డ్రైవర్ ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని, ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. పాత పద్ధతిలో బుకింగ్స్ ఉండాలని కోరారు. యూనియన్ కార్యదర్శి కె.పోలినాయుడు మాట్లాడుతూ రేపిడో విధానం రద్దు చేయాలని, తగ్గించిన రేట్లను యాజమాన్యాలు పెంచాలని డిమాండ్ చేశారు. నిరసనలో యూనియన్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరావు, నాయకులు కృష్ణ, ఆనంద, చంటి, ప్రసాద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు మురిసిన దలాల్ స్ట్రీట్

- సెన్సెక్స్ 1131 పాయింట్ల పెరుగుదల

ముంబయి : చాలా రోజులుగా తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న దలాల్ స్ట్రీట్ ఎట్టకేలకు మురిసింది. పలు సానుకూల సంకేతాలతో మంగళవారం భారత మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1131 పాయింట్లు లేదా 1.53 శాతం పెరిగి 75,301కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 326 పాయింట్లు లేదా 1.45 శాతం లాభపడి 22,834 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర ర్యాలీ చేసి 75,385 గరిష్టాన్ని తాకింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల విలువ రూ.6.85 లక్షల కోట్లు పెరిగి రూ.400.03 లక్షల కోట్లకు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 27 పైసలు పెరిగి 86.54గా నమోదయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, ఐసిఐసిఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు బజాజ్ ఫిన్‌సర్వ్, భారతి ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిక నష్టాలు చవి చూశాయి. ఆసియా మార్కెట్లలో లాభాలు చోటు చేసుకోవడం భారత మార్కెట్లలోనూ విశ్వాసాన్ని నింపాయి. చైనా ఆర్థికవృద్ధి చర్యల కారణంగా హాంకాంగ్ హాంగ్‌సెంగ్ ఏకంగా 2 శాతం మేర పెరిగి మూడేళ్ల గరిష్టానికి ఎగిసింది. అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా దేశీయంగా వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. దీంతో ఆ దేశ మార్కెట్లు పరుగులు పెట్టాయి. వాణిజ్య యుద్ధ భయాలతో ఇటీవల భారీగా పడిపోయిన షేర్ల విలువలు కొనుగోళ్లకు ఆకర్షణీయంగా ఉండటంతో మార్కెట్లకు మద్దతు లభించిందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఎన్ఎస్ఇలో అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. రియాల్టీ, మీడియా రంగాలు 3 శాతం చొప్పున పెరిగాయి. ఆటో, పిఎస్‌యు బ్యాంక్, లోహ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు 2 శాతం చొప్పున లాభపడ్డాయి.

పేద వృత్తిదారుడికి 'స్మార్ట్ వాత'

- రూ.30 వేలు కరెంటు బిల్లు
- కట్టకపోతే కనెక్షన్ కట్ చేస్తామంటున్న అధికారులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం చుట్టుగుంట రామాపురం గ్రామానికి చెందిన వి.చంద్రాచారి షాపునకు స్మార్ట్‌మీటర్ బిగించిన అనంతరం రూ.30,356 బిల్లు వచ్చింది. ఆ బిల్లును చూసి చంద్రాచారి కంగుతిన్నారు. బిల్లు కట్టకపోతే కనెక్షన్ కట్ చేస్తామని అధికారులు తెగేసి చెబుతుండడంతో ఆయన లబోదిబోమంటున్నారు.

స్థానికంగా 'ఉడ్‌వర్క్స్' షాపు పెట్టుకుని తలుపులు, కిటికీలు, మంచాలు, టేబుళ్లు, కుర్చీలను ఆర్డర్‌పై ఆయన చేసిస్తూ ఉంటారు. గత నాలుగేళ్ల గా రూ.1500లోపే కరెంట్ బిల్లు వచ్చేది. పని తక్కువ ఉంటే రూ.600 లోపే వచ్చేది. 'స్మార్ట్ మీటర్' బిగించనంత వరకు కరెంట్ ఆదా అవుతుందని, ఈ మీటర్ తీసుకునేటప్పుడు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, కరెంటు వైరింగ్ చేసిచ్చి కాలని డిస్కం అధికారులు చెప్పి జనవరి 29న ఉచితంగా స్మార్ట్ మీటర్ అమర్చారు. ఈనెల ఒకటో తేదీన రూ.30,356 బిల్లు వచ్చింది. స్మార్ట్ మీటర్ బిగించినప్పటి నుంచే తనకు ఈ బిల్లు వచ్చిందని, తగ్గించాలని లైన్‌మెన్, రామచంద్రాపురం మండలం కుప్పంబాదూరు సబ్‌స్టేషన్ ఎఇని చంద్రాచారి కోరారు. బిల్లు చెల్లించాల్సిందేనని, బిల్లు కట్టకపోతే

కనెక్షన్ కట్ చేస్తామని అధికారులు తెగేసి చెబుతున్నారని వినియోగదారుడు వాపోయారు.

బిల్లు కట్టాల్సిందే

గిరి, ఎఇ, కుప్పంబాదూరు సబ్‌స్టేషన్

కరెంట్ బిల్లు అంత రావడానికి కారణం ఏమిటో చూడాలి. అక్కడ ఏ సమస్య ఉన్నదో తెలుసు కోవాలి. బిల్లు మాత్రం కట్టాల్సిందే. ఏదైనా సరిజేయవచ్చా? లేదా వచ్చే బిల్లులో ఎక్కువ ఉంటే చెక్ చేయాలి. కెపాసిటీ లోడింగ్, ఎర్తింగ్ వల్ల కూడా బిల్లు ఎక్కువ వచ్చి ఉండొచ్చు.

అమెజాన్‌లో 14 వేలమంది ఉద్యోగులపై వేటు

వాషింగ్టన్ : అమెరికాకు చెందిన దిగ్గజ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ ఏకంగా 14,000 మంది ఉద్యోగులపై వేటు వేయడానికి రంగం సిద్ధం చేస్తోంది. పొదుపు చర్యల్లో భాగంగా వేలాది సిబ్బందిని ఇంటికి పంపించాలని నిర్ణయించింది. ఖర్చులను తగ్గించుకోవడానికి, లాభాలను పెంచుకోవడానికి 13 శాతం ఉద్యోగులను తీసివేయనుంది. దీని ద్వారా సంస్థ 2.1 బిలియన్ డాలర్ల నుంచి 3.6 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేయనున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల కోత పూర్తయితే సంస్థలో పనిచేస్తున్న వారి సంఖ్య 1,05,770 నుంచి 91,936కు తగ్గనుంది. కంపెనీలో ఉద్యోగాలకు అవినీ సంస్థ కార్యకలాపాలను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతాయని అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ పేర్కొన్నారు. గతేడాది నవంబర్‌లోనూ 18 వేల మందిని తొలగించింది. ఏఐ కారణంగా ఉద్యోగాల తొలగింపు జరుగుతోందని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు భారత్‌లో క్విక్ మార్కెట్‌లో లిస్టింగ్ కోసం అమెజాన్ ఇండియా కసరత్తును ప్రారంభించింది. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రక్రియ ప్రారంభించినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఇందుకోసం జెపి మోర్గాన్ సహా ఇండియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులతో కూడా అమెజాన్ చర్చలు ప్రారంభించిందని సమాచారం.

టాటా మోటార్స్ వాహనాలు ప్రియం

న్యూఢిల్లీ : దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ తన ప్యాసింజర్ వాహన ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు ఉంటుందని ఆ కంపెనీ వెల్లడించింది. వచ్చే ఏప్రిల్ నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. పెరుగుతున్న వ్యయాలను పాక్షికంగా భర్తీ చేసుకోవడానికి ధరలను పెంచాల్సి వస్తోందని పేర్కొంది. ఈ ఏడాది జనవరిలోనూ వాహన ధరలను 3 శాతం వరకు పెంచింది. ఇటీవల మారుతి సుజుకి ధరలు పెంచిన విషయం తెలిసిందే. మిగతా ఆటోమొబైల్ కంపెనీలు కూడా ఇదే బాటలో ధరలను పెంచనున్నాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

టఫే వైస్ ఛైర్మన్‌గా లక్ష్మీ వేణు నియామకం

హైదరాబాద్ : ప్రముఖ ట్రాక్టర్ తయారీదారు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫే) వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ లక్ష్మీ వేణు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె ప్రముఖ ఆటోమోటివ్ విడిభాగాల తయారీ సంస్థ సుందరం క్లేటన్ లిమిటెడ్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. టఫే డైరెక్టర్‌గా లక్ష్మీ వ్యవసాయ యాంత్రీకరణ, ఆటోమొబైల్ భాగాల వ్యాపారంలో ఆమె సాధించిన విజయాలు గొప్పవని టఫే సిఎండి మల్లికా శ్రీనివాసన్ పేర్కొన్నారు. తన విశేష సహకారాన్ని గుర్తించి బోర్డు ఆమెను వైస్ ఛైర్మన్‌గా ఎంపిక చేసిందన్నారు.

ఫారం నం. ఐఎన్‌సి-26

(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరించి)

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసును ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రమునకు మార్చుటకు కోరుతూ దినపత్రికలో ప్రచురించవలసిన ప్రకటన

ప్రాంతీయ సంచాలకులు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆగ్నేయ విభాగం, హైదరాబాద్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క సబ్-రూల్ (5) యొక్క క్లాజ్ (a) విషయంలో

మరియు

వి న్యూ మిల్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సిఐఎన్: U51226AP2014PTC095072) వీరి రిజిస్టర్డ్ ఆఫీసు: 16-1-2, నర్తకి థియేటర్ ఎదురుగా, ఆర్.ఆర్. స్ట్రీట్, ఆం.ప్ర., ఇండియా విషయంలో

.... వాది

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ దాని రిజిస్టర్డ్ ఆఫీసును "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రం"కు మార్చుటకు కంపెనీ వీలుగా 06.03.2025 న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ యొక్క మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు ధృవీకరించుటకు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వమునకు కంపెనీ దరఖాస్తు చేయ ప్రతిపాదించడమైనది.

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఏ వ్యక్తి అయినా, అఫిడవిట్ ద్వారా వారి ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాల కారణాలను తెలియజేస్తూ ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు (14) రోజులలోగా రీజనల్ డైరెక్టర్, ఆగ్నేయ విభాగం, చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500 068, ఫోన్: 040-29804127, 29803127 (ఫ్యాక్స్), ఇమెయిల్: rd.ser@mca.gov.in వారికి అందజేయవలసిందిగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపవలసిందిగా ఈ క్రింది చిరునామాలోని రిజిస్టర్డ్ ఆఫీసు వద్ద దరఖాస్తుదారు కంపెనీకి కాపీ పంపవలసిందిగా తెలియజేయడమైనది.

వి న్యూ మిల్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

సిఐఎన్: U51226AP2014PTC095072)

సం/-

యెద్దగుంట్ల దామోదర బాలాజీ

డైరెక్టర్

డిఐఎన్: 01190282

రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా: 16-1-2, నర్తకి థియేటర్ ఎదురుగా, ఆర్ ఆర్ స్ట్రీట్, నెల్లూరు-524001, ఆం.ప్ర.

తేదీ: 18.03.2025,

ప్రదేశం: నెల్లూరు.

సంపాదకీయం

ఎండమావి

భారతీయ యువత కలలసౌధంగా ఊహించుకున్న అమెరికా ఓ ఎండమావిగా తయారైంది. అమెరికా ఫస్ట్ నినాదంతో రెండోసారి అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆ దేశ చరిత్రలోనే అతి పెద్ద బహిష్కరణల పర్వం మొదలైంది. అక్కడ తగిన పత్రాలు లేకుండా ఉన్న విదేశీయులలో 7.25 లక్షల మంది భారతీయులున్నారని, వారిలో 17,940 మందిని పంపేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే చిన్నారులు, మహిళలుసహా వందలమంది అమానవీయ పరిస్థితుల్లో కాళ్లకు, చేతులకు సంకెళ్లతో ఇండియా చేరుకున్నారు.

మన దేశం నుంచి అమెరికా వెళ్తున్న వారిలో అత్యధికులు అత్యున్నత నైపుణ్యం కలిగిన వారు. హెచ్1 బి వీసా కలిగిన వారిలో 2000 సంవత్సరం నాటికి 57 శాతం గ్రాడ్యుయేట్లు ఉంటే 2021 నాటికి 34 శాతానికి తగ్గింది. అదే సమయంలో పోస్టుగ్రాడ్యుయేట్ల సంఖ్య 31 శాతం నుంచి 57 శాతానికి పెరిగింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ సిఇఒలు సుందర్ పిచాయ్, సత్యా నాదెళ్ల లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎందరో భారతీయ యువత తమ కలలను నెరవేర్చుకునేందుకు అమెరికా ఇతర పశ్చిమ దేశాలకు వెళ్లాలనుకుంటున్నారు. వారిలో అత్యధికులు మధ్యతరగతి వారే. మన దేశంలోనే తగిన అవకాశాలున్నాయనే భరోసా ఇవ్వడంలో మన పాలకులు వైఫల్యమవుతూనే ఉన్నారు. అందువల్లే ప్రధాని నరేంద్రమోడీ సొంత రాష్ట్రం, ఆర్థికంగా ఎదిగిన గుజరాత్ నుంచి, భారతదేశ ఆహారపు గిన్నెగా ప్రసిద్ధి చెందిన పంజాబ్ నుంచి వచ్చిన వారు సైతం ట్రంప్ అమానవీయ 'సత్కారాన్ని' పొందాల్సి వచ్చింది. తమ దేశంలోకి తగిన పత్రాలు లేకుండా ప్రవేశించిన వారిని వెనక్కి పంపే హక్కు ఆయా దేశాలకు ఉంటుంది. యుద్ధ నేరస్తులను సైతం చేతికి బేడీలు వేసి పంపకూడదని ఐరాస నిబంధనలు చెబుతున్నాయి. వాటన్నింటిని కాలరాసి, యుద్ధ నేరస్తుల్లా సైనిక విమానాల్లో పంపడంపై కొలంబియా, మెక్సికో లాంటి చిన్నదేశాలు సైతం ప్రశ్నించి, నిలదీసినా... ట్రంప్‌తో సమావేశంలో నోరుమెదిపేందుకు 56 ఇంచ్‌ల ఛాతీ ఉన్న, ప్రపంచలోనే అత్యధిక జనాభా ఉన్న మన దేశానికి ప్రధాని సాహసించలేదు. మతం పేరుతోనూ, జాతి పేరుతోనూ గంభీరోపన్యాసాలిచ్చే, రెచ్చగొట్టే సంఘీయుల గొంతూ పెగల్లేదు. వృత్తి నిపుణులకిచ్చే హెచ్1 బి వీసాలు, విద్యార్థుల వీసాలను సైతం కుదించడంతో నష్టపోయే వారిలో అత్యధికులు భారతీయ యువతే. పాలస్తీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతు విప్పినందుకు తప్పుడు ఆరోపణలతో 120 వీసా రద్దు చేసి, ఇమ్మిగ్రేషనల్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) అధికారులు అపార్ట్‌మెంట్‌కు పదేపదే వెళ్లడం, అంతకుముందే అదే వర్సిటీ విద్యార్థి మహ్మద్ ఖలీల్ అదృశ్యం కావడంతో భయపడి భారతీయ పిహెచ్‌డి విద్యార్థిని, కొలంబియా వర్సిటీలో టీచింగ్ అసిస్టెంట్ రంజన్ శ్రీనివాసన్ కెనడా పారిపోయారు. తప్పు చేసినందుకు కాదని, వాక్ స్వాతంత్ర్యాన్ని వినియోగించుకున్నందుకు తన భవిష్యత్‌ను అమెరికా తలకిందులు చేసిందన్న ఆమెకు భరోసా ఇచ్చే సత్తా మన పాలకులకుందా?

మన దేశంలో పరిస్థితి చూస్తే నిరుద్యోగ మహమ్మారి రోజురోజుకూ విజృంభిస్తోంది. నయా ఉదారవాద విధానాలతో నానాటికీ ప్రభుత్వ కొలువులు కనుమరుగవుతున్నాయి. గౌరవ ప్రదమైన ఉద్యోగం, స్థిరత్వం, ఆర్థిక భద్రత కోసం తాపత్రయపడుతున్న మధ్యతరగతి అమెరికా లాంటి దేశాల వైపు చూస్తోంది. బైడెన్ హయాంలో కూడా గత ఏడాది 1100 మంది భారతీయులను తగిన పత్రాలు లేవంటూ వెనక్కి పంపడంతోపాటు లక్షా 70 వేల మందిని నిర్బంధించింది. కానీ, యుద్ధ నేరస్తుల్లా వ్యవహరించలేదు. ఇక దశాబ్దాల క్రితం వెళ్లి అక్కడున్న వారు సైతం ట్రంప్, ఆయన మంత్రుల ప్రకటనలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. నిబంధనలు ఏవిధంగా మార్చేస్తారో, వెనక్కి పంపిస్తారేమోనన్న ఆందోళనలో గడుపుతున్నారు. జాత్యహంకారంతో ఏ క్షణంలో ఎవరు తుపాకీతో కాల్చేస్తారో తెలీని పరిస్థితీ ఉంది. అత్యధిక పనిగంటలు, కనీస సదుపాయాలు లేకుండా పనిచేసే వారూ అధికంగానే ఉన్నారు.

సరైన పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లడాన్ని సమర్థించనక్కరలేదు. కానీ, ప్రజాస్వామ్య దేశంగా నిత్యం గొప్పలు చెప్పుకునే అగ్రరాజ్యం అమెరికా అహంకారంతో మన పౌరుల పట్ల వ్యవహరించిన దుర్మార్గాన్ని నిలదీయొద్దా? ఇప్పటికైనా ఈ అన్యాయంపై మౌనం వీడాలి. దౌత్యం అంటే అడుగులకు మడుగులొత్తడం కాదన్న వాస్తవాన్ని ఆచరణలో పెట్టాల్సిందే! అదే సమయంలో సుదీర్ఘ లక్ష్యాల పేరుతో కలల ప్రపంచాన్ని చూపడం మాని వాస్తవంలో సమస్త మానవ సౌభాగ్యానికి చేయాల్సింది చేయాలి. కార్పొరేట్లకు బ్యాంకుల నుంచి దోచిపెట్టిన రూ.16 లక్షల కోట్లను సక్రమంగా వెచ్చించి వుంటే ఎంతమంది భారతీయులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కలిగి ఉండేదో, ఎంతమంది గౌరవ ప్రదంగా బతికేవారో ఆలోచించాలి. ఎండమావుల వెంబడిపోయే దుస్థితి లేకుండా చేయాల్సింది పాలకులే! ఆ విధంగా ఒత్తిడి పెంచాల్సిన బాధ్యత అందరిదీ!

మహనీయుల మాట

సమాజం మతం మత్తులో పడకుండా వుండాలంటే... మూఢనమ్మకాలు తొలగిపోవాలంటే ... విద్యా విధానంలో మార్పు రావాలి.

- థామస్ అల్వా ఎడిసన్, ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Thomas A. Edison

ఎమెన్‌పై దాడి, గాజాలో తిరిగి మారణకాండ

అమెరికా దమన రీతి

అంతర్జాతీయం

సామ్రాజ్యవాదులకు ప్రత్యేకించి ప్రపంచాన్ని తన చంకలో పెట్టుకోవాలని చూస్తున్న అమెరికన్లకు నిత్యం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తతలు లేదా యుద్ధం ఉండాల్సిందే. అప్పుడే అక్కడి మిలిటరీ పరిశ్రమలు పని చేస్తాయి, బిలియన్ల కొద్దీ లాభాలు సంపాదించి పెడతాయి. ఒక వైపు ఉక్రెయిన్‌లో పోరు నివారిస్తా, పుతిన్‌తో మాట్లాడతా అంటున్న ట్రంప్ మరోవైపు మధ్య ప్రాచ్యంలోని ఎమెన్‌పై శనివారం నుంచి వైమానిక దాడులకు తెరతీశాడు. దీనికి కారణం ఏమిటి? ఎర్ర సముద్రంలో నౌకలపై జనవరి 19 తరువాత ఎమెన్ ఎలాంటి దాడులు జరపలేదు కదా ఇప్పుడెందుకు దానిపై యుద్ధానికి దిగారని ప్రశ్నిస్తే గతంలో వారు చేసిన దాడులతో మాకు ఎంతో నష్టం జరిగింది, ప్రాణాలకు ముప్పు తలెత్తిందని ట్రంప్ చెబుతున్నాడు. నిజానికి దుష్టాలోచనతోనే అమెరికా తెగించింది. గాజాలో కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయిల్ మరోసారి అక్కడి పౌరులను హత్య చేసేందుకు పూనుకుంది. సోమవారం రాత్రి నుంచి ఆకస్మికంగా వైమానిక దాడులు జరిపి వందలాది మంది ప్రాణాలు తీసింది. ఎలాంటి ముందస్తు ప్రకటనలూ చేయలేదు. మానవతా పూర్వక సాయం చేస్తున్న ప్రాంతాలను కూడా వదలలేదు. ఇదే సమయంలో దానికి మద్దతుగా ఎమెన్‌పై అమెరికా దాడులు ప్రారంభించింది. ఈ రెండింటిని వేర్వేరుగా చూడలేము.

ఎం. కోటేశ్వరరావు

ఉద్రిక్తతలను సడలించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అగ్రరాజ్యం అమెరికా మధ్య ప్రాచ్యంలో మరోసారి అగ్నికి ఆజ్యం పోసింది. శనివారం నుంచి ఎర్ర సముద్ర తీరంలోని ఎమెన్‌పై వైమానిక దాడులకు పూనుకుంది. రాజధాని సనా నగరంతో సహా 30 ప్రాంతాల మీద దాడులు జరుగుతున్నట్లు పెంటగన్ వర్గాలు పేర్కొన్నాయి. దానికి ప్రతిగా ఆ ప్రాంతంలో తిష్ట వేసిన అమెరికా విమాన వాహక యుద్ధ నౌక, ఇతర మిలిటరీ నౌకలపై హౌతీ సాయుధులు దాడులు చేస్తున్నారు. అమెరికా దాడులకు తక్షణ కారణంగా చెబుతున్న సాకును చూస్తే దుష్టాలోచన కడుపులో పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు విరామంగా శాంతి ఒప్పందం కుదిరింది. దాన్ని అడుగడుగునా ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్‌ను పల్లెత్తు మాట అనని ట్రంప్ ఎమెన్‌పై దాడులకు ఆదేశించాడు. పది రోజులుగా గాజాలోని పాలస్తీనియన్లకు బయటి నుంచి వస్తున్న సాయాన్ని అందనీయకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటున్నది. అలాగే కొనసాగితే తాము అటువైపు వెళ్లే నౌకలపై దాడులకు దిగుతామని హౌతీలు ప్రకటించారు తప్ప కొత్తగా ఎలాంటి దాడి చేయలేదు. ఈ ప్రకటనను సాకుగా తీసుకొని తమ నౌకలకు ముప్పు తలెత్తిందని, స్వేచ్ఛగా నౌకాయానం జరగాలంటూ దాడులు జరుపుతున్నట్లు అమెరికా ప్రకటించింది. ఈ దాడుల్లో కొంత మంది నేతలను చంపివేసినట్లు అధ్యక్ష భవనం ఒక ప్రకటన చేసింది. మొత్తం 53 మంది మరణించారు.



నిజానికి దుష్టాలోచనతోనే అమెరికా తెగించింది. గాజాలో కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయిల్ మరోసారి అక్కడి పౌరులను హత్య చేసేందుకు పూనుకుంది. సోమవారం రాత్రి నుంచి ఆకస్మికంగా వైమానిక దాడులు జరిపి వందలాది మంది ప్రాణాలు తీసింది. ఎలాంటి ముందస్తు ప్రకటనలూ చేయలేదు. మానవతా పూర్వక సాయం చేస్తున్న ప్రాంతాలను కూడా వదలలేదు. ఇదే సమయంలో దానికి మద్దతుగా ఎమెన్‌పై అమెరికా దాడులు ప్రారంభించింది. ఈ రెండింటిని వేర్వేరుగా చూడలేము.

గాజా ప్రాంతంపై దాడులకు తెగబడి 2023 అక్టోబరులో మారణకాండకు పాల్పడిన ఇజ్రాయిల్ చర్యలను ఖండిస్తూ అప్పటి నుంచి ఇటీవలి శాంతి ఒప్పందం వరకు 136 యుద్ధ, వాణిజ్య నౌకలు ప్రత్యేకించి ఇజ్రాయిల్ వైపు ప్రయాణించే వాటిమీద హౌతీలు దాడులు జరిపారు. క్షిపణులు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో రెండు నౌకలు మునిగిపోగా నలుగురు నావికులు మరణించారు. శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చిన జనవరి 19 నుంచి ఎలాంటి దాడులు లేవు. గాజాలోని పౌరులకు అందచేస్తున్న సాయాన్ని అడ్డుకుంటున్న ఇజ్రాయిల్ నౌకల మీద దాడులు చేస్తామని గత బుధవారం నాడు హౌతీలు ప్రకటించగా ఆ సాకుతో శనివారం నుంచి అమెరికా దాడులకు తెగబడింది. "హౌతీల దాడుల కారణంగా అమెరికా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు బిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. అమాయకుల ప్రాణాలకు ముప్పు తలెత్తింది" అని ట్రంప్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాడు. గాజాను మొత్తంగా సర్వనాశనం చేసి వేలాది మంది పౌరులను ఊచకోత కోసి ఇజ్రాయిల్ కలిగించిన బాధ, వేదనలు ట్రంప్‌కు కనిపించలేదు. ప్రస్తుతం ఎర్ర సముద్రంలో యుఎస్‌ఎస్ హారీ ట్రూమన్ విమాన వాహక నౌక, మూడు నౌకాదళ డెస్ట్రాయర్లు, ఒక క్రూయిజర్‌ను అమెరికా మోహరించింది. ఇవిగాక యుఎస్‌ఎస్ జార్జియా అనే క్రూయిజ్ క్షిపణి జలాంతర్గామి కూడా ఆ ప్రాంతంలో సంచరిస్తున్నది. అమెరికా షిప్పింగ్, వైమానిక, నౌకాదళ ఆస్తుల రక్షణకు, స్వేచ్ఛగా నౌకా విహారం కోసం దాడులు చేసినట్లు ట్రంప్ చెప్పాడు. హౌతీల చర్యలకు పూర్తి బాధ్యత ఇరాన్‌దే అని ఆరోపించాడు. హౌతీల దాడులను ఇరాన్ చేసినట్లుగానే పరిగణిస్తామన్నాడు. నౌకలపై దాడులను ఆపేంతవరకు తమ దాడులు కొనసాగుతాయని చెప్పాడు. 2025 జనవరి 20న రెండవసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మరొక దేశంపై ట్రంప్ జరిపిన తొలి దాడిగా చరిత్రలో నమోదైంది.

2015లో ఇరాన్‌తో కుదిరిన అణు ఒప్పందం నుంచి గతంలో ట్రంప్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏకపక్షంగా ఉపసంహరించుకుంది. తాజాగా మరోసారి దాని గురించి చర్చించేందుకు ముందుకు రావాలని ఇరాన్‌కు లేఖ రాసినట్లు అమెరికా చెప్పింది. తాము సముఖంగానే ఉన్నామని అయితే ఒత్తిడి, బెదిరింపులతో చర్చలకు వచ్చేది లేదని, తమకు అందిన లేఖలో కొత్త విషయాలేమీ లేవని, దాని మీద తరువాత స్పందిస్తామని ఖమేనీ నాయకత్వం స్పష్టం చేసింది. ఒకవైపు సంప్రదింపుల ప్రకటనలు చేస్తూనే మరోవైపు రెచ్చగొట్టే విధంగా ట్రంప్ ఆచరణ ఉంది. తమతో ఒప్పందానికి రాకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తామని బెదిరించాడు. తమ విదేశాంగ విధానం ఎలా ఉండాలో ఆదేశించే అధికారం అమెరికాకు లేదని ఇరాన్ స్పష్టం చేసింది. తమపై దాడులకు దిగిన అమెరికా నౌకాదళంపై రెండుసార్లుగా పద్దెనిమిది క్షిపణులు, ఒక డ్రోన్‌తో దాడి చేసినట్లు ఎమెన్ హౌతీలు ప్రకటించారు. రెండు పక్షాలూ మిలిటరీ చర్యలను విరమించాలని ఐరాస కోరింది. అమెరికా దాడుల పర్యవసానాలను గల్ఫ్ దేశాలు పరిశీలిస్తున్నాయి, పరిమిత దాడులా లేక నిరవధికంగా సాగించేది స్పష్టం కాలేదు. తమ నౌకలపై దాడులను నిలిపివేసేంతవరకు తమ చర్యలు కొనసాగుతాయని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ అన్నాడు. అమెరికా 47 వైమానిక దాడులు జరిపింది. ప్రపంచ నౌకా రవాణా ఎర్ర సముద్రం ద్వారా పన్నెండు శాతం జరుగుతోందని, అమెరికా దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని చర్చలు జరపాలని రష్యా కోరింది. చైనా కూడా అదే మాదిరి స్పందించింది.

నాలుగో వంతు షియా, నాలుగింట మూడు వంతుల సున్నీ ముస్లిం తెగలతో కూడిన దేశం ఎమెన్. మిలిటరీ, నౌకా రవాణా రీత్యా కీలకమైన అరేబియా-ఎర్ర సముద్రాలను కలిపే ఏడెన్ గల్ఫ్‌లో ఉన్న ఆసియా దేశం. ఎదురుగా ఆఫ్రికాలోని జిబౌటీ ఉంది. సౌదీ అరేబియా, ఓమన్, ఎర్ర సముద్రం, అరేబియా సముద్రాలు సరిహద్దులుగా ఉన్నాయి. అరేబియా సముద్రంలో ప్రవేశించాలంటే ఎమెన్ దాటి రావాల్సిందే. ఈ కీలకమైన ప్రాంతాన్ని అదుపులోకి తెచ్చుకొనేందుకు అమెరికా దీర్ఘకాలంగా ప్రయత్నిస్తున్నది. పేరుకు ఎమెన్ దేశంగా ఉన్నప్పటికీ, మొత్తం ప్రాంతాన్ని పాలించే ప్రభుత్వం పేరుకు మాత్రమే ఉంది. మొత్తం ఆరు సాయుధ శక్తులు ఆయా ప్రాంతాలపై పట్టు కలిగి ఉన్నాయి. నిత్యం చర్చల్లో ఉండేది హౌతీలు. ఎందుకంటే రాజధాని సనాతో సహా కీలక ప్రాంతాలన్నీ వారి చేతిలో ఉన్నాయి. అమెరికా లేదా ఇజ్రాయిల్ చేసే దాడులన్నీ ఈ ప్రాంతం మీదనే. వీరికి ఇప్పుడు ఇరాన్ మద్దతు ఇస్తుండగా వ్యతిరేకించే శక్తులకు గతంలో సౌదీ అరేబియా సాయం చేసేది. చైనా మధ్యవర్తిత్వంలో ఇరాన్, సౌదీ సాధారణ సంబంధాలు నెలకొల్పుకొనేందుకు అంగీకరించటంతో ఇప్పుడు సౌదీ సాయం నిలిచిపోయింది. హౌతీలను వ్యతిరేకించేవారికి అమెరికా మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయిల్‌తో పాటు తన మద్దతుదార్లకు తోడ్పడేందుకు అమెరికా గతంలో, తాజా దాడులు జరుపుతోంది. హౌతీ అంటే దేవుడి సహాయకులు అనే అర్థంతో పాటు ముస్లింలో ఒక గిరిజన తెగ అది. ఇతర ముస్లింలకు దీనికి తేడా ఉంది. వీరు ఎమెన్‌లో తప్ప మరో ఏ ఇస్లామిక్ దేశంలోనూ లేరు.

శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయిల్ నిరాశ్రయులైన పాలస్తీనియన్లకు బయటి నుంచి వస్తున్న సాయాన్ని అందకుండా అడ్డుకుంటున్నది. మరోవైపు హమాస్ మీద నిందలు వేస్తూ సోమవారం రాత్రి నుంచి గాజాలోని గుడారాల్లో ఆశ్రయం పొందిన అభాగ్యుల మీద వైమానిక దాడులకు తెగబడి 200 మందికి పైగా ప్రాణాలు తీసినట్లు వార్తలు వచ్చాయి. మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని భావిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నానికి అందిన సమాచారం మేరకు 300గా తేలింది. వీరిలో ఎక్కువ మంది పిల్లలు, మహిళలే ఉన్నారు. హమాస్ తిరిగి సాయుధంగా తయారవుతున్నదని, వారి నేతల మీదనే దాడులు జరుపుతున్నట్లు ఇజ్రాయిల్ ప్రపంచాన్ని నమ్మించేందుకు పూనుకుంది. బందీల విడుదలకు హమాస్ తిరస్కరిస్తున్నదని, కాల్పుల విరమణకు తమ ప్రతిపాదనలను ఆమోదించటం లేదంటూ పెద్ద ఎత్తున దాడులకు మిలిటరీని పంపాలని ప్రధాని నెతన్యాహు ఆదేశించాడు. గాజాలో నరక ద్వారాలు తెరుస్తామని మంత్రి కాట్జ్ చెప్పాడు. గతంలో అంగీకరించిన ఒప్పందంలో రెండవ దశను ఉల్లంఘించేందుకే తాజా దాడులని పరిశీలకులు చెబుతున్నారు. ఇజ్రాయిల్ ఏకపక్షంగా కాల్పుల విరమణకు స్వస్తి పలుకుతున్నదని హమాస్ విమర్శించింది. మరోసారి ప్రారంభమైన దమనకాండకు అమెరికా కూడా బాధ్యత వహించాల్సిందే !

★

చిన్నప్పుడు కొందరు పిల్లలు తాము అనుకున్నది జరగనప్పుడు లేదా అనుకున్నది సాధించుకోవడానికి కిందపడి దొర్లడం, అలగడం, ఏడవడం లాంటివి చేస్తుంటారు. ఇంకాస్త ఎమోషనల్ బ్యాలెన్స్ లేని పిల్లలైతే తల గోడకేసి కొట్టుకోవడం లాంటివి కూడా. అయితే అది ఒక వయసు వరకే ఉంటుంది. ఆ తర్వాత కాస్త పరిపక్వత వచ్చాక పిల్లలు పెద్దలుగా మారే క్రమంలో ఒక మానసిక స్థిరత్వం, సమస్య పరిష్కారం మార్గం తెలుసుకుంటారు. పెద్దయ్యాక కూడా వారు అలాగే చేస్తున్నారంటే వాళ్ల కచ్చితంగా మానసిక సమస్యతో బాధ పడుతున్నారని అర్థం.

ఒక ఉపాధ్యాయుడు ఆ కుర్చీలో కూర్చోవడానికి ఎంతో చదివి, అనేక పరీక్షలు రాసి పాస్ అయ్యి పోటీ పడి ఆ స్థాయికి చేరుకొని ఉంటాడు. ఉపాధ్యాయుడికి సమాజం తెలుసు. జీవితం తెలుసు. ఎగుడు దిగుళ్ళు చవిచూసిన జీవితానుభవం ఉంటుంది. ఉపాధ్యాయ వృత్తి శిక్షణలో భాగంగా పిల్లల సైకాలజీ కూడా చదివే వస్తాడు. వీటన్నింటినీ ఉపయోగించి పిల్లవాడికి చదువు నేర్పించడంతోపాటు నైతిక పరివర్తన, క్రమశిక్షణ, జీవిత విలువలు లాంటివి కూడా తనకు తెలియకుండానే నేర్పిస్తాడు. పిల్లవాడు అలవర్చుకునేలా ప్రయత్నం చేస్తాడు. అయితే సమాజంలోని అనేక సామాజిక సాంకేతిక కారణాల వలన ఇక్కడ అనుకున్నది అనుకున్నట్లుగా జరగదు. ప్రతి రంగంలోనూ వైఫల్యం అనేది సర్వసాధారణం. ఆ వైఫల్యానికి కారణాలు వెతకాలి. సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. అంతేతప్ప విద్యార్థులకు దిశానిర్దేశం చేసే ఒక ఉపాధ్యాయుడు తన వైఫల్యానికి కారణంగా గుంజీలు తీసి, సాష్టాంగ నమస్కారం చేసి, బెత్తంతో బాదుకొని తనను తాను శిక్షించుకోవడం అనేది ఎంతవరకు సబబో ఒకసారి మనం ఆలోచిద్దాం.

ఒక కుటుంబంలో తండ్రిగా, భర్తగా, తల్లిగా, అక్కగా, చెల్లిగా అనేకసార్లు అనేక సందర్భాల్లో మనం విఫలమవుతూ ఉంటాం. అంతమాత్రం చేత మనల్ని మనం శిక్షించుకుందామా? ఉపాధ్యాయుడు శిక్షించుకుంటే విద్యార్థులు మారతారా? మార్పు వస్తుందా? ఒకవేళ కొందరు విద్యార్థులు మారినా.. పాఠాలు బోధించే ఉపాధ్యాయులు ఇలా తమను తాము శిక్షించుకొనే విధానం సమర్థనీయమా? అవును.. మారతారు అని ఎవరైనా గ్యారెంటీ ఇస్తే చెప్పండి. ఉపాధ్యాయులంతా రోజుకు ఐదు పది నిమిషాలు గుంజీలు తీసే, బెత్తంతో కొట్టుకొనే కార్యక్రమం చేపడదాం. పాఠశాలల్ని ప్రక్షాళన చేసి విద్యా వ్యవస్థని అభివృద్ధి దిశగా నడిపిద్దాం! అది చేసినా విద్యార్థులు మారరు, మార్పు రాదని అందరికీ తెలుసు. అయితే ఎందుకు చేసినట్లు? ఫ్రస్ట్రేషన్? తన భావోద్వేగాలను అదుపు చేసుకోలేని ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఎలా దిశా నిర్దేశం చేయగలుగుతాడు?

నేనూ ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలినే. ఆ స్థానంలో నాకు అనేక అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. ఉన్నాయి. నిజమే! పిల్లలు మాట వినరు. చదవరు. ఉపాధ్యాయులను కామెంట్ చేస్తుంటారు. ఒక్కోసారి పిల్లల కామెంట్స్ ఎలా ఉంటాయంటే.. ఎవరితో అయినా చెప్పుకోవడానికి కూడా సిగ్గనిపిస్తుంది. ఎన్ని నీతులు చెప్పినా వారి చెవికి ఎక్కవు. రాయమన్నది రాయరు. చదవమంటే చదవరు. ఒక్కోసారి ఎదురు తిరుగుతారు. ఒక్కోసారి ఒక్కొక్క క్లాస్‌కి వెళ్లాలంటే కూడా భయమేస్తుంటుంది. కొంతమంది నిజంగానే రౌడీలా ప్రవర్తించే వాళ్ళుంటారు. అయితే ఉపాధ్యాయుడు వాళ్లను అర్థం చేసుకోవాలి.

ఒక పిల్లవాడి ప్రవర్తనను నిర్ధారించేది ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాల పిల్లల తల్లిదండ్రులు నిరక్షరాస్యులు కావడం, పిల్లల్ని గమనించే సమయం, మానసిక పరిణతి తల్లిదండ్రులకు లేకపోవడం, తల్లిదండ్రులు తిట్టుకోవడం, కొట్టుకోవడం, పేదరికం, అజ్ఞానం, మూఢనమ్మకాలు, అతి ప్రధానంగా సోషల్ మీడియా, వాళ్ళు చూసే బూతు బొమ్మలు, సినిమాలు, రీల్స్...ఇవన్నీ కూడా విద్యార్థి వ్యక్తిత్వాన్ని నిర్ధారిస్తాయి. అయితే ప్రతి తరగతి గదిలోను ఇలాంటి సమస్యాత్మకమైన విద్యార్థులు పదిమందిలోపే ఉంటారు. వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇప్పించడం, వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం వంటివి చేస్తుండాలి. ఒక విద్యార్థి ప్రవర్తనకు మూల కారణాన్ని వెలికి తీసి దాని పరిష్కార దిశగా ఉపాధ్యాయుడు ఆలోచించగలిగితే సమస్యకు పరిష్కారం దొరకవచ్చు.

ఎదుగుతున్న దశలో విద్యార్థి మొత్తం అనేక ప్రశ్నలతో నిండుకున్నటువంటి ఒక సమస్య లాంటివాడు. ఉపాధ్యాయుడు సహనంగా ఉండాలి. ఓర్పుగా, నేర్పుగా ముఖ్యంగా విద్యార్థికి మార్గదర్శకంగా ఉండాలి. విద్యార్థి జీవితాన్ని నిర్దేశించే నాయకుడిగా ముందు నడవాలి. తన గౌరవాన్ని కాపాడుకోవాలి. విద్యార్థులు దైవంగా భావించి నమస్కరించే తన స్థాయిని నిలబెట్టుకోవాలి. అనేకమంది విద్యార్థుల దృష్టిలో ఉపాధ్యాయుడు ఒక హీరో. వారి ముందు జీరోలా ప్రవర్తించకూడదు. తనను తాను తగ్గించుకొని...తనను తాను శిక్షించుకొనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఒక ప్రశ్నగానే మిగిలిపోతాడు తప్ప అతనిలో ఏ సమాధానమూ విద్యార్థులకు దొరకదు.

- గంగవరపు సునీత

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

బర్లీ పొగాకు రైతులు-సమస్యలు

అభిప్రాయం

గత రెండు మూడు సంవత్సరాలు బర్లీ పొగాకు రేటు లాభసాటిగా ఉండటంతో బర్లీ పొగాకు వైపు రైతులు మళ్లారు. గత సంవత్సరం అడుగు ఆకు కూడా క్వింటాలు పదివేల రూపాయలకు అమ్ముడు పోయింది. ఈ సంవత్సరం అడుగు ఆకు నాలుగైదు వేల రూపాయలకు మించలేదు. కంపెనీలు బాండు ఇచ్చినా పొగాకు కొనటం మందంగా ఉంది. 30-40 వేల రూపాయలకు ఒక ఎకరం పొలం కౌలుకు తీసుకొని, బర్లీ పొగాకు పంటను వేసిన రైతులున్నారు.

2023-24 సంవత్సరంలో భారతదేశ పొగాకు ఎగుమతులు రూ.12,006 కోట్లు. 2022-23లో భారతదేశంలో పొగాకు అమ్మకాల ద్వారా వచ్చిన ఎక్సైజ్ ఆదాయం రూ.72,788 కోట్లు. ప్రభుత్వానికి ఇంత ఆదాయం వస్తున్నా రైతులకు ఆశ, నిరాశలను చూపిస్తూ ప్రభుత్వం, కంపెనీలు రైతులతో ఆడుకుంటున్నాయి.

డా॥ కొల్లా రాజమోహన్

పొగాకు బోర్డు

పొగాకు రైతులకు న్యాయమైన, లాభదాయకమైన ధరలు లభించేలా చూడటం, ఎగుమతులను ప్రోత్సహించటం బోర్డు ప్రాథమిక కర్తవ్యం. అయితే పొగాకు బోర్డు ఒక్క ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు (ఎఫ్.సి.టి) గురించి మాత్రమే పట్టించుకుంటుందట. బర్లీ పొగాకు, నాటు పొగాకు లాంటివి తమ పరిధిలో లేవని తప్పుకుంటోంది. పొగాకు పండించే రైతులందరి ప్రయోజనాలను కాపాడవలసిన పొగాకు బోర్డు...బర్లీ పొగాకు పండించిన రైతులను కంపెనీల దయా దాక్షిణ్యాలకు వదిలేసింది.

పొగాకు బోర్డు ఒక్క ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు (ఎఫ్.సి.టి) గురించి మాత్రమే పట్టించుకుంటుందట. బర్లీ పొగాకు, నాటు పొగాకు లాంటివి తమ పరిధిలో లేవని తప్పుకుంటోంది. పొగాకు పండించే రైతులందరి ప్రయోజనాలను కాపాడవలసిన పొగాకు బోర్డు...బర్లీ పొగాకు పండించిన రైతులను కంపెనీల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది.

బర్లీ పొగాకుకు విదేశాలలో ఎక్కువ డిమాండ్ వుంది. అమెరికా, బ్రిటన్‌లో తయారయ్యే సిగరెట్లలో బర్లీ పొగాకు ప్రధాన స్థానాన్ని పొందింది. సిగరెట్‌లో మంచి ఫ్లేవర్ కోసం, ఘాటుగా వుండటం కోసం బర్లీ పొగాకును సిగరెట్ తయారీలో తప్పనిసరిగా వాడతున్నారు. ఇదివరకు అమెరికా లోని కెంటకీ రాష్ట్రంలో బర్లీ పొగాకును ఎక్కువగా సాగు చేసేవారు. అక్కడ బర్లీ పొగాకు సాగు తగ్గింది. దేశ, విదేశీ అవసరాలకు 100 మిలియన్ కేజీల బర్లీ పొగాకు అవసరం వుంటుందని అంచనా.

పొగాకు పరిశోధనా సంస్థ

తూర్పు గోదావరి జిల్లాలో కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ సి.టి.ఆర్.ఐ 75 సంవత్సరాల నుండి రాజమండ్రిలో పనిచేస్తున్నది. దక్షిణ ప్రాంతపు తేలిక నేలలు ఉన్న ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో సాగు చేసే బర్లీ పొగాకు నూతన విత్తనాలను 'విజేత' పేరున విడుదల చేశారు.

ఇదివరకు పది వేల మిలియన్ కేజీల ఎగుమతి ఉన్న బర్లీ పొగాకు ఇప్పుడు 45 వేల మిలియన్ కేజీలకు పెరిగిందని ఆ సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు అన్నారు.

ప్రత్యామ్నాయ పంటలైన మిర్చి, శనగ, మొక్కజొన్న, సుబాబుల్, జామాయిల్, పామాయిల్ పంటలు వేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. కానీ ప్రత్యామ్నాయ పంటల ధరలకు గ్యారంటీ లేదు. కనీస మద్దతు ధరలు అమలు పరచే యంత్రాంగం లేదు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత లేదు. కచ్చితంగా కొంటారనే గ్యారంటీ లేదు. వ్యవసాయ ఖర్చులు-ఎరువులు, పురుగు మందులు, కౌలు, కూలీ రేట్లు భారీగా పెరిగాయి. ఇటువంటి పరిస్థితులలో పొగాకు ధరలు గత రెండు సంవత్సరాలుగా ఆశాజనకంగా వున్నాయి. గతంలో పొగాకు సాగును ఆపేసిన పాత గుంటూరు జిల్లా రైతులు మళ్లీ పొగాకు పంట వైపు మళ్ళారు. పొగాకు సాగు గణనీయంగా పెరిగింది.

పొగాకు బోర్డు పరిధిలో బర్లీ పొగాకు ఎందుకు లేదు? ప్రభుత్వం స్పందించాలి!

ఇండియన్ టొబాకో కంపెనీ, గాడ్ ఫ్రే ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్, దక్కన్ టుబాకో, పోలిశెట్టి కంపెనీ, పి.టి.పి, ఎం.ఎల్ మరియు అలియన్స్ వన్ కంపెనీలు బర్లీ పొగాకు సాగును ప్రోత్సహించాయి. కొందరు విత్తనాలిచ్చారు. కొందరు హామీలిచ్చారు. పొగాకు నారును సప్లయ్ చేశారు. కచ్చితంగా కొంటామని కొన్నిచోట్ల బాండ్లు ఇచ్చారు. పొగాకు బోర్డు పరిధిలో బర్లీ పొగాకు లేకపోవడంతో రైతులకు నష్టం జరుగుతుంది. బేరన్ పొగాకు / వర్జీనియా పొగాకు సాగు చేస్తున్నటువంటి రైతులకు టుబాకో బోర్డు కొన్ని రక్షణలు కల్పిస్తున్నది. టుబాకో బోర్డు కల్పిస్తున్న రక్షణలు, ప్రయోజనాలు బర్లీ పొగాకు పండించే రైతులకు లేవు. గత సంవత్సరం ధరలు కూడా రావటం లేదు. గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కర్నూలు, ఏ ప్రాంతంలో ఏరకమైన పొగాకు, ఎంత మొత్తంలో సాగు చేశారనేది ప్రభుత్వం దగ్గర అంచనాలు ఉన్నాయో లేదో తెలియనటువంటి పరిస్థితి. పొగాకు మార్కెట్లో ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే మరెవరు జోక్యం చేసుకుంటారు? పొగాకు బోర్డు తన పరిధిలో లేదంటుంటే ప్రభుత్వం పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. రైతులు నిలువెత్తున మునిగిపోతుంటే చూస్తూ ఊరుకుంటారా?

పంటలకు న్యాయమైన ధరలను సాధించుకోగల శక్తి రైతుల చేతుల్లోనే

ప్రపంచంలోని పొగాకు ధరలు, సిగరెట్ల ధరలు, ఐ.టి.సి, బ్రిటిష్ అమెరికన్ టుబాకో కంపెనీ, ఫిలిప్ మోరిస్ లాంటి బహుళజాతి సంస్థల (యం.యన్.సి) చేతిలో వున్నాయి. వారి లాభాలకు అంతులేదు. వారి నుండి పంటలకు న్యాయమైన ధరలను సాధించుకోగల శక్తి రైతుల చేతులలోనే వుంది. ప్రజా ఉద్యమాలతోనే తమ న్యాయమైన వాటాను సాధించకోగలరు. కార్పొరేట్ కంపెనీల చేతులలో కీలు బొమ్మలైన ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలను కాపాడ లేవు. బహుళజాతి సంస్థలు రైతుల సంక్షేమం కోసం ఏర్పడలేదు. గిట్టుబాటు ధరలు కల్పించితే వారి లాభాలు తగ్గిపోతాయి. నీతి, జాతి లేనటువంటి యం.యన్.సి.లు, వారితో పోషింపబడుతున్న ప్రభుత్వాధిపతులు రైతులను కాపాడతారనుకుంటే, గొర్రె కసాయివాడిని నమ్మినట్లవుతుంది. లాభసాటి ధర కావాలంటే రైతులు నిలబడాలి. కనీస మద్దతు ధరకు చట్టబద్ధతను కల్పించి అమలు పరచమని పోరాడాలి.

/ వ్యాసకర్త సెల్ : 9000657799 /

2 వారాల్లో కౌంటర్ దాఖలు చేయండి

- ఎపి, కేంద్రానికి నోటీసులు జారీ చేసిన సుప్రీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా నది పరివాహకంలో ఉన్న ప్రాజెక్టులన్నీ కెఆర్ఎంబికి అప్పగించాలన్న కేంద్రం నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021 జులై 15న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ, నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను, అంతకముందు కృష్ణా నది ప్రాజెక్టుల నుంచి అనధికారికంగా విద్యుదుత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటున్నారని, అందుకు అనుగుణంగా తెలంగాణ జారీ చేసిన జిఓను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. కేంద్రం నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలన్న ఈ పిటిషన్‌పై రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. రెండు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

గాజాలో ఇజ్రాయిల్ మారణకాండ

- వైమానిక దాడుల్లో 400మందికి పైగా మృతి, మరో 150 మందికి గాయాలు
- హమాస్ ఆగ్రహం
- స్తంభించిన కాల్పుల విరమణ చర్చలు

గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

గాజా : ఇజ్రాయిల్ దళాలు గాజాపై భీకరంగా విరుచుకుపడుతున్నాయి. జనవరి 19న హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత ఇజ్రాయిల్ ఈ స్థాయిలో దాడులకు తెగబడడం ఇదే మొదటిసారి. కాల్పుల విరమణ చర్చలు నిలిచిపోవడంతో ఇజ్రాయిల్ సేనలు మంగళవారం ఒక్కసారిగా హమాస్ లక్ష్యాలపై విస్తృత స్థాయిలో వైమానిక దాడులకు దిగాయి. ఈ దాడుల్లో 400మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిగిన ఈ దాడుల్లో పలువురు పిల్లలు, మహిళలు, వృద్ధులు చనిపోయారని, 150 మందికి పైగా గాయపడ్డారని గాజా పౌర రక్షణ సంస్థ తెలిపింది. ఉత్తర గాజా, గాజా నగరంతో పాటు మధ్య, దక్షిణ గాజా స్ట్రిప్‌లోని దెర్ అల్-బలా, ఖాన్ యూనిస్, రఫా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడుల్లో హమాస్ పోలీస్, అంతర్గత భద్రతా సర్వీసుల అధినేత మహమూద్ అబూ వత్ఫా కూడా చనిపోయినట్లు తెలుస్తోంది.

రాజకీయ వ్యూహం మేరకే దాడులు

గాజా స్ట్రిప్‌లో హమాస్ ఉగ్రవాద సంస్థకు చెందిన లక్ష్యాలపై విస్తృతంగా దాడులు చేశామని ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపాయి. రాజకీయ వ్యూహం మేరకే ఈ దాడులు జరిపామని వివరించాయి. గాజా సమీపంలోని ప్రాంతాల్లో పాఠశాలలన్నింటినీ మూసివేయాలని ఇజ్రాయిల్ ఆదేశించింది. దాడుల అనంతరం ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుని ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, మధ్యవర్తులు చేసిన ప్రతిపాదనలను కూడా హమాస్ తోసిపుచ్చిందని పేర్కొంది. 'యుద్ధ లక్ష్యాలను నెరవేర్చడానికి గాజా స్ట్రిప్ వ్యాప్తంగా ఉన్న హమాస్ లక్ష్యాలపై ఐడిఎఫ్ దాడులు చేస్తోంది. సజీవంగా ఉన్న బందీలందరినీ విడిపించాలన్నదే మా రాజకీయ వ్యూహం. అందుకు ఐడిఎఫ్ కృతనిశ్చయంతో ఉంది' అని ప్రధాని కార్యాలయం ఆ ప్రకటనలో పేర్కొంది.

హమాస్ ఆగ్రహం

ఇజ్రాయిల్ సైనిక చర్యపై హమాస్ తీవ్రంగా స్పందించింది. యుద్ధాన్ని తిరిగి ప్రారంభించడం ద్వారా బందీలను 'త్యాగం' చేసేందుకు నెతన్యాహూ నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించింది. అంతర్గత సంక్షోభాల నుండి తప్పించుకునేందుకు ఇజ్రాయిల్ నేత ఈ యుద్ధాన్ని ఒక రాజకీయ రక్షణ కవచంగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు నెతన్యాహూ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ద్వారా గాజాలోని ఖైదీల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చారని దుయ్యబట్టింది. దాడులు జరపడానికి ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇజ్రాయిల్ సంప్రదించిందని శ్వేతసౌధం ప్రతినిధి ఒకరు చెప్పారు.

నిలిచిపోయిన చర్చలు

ఇజ్రాయిల్, హమాస్ మధ్య ప్రారంభమైన కాల్పుల విరమణ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వకుండానే నిలిచిపోయాయి. మూడు దశల కాల్పుల విరమణ ఒప్పందంలో మొదటి దశను పొడిగించాలని ఇజ్రాయిల్ కోరుతుండగా, రెండో దశలోనే బందీలను విడుదల చేస్తామని హమాస్ తెగేసి చెప్పింది. ఈ నెల 2న రెండో దశ కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం కావాల్సి ఉంది. ఏప్రిల్ మధ్య కాలం వరకూ మొదటి దశను పొడిగించాలని ఇజ్రాయిల్ కోరింది. రెండో దశలోకి వెళ్లాలంటే గాజాను పూర్తిగా నిస్సైనికీకరణ చేయాలని, 2007 నుండి గాజా ప్రాంతాన్ని తన అధీనంలో ఉంచుకున్న హమాస్‌ను సాగనంపాలని పట్టుపట్టింది. రెండో దశ ఒప్పందాన్ని వెంటనే అమలు చేసే విషయంపై చర్చలు ప్రారంభించేందుకు ఇజ్రాయిల్ అంగీకరిస్తే తన వద్ద బందీగా ఉన్న అమెరికన్ - ఇజ్రాయిల్ సైనికుడు ఎడన్ అలగ్జాండర్‌ను విడుదల చేస్తానని, నలుగురు బందీల మృతదేహాలను అప్పగిస్తానని హమాస్ స్పష్టం చేసింది.

పోలీస్ రాజ్యంలా ప్రజాస్వామ్య దేశమా?

- ట్రయల్ కోర్టును ప్రశ్నించిన సుప్రీం కోర్టు
- చిన్న కేసుల్లో బెయిల్ తిరస్కరించడంపై ఆగ్రహం

న్యూఢిల్లీ : పలు సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ ఇవ్వకుండా ట్రయల్ కోర్టులు తిరస్కరించడం పట్ల సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య దేశం పోలీసు రాజ్యంలా పనిచేయరాదని ఈ సందర్భంగా జస్టిస్ అభయ్ ఎస్.ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. నిజమైన అవసరం లేకపోయినప్పటికీ కేవలం వ్యక్తులను నిర్బంధించడానికి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు ఏకపక్షంగా అధికారాలను వినియోగిస్తుంటాయని వ్యాఖ్యానించింది. రెండు దశాబ్దాల క్రితం చిన్న చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు చాలా అరుదుగా హైకోర్టులకు చేరేవని అంటూ ఇలాంటి విషయాల్లో అత్యున్నత న్యాయస్థానాన్ని పక్కనబెట్టాలని సుప్రీంబెంచ్ వ్యాఖ్యానించింది. ట్రయల్ కోర్టు స్థాయిలో పరిష్కారమవాల్సిన కేసుల్లో బెయిల్ పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం మోపుతున్నారు." అని జస్టిస్ ఓఖా వ్యాఖ్యానించారు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు విమర్శించడం ఇది మొదటిసారి కాదు. చిన్నపాటి గొడవలు, ఘర్షణల్లో బెయిల్ ఇచ్చే విషయమై మరింత ఉదార వైఖరితో వ్యవహరించి బెయిల్‌ను మంజూరు చేయాలని ట్రయల్ కోర్టులను, హైకోర్టులను సుప్రీం పదే పదే కోరుతూ వస్తోంది. కస్టడీలో వుంచడం అవసరం కానప్పుడు వ్యక్తిగత స్వేచ్ఛను కాపాడడమనేది ఎంత ముఖ్యమో చెబుతూ గతంలో అనేకసార్లు ఆదేశాలు జారీ చేసినా బెయిల్ తిరస్కరించడం ద్వారా దిగువ కోర్టులు మేథోపరమైన నిజాయితీ లేకుండా వ్యవహరిస్తున్నాయని సుప్రీంకోర్టు గతంలో ఆగ్రహం వ్యక్తం చేసింది. చీటింగ్ కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో వున్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు పూర్తయి, ఛార్జిషీట్ దాఖలు చేసినా టయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు ఆ వ్యక్తికి బెయిల్‌ను తిరస్కరించడంతో వారు సుప్రీంను ఆశ్రయించారు.

నాగపూర్‌లో హింస... కర్ఫ్యూ

- విహెచ్‌పి, బజరంగ్‌దళ్ ప్రదర్శనతో ఉద్రిక్తత
- వాహనాలు, ఇళ్లు, దుకాణాలకు నిప్పు
- 'ఛావా' సినిమాయే కారణమన్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్

నాగ్‌పూర్‌లో హంసపురి ప్రాంతంలో జరిగిన హింసాకాండలో దగ్ధమైన ద్విచక్రవాహనాలు

నాగపూర్ : ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ విహెచ్‌పి, బజరంగ్‌దళ్ సోమవారం నిర్వహించిన ప్రదర్శన నాగపూర్‌లో ఉద్రిక్తతలకు దారితీసింది. పరిస్థితిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ ఈ ఆంక్షలు అమలులో వుంటాయని ప్రకటించారు. కర్ఫ్యూను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలంతా శాంతియుతంగా వ్యవహరించాలని, సంయమనం పాటించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కోరారు. వదంతులను నమ్మవద్దని, అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఔరంగజేబు సమాధిని తొలగించాలంటూ విహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ప్రదర్శన నిర్వహిస్తున్న సమయంలో ముస్లిం మతానికి చెందిన పవిత్ర గ్రంథాన్ని దహనం చేశారంటూ వదంతులు వ్యాపించాయి. ఆగ్రహావేశాలకు గురైన కొందరు పోలీస్ స్టేషన్‌పై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. లాఠీఛార్జిలో పలువురికి గాయాలయ్యాయి. ఆ తర్వాత హింస మరికొన్ని ప్రాంతాలకు వ్యాపించింది. బజరంగ్‌దళ్ ప్రదర్శనకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయని, దీంతో రెండు మతాల మధ్య వివాదం చెలరేగి అల్లర్లు జరిగాయని పోలీసులు తెలిపారు. అల్లరిమూకలు వాహనాలకు నిప్పంటించి విధ్వంసానికి పాల్పడ్డారు. నివాస గృహాలు, దుకాణాలను ధ్వంసం చేశారు. ఔరంగజేబు సమాధిని కూల్చేయాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. హింసకు దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రతిపక్ష శివసేన (యుబిటి) విమర్శించింది. అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేసింది. హింసకు పాల్పడిన 50మందిని అరెస్ట్ చేశామని, ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ముందస్తు కుట్రలో భాగమే : ఫడ్నవీస్

ఔరంగజేబుపై ప్రజల ఆగ్రహానికి 'ఛావా' సినిమాయే కారణమని ముఖ్యమంత్రి ఫడ్నవీస్ విమర్శించారు. ఇది ముందస్తు కుట్రలో భాగమేనని ఆయన అన్నారు. హింసాకాండలో ముగ్గురు డిసిపిలు సహా 33మంది పోలీసులు గాయపడ్డారని ఆయన శాసనసభలో తెలిపారు. నాగపూర్ హింస ప్రభుత్వ వైఫల్యమా లేక పోలీసు వైఫల్యమా అని కాంగ్రెస్ నాయకుడు నానా పటోలే ప్రశ్నించారు. తన సమాధిని తానే తవ్వుకోవడంలో జాతి యావత్తూ బిజీగా ఉన్నదని ఆర్‌జెడి ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. ఔరంగాబాద్‌ను కీర్తించడానికి ప్రయత్నిస్తే సహించబోమని విహెచ్‌పి హెచ్చరించింది. విహెచ్‌పి, బజరంగ్‌దళ్ నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలో ఓ మత గ్రంథాన్ని 'ఛాదర్'తో సహా తగలబెట్టారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చారు. నాగపూర్ హింసపై శాసనమండలిలో మంగళవారం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. ఛావా చిత్రం ప్రజల మనోభావాలను గాయపరచిందని కేంద్ర మంత్రి రాందాస్ అథావలే అన్నారు. ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని జిల్లా కలెక్టర్ దిలీప్ స్వామి తెలిపారు. దౌలతాబాద్, ఖులాదాబాద్‌లోని సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందిని మోహరించామని చెప్పారు.

'థగ్‌లైఫ్' మల్టీస్టారర్‌కు సరికొత్త అర్థం

'థగ్‌లైఫ్' తో దర్శకుడు మణిరత్నం మల్టీస్టారర్‌కు సరికొత్త అర్థం చెప్పబోతున్నారని కమల్‌హాసన్ అన్నారు. ఇటీవల జరిగిన ఎఫ్‌సీసీఐ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన ఈ చిత్రం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'థగ్‌లైఫ్' ఓ మల్టీస్టారర్. ఇందులో చేస్తున్న నటీనటులు భవిష్యత్‌లో గొప్ప స్టార్స్ అవుతారు. అలాంటివాళ్లను ఈ మూవీలో భాగం చేయడం వల్లే ఇది మల్టీస్టారర్ అయింది. ఇలా అగ్ర నటులు, యువ నటుల కలబోతగా మూవీ తీయాలన్నది మణి ఆలోచన. దానిని నాతో పంచుకున్న వెంటనే నాకూ నచ్చింది. అందుకే ఇది కార్యరూపం దాల్చింది. ఇక ఇందులో అనేక పాత్రలున్నాయి. మలయాళం, హిందీ, తెలుగు సినిమాల్లోని విలక్షణ నటులు ఆయా పాత్రల్లో కనిపిస్తారు. అద్భుతమైన ప్రతిభ కలిగిన నటులు మనకు ఉన్నారు. ప్రతిఒక్కరికీ ఒక్కో సామర్థ్యం ఉంది. అది వారికే సొంతం' అని కమల్‌హాసన్ పేర్కొన్నారు. శింబు, త్రిష, నాజర్, అభిరామి, జోజూజార్జ్, అశోక్ సెల్వన్, ఐశ్వర్య లక్ష్మి, మహేశ్ మంజ్రేకర్, అలీ ఫజల్ వైయాపురి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. వేసవి కానుకగా జూన్ 5న ఈ మూవీ విడుదల చేయనున్నారు.



సుశాంత్ కొత్త సినిమా

అక్కినేని సుశాంత్ ఓ కొత్త సినిమా చేస్తున్నారు. దీనికి సంబంధించిన ప్రకటన పోస్టర్‌ని తాజాగా విడుదల చేశారు. మంగళవారం సుశాంత్ పుట్టినరోజు సందర్భంగా ఈ పోస్టర్ విడుదలైంది. వరుణ్ కుమార్, రాజ్ కుమార్ నిర్మిస్తున్న ఈ మూవీకి పృథ్వీరాజ్ చిట్టేటి రచన చేసి దర్శకత్వం వహిస్తున్నారు. సుశాంత్ ఇందులో రెండు భిన్నమైన గెటప్స్‌లో కనిపిస్తున్నారు. సుశాంత్ ఇందులో ఎక్సర్సిస్ట్ పాత్రను పోషిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి అనిరుధ్ కృష్ణమూర్తి స్క్రీన్‌ప్లే రాయడంతో పాటు, దర్శకుడు పృథ్వీరాజ్ చిట్టేటితో కలిసి డైలాగ్స్ అందించారు. వైవిబి శివ సాగర్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. ఆశిష్ తేజ పులాల ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

'ఎస్ఎస్ఎంబి 29'.. స్ట్రిక్ట్ రూల్స్

రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం వస్తున్న 'ఎస్ఎస్ఎంబి 29' చిత్రం ప్రస్తుతం ఒడిశాలో షూటింగ్ జరుపుకుంటోంది. అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తోంది. పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మహేష్‌తో షూటింగ్ చేస్తున్న లొకేషన్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రాకు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇచ్చారు. మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారు. ప్రియాంక చోప్రాకు మేకప్, వ్యక్తిగత సహాయకులుగా దాదాపు 13 మంది ఉంటారు. కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశాలోని కోరాపూట్ జిల్లాలో జరుగుతోంది.

ఫారం నెం. 14 (రెగ్యులేషన్ 33(2) చూడుము)

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

(భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్)
రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం:
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.

డిమాండ్ నోటీసు

రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్‌రప్ట్సీ యాక్ట్, 1993లోని సెక్షన్లు 25 నుండి 28 మరియు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూలులోని రూల్ 2 క్రింద ప్రకటన

R.P. No. 588 of 2023 in OA No.712 of 2018

కెనరా బ్యాంక్, విజయనగరం బ్రాంచ్, విజయనగరం
వర్సెస్
మెస్సర్స్ మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు

టు:
(CDR-1) M/s. మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ పచ్చల శ్రీనివాసరావు, తండ్రి: శివ శంకరరావు, R/O ఫ్లాట్ నెం.402, శ్రీ రెసిడెన్సీ, రోటరీ నగర్, శ్రీకాకుళం రోడ్డు, రాజాం, శ్రీకాకుళం జిల్లా.
(CDR-2) శ్రీ. పచ్చల శ్రీనివాసరావు, తండ్రి: శివ శంకరరావు, R/O ఫ్లాట్ నెం.402, శ్రీ రెసిడెన్సీ, రోటరీ నగర్, శ్రీకాకుళం రోడ్డు, రాజాం, శ్రీకాకుళం జిల్లా.
(CDR-3) శ్రీమతి పచ్చల సునీత, భర్త: పి. శ్రీనివాసరావు, (యజమానురాలు మరియు హామీదారు) నివాసం: డి.నెం.5-72-75, పండరీపురం, 1వ లేన్, కట్ రోడ్, గుంటూరు.

OA/712/2018 లో గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే ఆమోదించబడిన ఉత్తర్వులకు అనుగుణంగా జారీచేయబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం మొత్తం రూ. 6,54,74,101/- ఇందులో రూ.26,20,000/- దరఖాస్తుదారు బ్యాంక్ వసూలు చేసింది (02.03.2020 నాటి పార్ట్ శాటిస్‌ఫేక్షన్ మెమో ప్రకారం) మిగిలిన మొత్తంతో పాటు వ్యాజ్యకాలంలో మరియు తేది. 04/06/2018 నుండి వర్తింపుతో రాబట్టుకునే వరకు 12.95% వంతున భవిష్య వడ్డీ మరియు వ్యయాలు మీపై బకాయిగా ఉన్నాయని (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/పరిమితంగా) తెలియచేయడమైనది.
2. ఈ నోటీసు స్వీకరణ నుండి 15 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని మీరు చెల్లించాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించడమైనది. లేనిచో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 మరియు అందులోని నియమాలకు అనుగుణంగా రాబట్టుకోబడును.
3. మీ ఆస్తుల వివరాల అఫిడవిట్‌ను విచారణ తదుపరి తేదీన లేదా ఆలోగా వెల్లడించాలని మీకు ఆదేశించడమైనది.
4. తదుపరి ప్రొసీడింగ్స్ కోసం 19-03-2025 తేదీన ఉ॥ 10.30 గం.లకు దిగువ సంతకందారు సమక్షంలో హాజరవ్వాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించడమైనది.
5. పైన తెలిపిన మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసినవి:
(ఎ) ఎగ్జిక్యూషన్ ప్రొసీడింగ్స్ యొక్క ఈ నోటీసు తరువాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించవలసిన వడ్డీ.
(బి) ఈ నోటీసు అందించడానికి మరియు మొత్తం బకాయిని రాబట్టుకోవడానికి తీసుకున్న ఇతర ప్రక్రియలు మరియు అన్ని ఇతర ప్రొసీడింగ్స్‌కు సంబంధించి అయిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు.
నా స్వహస్తంతో మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో తేది.08/01/2025 న జారీచేయడమైనది.
(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

FIVE STAR Business Finance Limited
ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: కొత్త నెం.27, పాత నెం.4, టేలర్స్ రోడ్డు, కిల్పాక్, చెన్నై-600010.
బ్రాంచ్ ఆఫీసు: నెం. 21-1-52, జంధ్యాల వారి వీధి, రామలింగేశ్వరపేట, తెనాలి-522201. ఫోన్: 08644-223322, సెల్: 8886639929

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారుడుఅయిన ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చట్ట 54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రిందఅతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయబడినది.
రుణగ్రహీత మొత్తాన్నితిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువసంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 చదువుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని 14-03-2025వ తేదీన **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నాడు.**
ప్రధానంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడ మేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి పేర్కొన్న మొత్తం దానిపై వడ్డీతోసహా చెల్లించి జరుపవచ్చు.

రుణ నెంబర్లు	రుణగ్రహీతలు/సహ- రుణగ్రహీతలు & హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
FSAPLALONS0 00005011757 & FSAPLALONS0 00005074113	1) శ్రీ వోగ్గి నాగభూషణం వూరఫ్ నరసయ్య, 2) శ్రీమతి వోగ్గి భారత లక్ష్మి, 3) శ్రీ వోగ్గి శివప్రసాద్, 4) శ్రీ వోగ్గి హనుమంత రావు, 5) శ్రీ వోగ్గి నాగరాజ	19-08-2024	14-03-2025	19.08.2024 నాటికి రూ. 22,50,842/- మరియు దానిపై వడ్డీ.

స్థిరాస్తికి సంబంధించిన వివరణ మరియు షెడ్యూలు: పాభట్టిప్రోలు గ్రామం మరియు పంచాయతీ, భట్టిప్రోలు మండలం, గతంలో గుంటూరు జిల్లా, ఇప్పుడు బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని పత్రం ప్రకారం డోర్ నెం.10-28/1 కలిగిన స్థలం మరియు ఆర్‌సిసి బిల్డింగ్ మొత్తం, పత్రం ప్రకారం 523 1/2 చ.గ.లకుగాను 281.5 చ.గ.ల విస్తీర్ణపు స్థలం, అసెస్‌మెంట్ నెం.1027తో సర్వే నెం.463/2లో కలదు. **సరిహద్దులు: తూర్పున:** తమ్మన మాధవికి చెందిన స్థలం-67 అ.లు, **దక్షిణాన:** 18అ.ల వెడల్పు ఉమ్మడి గల్లి -38అ.లు, **పశ్చిమాన:** చన్‌బాషా ఇంటి సైట్‌కు చెందిన స్థలం-67 అ.లు, **ఉత్తరాన:** అబ్దుల్ సమ్మద్‌కుచెందిన స్థలం మరియు అబ్దుల్ అజీజ్ వారసుల స్థలం-38 అ.లు.

ప్రదేశం: తెనాలి
తేది: 14-03-2025
సం/- అధీకృత అధికారి, మెసర్స్ ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" పద్ధతిన చర ఐటెంల వేలం అమ్మకం ప్రకటన

క్రింది బ్యాంకు బకాయిదారులు తమ లోన్ తాలూకు బకాయిలను చెల్లించుటలో విఫలమై వారి లోన్ ఖాతాలు NPA అయినందువల్ల, SARFAESI ACT Section 14 క్రింద గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్ట్, విజయవాడ వారి ద్వారా Crl.M.P. పిటిషన్ దాఖలా జారీచేయబడిన స్వాధీనతా ఉత్తర్వుల నందు నియమించబడిన అడ్వకేట్ కమిషనర్ గారు బ్యాంకునకు తనఖా ఉంచిన స్థిరాస్తిని ఇంటిలో ఉన్న సామానుతో భౌతిక స్వాధీనం చేసుకొన్న దరిమిలా, రుణగ్రహీతకు ఇంటిలో ఉన్న సామనులు తీసివేయమని పదేపదే రిమైండర్లు చేసినప్పటికి తీసివేయలేదు. కావున దిగువ పేర్కొన్న తేదీన వేలం అమ్మకం ద్వారా దిగువ పేర్కొన్న ఛర ఐటెంల అమ్మకానికి నిర్ణయించబడినది.

రుణగ్రహీతలు : శ్రీ బంకూరి రవిబాబు, తండ్రి : సూర్యనారాయణ, డోర్ నెం. 39-14-5, ఆర్.ఎమ్ మోటార్స్ దగ్గర, ధాతి సింహాద్రి వీధి, గేట్ వే హోటల్ ఎదురుగా, లబ్బీపేట, విజయవాడ-10. వారు రుణ ఖాతా లోన్ నెం.GLT-5648 స్వాధీనత ఉత్తర్వులు : Crl.M.P.No.2272/2024. **ఛర ఐటెంల యొక్క పూర్తి వివరణ :** స్లిట్ ఏ.సి (ఎల్.జి.1.5 టన్)- రూ.4500/-, సింగిల్ డోర్ ఫ్రిడ్జ్ (వాల్‌పూల్ 120 లీ॥)-రూ.2000/-, గ్యాస్ స్టవ్-రూ.2,000/-, సింగిల్ కాట్ బెడ్-రూ.2,500/-, రియల్ మీ టివి 32" -రూ.4000/-, సీలింగ్ ఫ్యాన్లు(2)- రూ.600/-, దివాన్ కాట్- రూ.2,000/-, మరియు ఇంటిలో ఉండే ఇతరత్రా వస్తువులు రూ.4000/-. **రిజర్వు ధర:** రూ.21,600/- **ఇఎండి :** రూ.2,160/- **వేలం తేది, సమయం & ప్రదేశం :** 02-04-2025న ఉ॥ 11:00 గం॥లకు, మెయిన్ బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ-02. బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 02-04-2025 ఉ॥11:00 గం॥ల లోపు.

రుణగ్రహీతలు : శ్రీమతి పనమాల మేరి అరుణ కుమారి, భర్త : సంతోష్‌బాబు, డోర్ నెం. 47-4-2, లూర్థునగర్, గుణదల, విజయవాడ-04. వారు రుణ ఖాతా లోన్ నెం.GLT-7176. స్వాధీనత ఉత్తర్వులు : Crl.M.P.No.2671/2024.
ఛర ఐటెంల యొక్క పూర్తి వివరణ : స్ప్లిట్ ఏ.సి, వి.గార్డ్ స్టెబిలైజర్- రూ.4500/-, డెస్క్‌టాప్ పిసి కంప్యూటర్ -రూ.5000/-, 6x6 డబల్‌కాట్ బెడ్ విత్ మ్యాట్రిసిస్ & పిల్లోస్ రూ.4,000/-, గ్యాస్ స్టవ్ -రూ.1,500/-, డైనింగ్‌టేబుల్ విత్ 3 కుర్చీలు - రూ.3,000/- ఐరన్ బీరువా - రూ.2,000/- ఓల్డ్ స్ప్లిట్ ఎసి-రూ.4,000/- - సింగిల్ కాట్ బెడ్-రూ.3,000/-, దివాన్ కాట్- రూ.1,000/-, ఎల్.జి.వాషింగ్‌మిషన్-రూ.2,000/- సామ్‌సింగ్ డబల్ డోర్ ఫ్రిడ్జ్ - రూ.3,000/- మరియు ఇంటిలో ఉండే ఇతరత్రా వస్తువులు రూ.5,000/-. **రిజర్వు ధర:** రూ.38,000/- **ఇఎండి :** రూ.3,800/- **వేలం తేది, సమయం & ప్రదేశం :** 02-04-2025న మ॥ 3:00 గం॥లకు, మెయిన్ బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ-02. బిడ్లు సమర్పించుటకు చివరి తేది:02-04-2025 మ॥ 3:00 గం॥ల లోపు.

గమనిక: 1) అమ్మకం ప్రకటన మరియు వేలం యొక్క నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ www.gandhicub.com లో లేదా మెయిన్‌బ్రాంచ్ నందు బ్యాంకు అధీకృత అధికారిని సంప్రదించగలరు. 2) రుణగ్రహీతలకు మరియు గ్యారంటార్లకు SARFAESI ACT క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8 (6) క్రింద ముందస్తు అమ్మకం ప్రకటన ఇదివరకే జారీ చేయబడగా పూర్తి రుణ మొత్తం చెల్లించడంలో వారు విఫలమయ్యారు.

ప్రదేశం : మెయిన్ బ్రాంచ్ ది.18-03-2025
సం/- అధీకృత అధికారి

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
కార్పొరేట్ కార్యాలయం : 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ వద్ద, గోరెగావ్ (తూర్పు) ముంబై-400 063, మహారాష్ట్ర

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద
దిగువసంతకందారుడు అయిన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి యాక్ట్ యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమంటూ క్రింది రుణగ్రహీతలను పిలువడమైనది. రుణగ్రహీతలు (లు) డిమాండ్ నోటీసు(ల) సేవలను తప్పించుకుంటున్నారని దిగువసంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు, కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ అమలు చేయబడుతుంది. డిమాండ్ నోటీసులలోని విషయాలు ఇక్కడ క్రింద సంగ్రహించబడ్డాయి :
పైన పేర్కొన్న వాటికి సంబంధించి, సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోపు, ఎబిఎఫ్ఎల్‌కి చెల్లించమని చెప్పబడిన రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది, క్రింద పేర్కొన్న మొత్తం వారి పేర్లకు వ్యతిరేకంగా క్రింద పేర్కొన్న సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు / లేదా సాక్షాత్కార తేదీ వరకు వివరించిన తదుపరి వడ్డీతో పాటు, క్రింద పేర్కొన్న మొత్తం వారి పేర్లకు వ్యతిరేకంగా, దిగువ కాలమ్ (డి)లో క్రింద పేర్కొన్న సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు / లేదా సాక్షాత్కార తేదీ వరకు వివరించిన తదుపరి వడ్డీతో పాటు, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు / రచనలు ఏవైనా ఉంటే, పేర్కొన్న రుణగ్రహీత ద్వారా అమలు చేయబడిన వాటిని చదవండి. రుణం బకాయి తిరిగి చెల్లించడానికి సెక్యూరిటీగా, ఈ క్రింది సురక్షిత ఆస్తి(లు) వరుసగా పేర్కొన్న రుణగ్రహీత ద్వారా ఎబిఎఫ్ఎల్‌కి తనఖా పెట్టబడ్డాయి.

రుణగ్రహీత(లు) పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఏ తేది	స్థిరాస్తి వివరణ
1. మెసెర్స్.స్టోర్మ్ ఎడ్యుకేషన్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్, దీని డైరెక్టర్. శ్రీ. అట్లూరి ప్రశాంత్ చౌదరి ద్వారా ప్రాతినిధ్యం, 3వ అంతస్తు, హౌ.నం.10/ఎ, 330 చ.అ.లు. జాస్తి టవర్స్, సంజీవ రెడ్డి నగర్, మెయిన్ రోడ్డు, సంజీవరెడ్డి నగర్ వద్ద, హైదరాబాద్-500 038. సంప్రదిచాల్సిన నం. : 98482 44552, ఇ మెయిల్ : chakravarthi@Scsedu.com ; ఇక్కడ కూడా : డో.నం.54-2/1-5బి, ఆర్.ఎస్.నం.382/2 విజయ కాలనీ, గుణదల, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎ.పి.-520 004. 2. శ్రీ. అట్లూరి ప్రశాంత్ చౌదరి, తండ్రి. అల్లూరి సాంబశివరావు, ఫ్లాట్ నం.502, ఫన్‌టైమ్స్ రోడ్డు, స్లాకా రెసిడెన్సీ, టీచర్స్ కాలనీ, విజయవాడ (అర్బన్), వి జె పోలిటెక్నిక్, విజయవాడ జిల్లా, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520 008 డో.నం.54-2/1-5బి, ఆర్.ఎస్.నం.382/2 విజయ కాలనీ, గుణదల, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎ.పి.-520 004. 3. శ్రీ. శ్రీనివాస్ రెడ్డి పాటొల్లా, తండ్రి. పటోల్ల, ఫ్లాట్ నం.103, ఆదిత్య హైట్స్, కొయిద్దాపూర్, సిటీ హైదరాబాద్-500 084. సంప్రదించాల్సిన నం. : 81796 27644, ఇ మెయిల్ : srinivasreddy@mail.com ; ఇక్కడ కూడా : ఫ్లాట్ నం.204, ప్లాట్ నం.22, 23 మరియు 24, లోటస్ అంజలి, 5వ ఫేజ్, డి మార్ట్ వద్ద, కెపిహెచ్‌బి కాలనీ వద్ద, తిరుమలగిరి, కూకట్‌పల్లి, హైదరాబాద్, తిరుమలగిరి-500 072. సంప్రదించాల్సిన నం.: 81796 27644, ఇ మెయిల్ : srinivasreddy@mail.com ; డో.నం.54-2/1-5బి, ఆర్.ఎస్.నం.382/2 విజయ కాలనీ, గుణదల, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎ.పి.-520 004. 4. శ్రీమతి. సుమబిందు గుత్తికొండ, భర్త. అల్లూరి ప్రశాంత్ చౌదరి, ఫ్లాట్ నం.502, ఫన్ టైమ్స్ రోడ్డు, క్లాకా రెసిడెన్సీ, టీచర్స్ కాలనీ, విజయవాడ (అర్బన్), వి జె పాలిటెక్నిక్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520 008. ఇక్కడ కూడా : డో.నం.54-2/1-5బి, ఆర్.ఎస్.నం.382/2 విజయ కాలనీ, గుణదల, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎ.పి.-520 004. లోన్ అకౌంట్ నం.: ABFLHYDDSB0000140344	11.03.2025 & 05.03.2025 / పూర్తి బకాయి మొత్తం / ₹ 51,91,037/- as on 11.03.2025	కృష్ణాజిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రీ అధికార పరిధి, విజయవాడ తూర్పు గుణదల జిల్లా రిజిస్ట్రీ పరిధి, గుణదల గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.382/2 లో ఉన్న సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలిచే పరిధి 259.8 చ.గ.లు.కు సమానమైన 217.21 చ.మీ.లు.తో పాటు ఆర్.సి.సి. భవనం మరియు హద్దులు : ఉత్తరం : శ్రీ వనమ అశోక్ కుమార్, దక్షిణం : 16.6 అ.లు. వెడల్పు రోడ్డు, తూర్పు : శ్రీమతి. కుర్రె సుశీల, పడమర : శ్రీ.జగదీష్, ఆస్తి యజమాని : శ్రీమతి. అట్లూరి సుమబిందు

తదుపరి వడ్డీతో పాటు, పైన పేర్కొన్న సంబంధిత డిమాండ్ నోటీసులలో ప్రత్యేకంగా పేర్కొన్న విధంగా అదనపు వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, చెల్లింపు మరియు / లేదా రియలైజేషన్ తేదీ వరకు జరిగిన ఛార్జీలు మొదలైనవి. పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు ఎబిఎఫ్ఎల్‌కి చెల్లింపు చేయడంలో విఫలమైతే, ఎబిఎఫ్ఎల్ పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం ఖర్చులు మరియు పర్యవసానాలకు సంబంధించి చెప్పబడిన రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు) పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి(లు) / స్థిరాస్తి (లు)కు వ్యతిరేకంగా ఎబిఎఫ్ఎల్ ప్రక్రియను తీసుకుంటుంది.
పేర్కొన్న రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధులు(లు) పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి(లు) / స్థిరాస్తి(లు), విక్రయం ద్వారా, లీజు ద్వారా లేదా ఎబిఎఫ్ఎల్ యొక్క సమ్మతి ముందస్తుగా రాసి ఇవ్వకుండా బదిలీ చేయడం ఈ చట్టం ప్రకారం నిషేధించబడింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) యొక్క సెక్షన్ 13(2) క్రింద ఇది చివరి నోటీసు అని దయచేసి గమనించండి. రుణగ్రహీత(లు)కి వ్యతిరేకంగా పైన పేర్కొన్న ఏదైనా లేదా అన్ని హక్కులను పూర్తిగా వారి రిస్క్, బాధ్యత మరియు ఖర్చుల వద్ద ఉపయోగించుకునే హక్కు ఎబిఎఫ్ఎల్‌కి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ప్రదేశం : కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్
తేది : 19.03.2025
సం/- అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నెం.15(8)/టి.ఓ./2024-25, తేది : 10.03.2025
2024-25 సం॥నకు రహదారులు మరియు భవనాలు అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం 8 పనులకు అంచనా విలువ : రూ.31.00 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది : 19.03.2025, సా.3 గం. నుండి. వివరాలను www.eprocurement.gov.in లో పొందవచ్చును. ఫోన్ : 08672-25200
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) శాఖ, మచిలీపట్నం
DIPRNo.15572/CL/ADVT/1/1/2021-22

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada – 520002 (A.P.)
E Procurement Tender Notice
NIT No. 109/MAU61-ADMN0IS(INSS)/4/2022-IS, Dated: 14/03/2025.
Name of Work : APCRDA-"Repairs/ Supply of CCTV Cameras and allied equipment installed in the premises of AP Secretariat, Velagapudi", ECV: Rs. 26,51,658/-. The bid can be downloaded on AP e-procurement portal from **19.03.2025 to 03.04.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **03.04.2025 up to 15.00 Hrs,** Technical bid opening **03.04.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Addl.Commissioner, APCRDA, Vijayawada

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పెనమలూరు బ్రాంచ్, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521137.

బంగారం నగల వేలము ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా బ్రాంచి యందు తమ బంగారు ఆభరణములు హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం **తేది.27-03-2025న మ॥ 03.00 గం॥ల నుండి బ్యాంకు ఆవరణలో** బంగారు ఆభరణములు బహిరంగ వేలం వేయబడును.

వ. నెం.	అకౌంట్ నెం.	ఖాతాదారుని పేరు	స్థూల బరువు గ్రా.లలో
1	351103214004024	షేక్ జిలానీ, డోర్ నెం.12-186, మహిళామండలి రోడ్డు, పెనమలూరు, ఆంధ్రప్రదేశ్ - 521139.	34.1 గ్రా.
2	351103214004025	షేక్ కరీమున్నీసా, డోర్ నెం.12-186, మహిళామండలి రోడ్డు, పెనమలూరు, ఆంధ్రప్రదేశ్ - 521139.	8.6 గ్రా.

షరతులు: 1) ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంక్ వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేయడమైనదని భావించవలెను. 2) వేలంలో పాల్గొనుటకు ముందుగా బిడ్డర్లు మా బ్రాంచి వద్ద పేర్లు రిజిష్టరు చేసుకోవలసిందిగా కోరడమైనది మరియు అవసరమైన కెవైసి వివరాలను సమర్పించవలెను. 3) వేలం ప్రారంభానికి ముందుగా ప్రతి బిడ్డరు ధరావత్తు సొమ్ముగా కనీసం రూ.2000/- సమర్పించవలెను. 4) వేలం పూర్తయిన వెంటనే సఫలీకృత బిడ్డరు బిడ్డు సొమ్ములో 25% వెంటనే చెల్లించవలెను. 5) ఒక వేళ సఫలీకృత బిడ్డరు సదరు సొమ్ము చెల్లించనట్లయితే తాను చెల్లించిన ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును. 6) మా అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకం నిర్ధారించబడును. 7) అమ్మకం నిర్ధారణ అయిన మరియు అధిక ధర పలికిన బిడ్డరుకు అమ్మకం నిర్ధారణ సమాచారం అందిన తేదీ నుండి 3 రోజుల లోగా మిగిలిన సొమ్ము చెల్లించవలెను లేనిచో అప్పటి వరకు చెల్లించిన సొమ్ము జప్తు చేయబడును. 8) అమ్మకం నిర్ధారణ కాని యెడల బిడ్డరు చెల్లించిన సొమ్ము వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడును. 9) నగల శుద్ధత/ పరిమాణములతో బ్యాంక్‌కు బాధ్యత లేదు. 10) ఎలాంటి కారణం తెలుపకుండానే ఏబిడ్డునైనా తిరస్కరించు లేదా అంగీకరించు అధికారం బ్యాంక్ వారికి కలదు. 11) పై బిడ్డు సొమ్ముపై తమ రాష్ట్రంలో అమలులో ఉన్న సేల్స్ ట్యాక్స్‌ను బిడ్డరు చెల్లించవలెను. 12) క్రింది ఖాతాదారులలో ఎవరైననూ వేలం తేదీలోపు తమ బకాయిలు పూర్తిగా చెల్లించినచో సదరు ఖాతాదారుని యొక్క నగలు వేలం వేయబడవు.

సంప్రదించవలసిన ఫోన్ నెం.8925953511
తేది: 18-03-2025
బ్రాంచి మేనేజర్

కేసు కొట్టేయండి

- కొడాలి నాని పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

పోలీసుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా తాను మాట్లాడానంటూ మచిలీపట్నం టౌన్ పోలీసులు పెట్టిన కేసున కొట్టేయాలంటూ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు (నాని) హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసులో తదుపరి చర్యలన్నీ నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని మంగళవారం దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. 2024 జూన్ 8న పేర్ని నాని తన ఇంట్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలీసులను అవమానించేలా మాట్లాడటం వల్ల తమ మనోస్థైర్యం దెబ్బతిందంటూ మచిలీపట్నం ఎస్‌ఐ కె గంగాధరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై నమోదైన కేసులో భాగంగా 41ఏ నోటీసు ఇచ్చి, ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్‌లైన్స్ అమలు జరిగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

మున్సిపాలిటీలకు టౌన్‌ప్లానింగ్ నిధులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపాలిటీల అభివృద్ధికి టౌన్‌ప్లానింగ్ నిధులు విడుదల చేస్తూ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం 40 స్థానిక సంస్థలకు రూ.112 కోట్లు విడుదలకు డిటిసిపిని ఆదేశించారు. మున్సిపాలిటీలకు ఆదాయం లేదని, నిధులు కేటాయించాలని కోరుతూ 40 మంది ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారని, అందువల్లే రీయింబర్స్‌మెంట్ ప్రాతిపదికన నిధులు విడుదల చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ప్రాధాన్యతాపరంగా మున్సిపాలిటీ అభివృద్ధి పనులు అమలుకు ఈ నిధులు వినియోగించాలని ఆదేశించారు. మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రెయిన్లు, వీధి దీపాలు, పార్కుల కోసం ఈ నిధులు వినియోగించుకోవాలని అందులో సూచించారు.

విశాఖ డెయిరీ అక్రమాలపై విచారణ వేగవంతం చేయాలి

- ఏపి పాలరైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అక్రమాలపై హౌస్ కమిటీ విచారణ వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఏపి పాల రైతు సంఘం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు సంఘం నాయకులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిర్దేశించిన 60 రోజులు గడువు ముగిసినా ఈ కంపెనీపై లోతైన విచారణ పూర్తవ్వకపోవడం పాడి రైతుల్లో అనుమానాలకు దారితీస్తోందన్నారు. డెయిరీని సహకార రంగం నుంచి కంపెనీ చట్టంలోకి మార్చారని, డెయిరీకి వచ్చిన లాభాలను, ఆస్తులను సొంత ఆస్తులుగా మార్చుకుంటూ యాజమాన్యం దోచుకుంటుందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కంపెనీ అక్రమాలపై వెంటనే విచారణ పూర్తి చేసి అన్యాక్రాంతమైన ఆస్తులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. లీటరు ఆవు పాల ధరను రూ.4 తగ్గించిందని, బోనస్, దాణా ఇతర ప్రోత్సాహకాలను నిలిపేసి కంపెనీ యాజమాన్యం రైతులకు ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుద్దరాజు రాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లూరి భారతి, తమటపు పైడినాయుడు తదితరులు ప్రకటన విడుదల చేసిన వారిలో ఉన్నారు.

24న మెప్మా ఆర్‌పి ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం కోరుతూ.. ఈ నెల 24న విజయవాడ అలంకార్ సెంటర్‌లో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి పిలుపునిచ్చారు. విజయవాడలోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర నాయకులు ఉమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధనలక్ష్మి మాట్లాడుతూ.. మెప్మా ఆర్‌పిల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, ఉద్యోగుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగులకు నెలవారీ రూ.పది వేలు వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకు ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు పి రుద్రమ, టి మల్లేశ్వరి, లత, జె ఝాన్సీ, ఎస్ రామాదేవి, ఎం జ్యోతి, బి శిరీష, జి స్వాతి, ఎస్‌కె నాజిని, ఎస్ లాస్య, వై లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సునీతా విలియమ్స్ రాకకోసం మానహారం

ప్రజాశక్తి - రాజోలు (కోనసీమ జిల్లా)

భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్షం నుంచి తొమ్మిది నెలల అనంతరం భూమికి తిరిగి వస్తున్న నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద విద్యార్థులు మంగళవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పివివి.వరప్రసాద్ మాట్లాడుతూ ఐఎస్ఎస్‌లో 9 నెలలపాటు గడపాల్సి వచ్చినా సునీతా విలియమ్స్ ఎక్కడా నిరుత్సాహ పడలేదని, మొక్కవోని ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. ఒక్కోసారి పరిస్థితులు మనకు అనుకూలంగా లేకపోయినా ఆత్మస్థైర్యంతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయంలో సునీతా విలియమ్స్ బృందం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. సునీత యు ఆర్ గ్రేట్ అంటూ నినాదాలు చేశారు.

నాలుగు ప్యాకేజీలుగా..

- బుడమేరు వరద ప్రవాహం తరలించేలా ప్రణాళికలు
- ఉప్పుటేరుపై ఆక్రమణలు తొలగింపునకు చర్యలు
- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బుడమేరు వరద ప్రవాహం సముద్రంలోకి తరలించేలా నాలుగు ప్యాకేజీలుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా బుడమేరు ఆక్రమణ, తొలగింపులు, వరద ప్రవాహం ఎదుర్కోవడానికి తీసుకున్న చర్యల గురించి సభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కొలకలపూడి శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ డిశ్చార్జింగ్ సామర్థ్యాన్ని 15 వేల క్యూసెక్కుల నుంచి 37,500 క్యూసెక్కులకు పెంచుతామన్నారు. విజయవాడ నుంచి అదనపు వరద నీటిని మళ్లించడానికి వీలుగా 20 వేల క్యూసెక్కుల డిశ్చార్జి సామర్థ్యంతో కొత్త వరద ప్రవాహ కాల్వను ప్రతిపాదించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ఎనికేపాడు యుటి వరకు బుడమేరు నది నీటి విడుదల సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు, ఎనికేపాడు యుటి నుంచి కొల్లేరు సరస్సు వరకు బుడమేరు డ్రెయిన్‌ను 40 వేల క్యూసెక్కులకు పెంచనున్నట్లు పేర్కొన్నారు. ఉప్పుటేరుపై ఆక్రమణలు తొలగిస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడను వరద ముంచెత్తిందన్నారు. బుడమేరు వరద సమస్య మూలాల తీవ్రతను సిఎం చంద్రబాబు ఆధ్వర్యాన ఈ నెల 17న జరిగిన కేబినెట్‌లో చర్చించామని, బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించామన్నారు. వరద సమస్య పరిష్కారంలో ఒక్క జలవనరులశాఖ మాత్రమే కాకుండా రెవెన్యూ, మున్సిపల్, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖలను ఇందులో భాగస్వాములుగా చేసి ప్రణాళికను రూపొందించినట్లు ఆయన సభకు వివరించారు. విజయవాడ నగరంతోపాటు బుడమేరు పరివాహక ప్రాంతంలోని వందల గ్రామాలకు, వేల ఎకరాలకు సమస్య ఉన్నట్లు మంత్రి తెలిపారు. సమస్య తీవ్రత ఎక్కువగా ఉందని, సమస్య పరిష్కారానికి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ సహాయం కోరుతున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ పరిధిలోని ప్రస్తుత బుడమేరు విస్తరణ, స్థల సేకరణ చాలా ఖర్చుతో కూడుకున్నదని, అనేక శాశ్వత కట్టడాలు, బహుళ అంతస్తుల భవనాలున్న నేపథ్యంలో నష్టపరిహారం భారీ స్థాయిలో ఉంటుందని, ప్రజలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు బుడమేరు పాత కాల్వను విస్తరించి లోతు చేసినట్లయితే సమస్య తీవ్రత చాలా వరకు తగ్గుతుందని అన్నారు. పాత కాల్వ పరిసరాలన్నీ పొలాలే కావడంతో భూ సేకరణ కూడా తక్కువ ఖర్చుతో అయిపోతుందని ఆయన పేర్కొన్నారు. కొల్లేరులోని వరద నీటిని సముద్రంలోకి పంపే ఉప్పుటేరు ముఖద్వారం వద్ద ఆకివీడులో ఉన్న రైల్వే బ్రిడ్జి వరద ప్రవాహానికి అడ్డంకిగా తయారైందన్నారు. రైల్వే మంత్రిత్వశాఖతో మాట్లాడి ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తామన్నారు.

తిరుపతమ్మ తిరునాళ్లలో ఘర్షణ

పరస్పరం రాళ్లు రువ్వుకున్న టిడిపి, వైసిపి శ్రేణులు

ఎఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి, నందిగామ :

ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలులోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ చిన తిరునాళ్లలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం రాళ్లతో దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో ఎఎస్ఐకు, ముగ్గురు ఎఆర్ కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. దీంతో పెనుగంచి ప్రోలులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. స్థానికుల కథనం ప్రకారం... తిరుపతమ్మ చిన తిరునాళ్ల సందర్భంగా సమీప ప్రాంతాలైన గుమ్మడిదుర్రు, అనిగండ్లపాడు, ముచ్చింతాల, పెనుగంచిప్రోలు, లింగగూడెం తదితర గ్రామాల నుండి ప్రభలు ఆనవాయితీగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో మూడోరోజు సోమవారం రాత్రి కొన్ని గ్రామాల నుంచి ప్రభలు బయలుదేరాయి. తిరుపతమ్మ అమ్మవారి పుట్టినిల్లు అయిన అనిగండ్లపాడు తదితర గ్రామాల నుంచి పసుపు కుంకుమలతో బయలుదేరిన ప్రభలు మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం సమీపంలోని పోలీస్ స్టేషన్ సెంటర్‌కు ఒకేసారి చేరుకున్నాయి. ఈ ప్రభలకు టిడిపి, వైసిపి జెండాలు పెట్టుకుని డిజె సౌండ్‌తో యువకులు వచ్చారు. ఆయా పార్టీలకు చెందిన ప్రభలన్నీ ఒకేసారి రావడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెనుగంచిప్రోలు పోలీసుస్టేషను సెంటర్లో వైసిపి ప్రభలను ఎక్కువసేపు నిలిపివేసి టిడిపికి చెందిన అనిగండ్లపాడు గ్రామ ప్రభను ముందుగా పంపారు. దీంతో ఆ రెండు పార్టీలకు చెందిన యువకులు పరస్పరం కవ్వింపు చర్యలకు దిగి రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘటనలో ఎఎస్ఐకు, ముగ్గురు ఎఆర్ కానిస్టేబుళ్లు ఏసోబు రాజు, లక్ష్మీనారాయణ, మణికంఠకు గాయాలయ్యాయి. దీంతో పోలీసులు రెండు పార్టీల వారిని చెదరగొట్టారు. క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నందిగామ ఎసిపి కెజిబి తిలక్, జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అధికార పార్టీ ప్రభలను ముందు పంపడంతో టిడిపి, వైసిపి కార్యకర్తలు పరస్పరం కవ్వింపు చర్యలకు దిగారని మీడియా సమావేశంలో నందిగామ ఎసిపి కెజిబి తిలక్ తెలిపారు. రెండు వైపులవారిని చెదరగొడుతున్న క్రమంలో వైసిపి కార్యకర్తలు విసిరిన రాళ్లు తగిలి ఎఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లు గాయపడ్డారని తెలిపారు. రాళ్లు విసిరిన ఆరుగురు వైసిపి కార్యకర్తలను గుర్తించామని, వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కోర్టులో హాజరు పరిచేందుకు వంశీని గన్నవరం తీసుకువచ్చిన పోలీసులు

భూ ఆక్రమణ కేసులో వంశీకి రిమాండ్

ప్రజాశక్తి - గన్నవరం (కృష్ణా జిల్లా)

కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన శనగల శ్రీధర్ రెడ్డి భూమిని ఆక్రమించుకున్న కేసులో మొదటి నిందితుడిగా ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని మంగళవారం గన్నవరం కోర్టులో పోలీసులు హాజరు పరిచారు. న్యాయమూర్తి శిరీష ఆయనకు 14 రోజులపాటు రిమాండ్ విధించారు. కోట్లాది రూపాయల విలువైన భూములను దందా చేసి ఆక్రమించుకున్నారని వంశీపై 2016లో ఆత్కూరు స్టేషన్లో కేసు నమోదైంది. ఆ కేసును సంబంధించి పోలీసులు ఇప్పుడు వంశీని కోర్టులో హాజరు పరిచారు. దీంతో వంశీని మళ్లీ విజయవాడ జైలుకు తరలించారు. ఇప్పటికే టిడిపి కార్యాలయంపై దాడి, సాక్షి కిడ్నాప్ కేసుల్లో వంశీ అరెస్టయి విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే.

ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎస్సీ వర్గీకరణ బిల్లును మంగళవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టింది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం పొందడమనేది కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు దీనికి మద్దతివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ నుంచి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంఐఎం సభ్యులు మాజిద్ హుస్సేన్, సిపిఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు, బిజెపి నుంచి పాయల్ శంకర్‌తో పాటు శాసన సభ్యులు కడియం శ్రీహరి, కందుల సామేల్, కె.సత్యనారాయణ, మాణిక్‌రావు, కోట లక్ష్మికాంతరావు, వివేక్ వెంకటస్వామి, కాలే యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా

- కర్ణాటక అసెంబ్లీలో బిల్లు

బెంగుళూరు : ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కర్ణాటక అంసెబ్లీలో మంగళవారం ప్రవేశపెట్టారు. ది కర్ణాటక ట్రాన్స్‌పరెన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ (కెటిపిపి) (అమెండ్మెంట్) బిల్ 2025ను రాష్ట్ర న్యాయ, పార్లమెంటరీ ఎఫైర్స్ శాఖ మంత్రి హెచ్ కె పాటిల్ ప్రవేశపెట్టారు. కెటిపిపి యాక్ట్ 1999కు సవరణలతో ప్రతిపాదించిన ఈ బిల్లుపై బుధవారం చర్చ జరగనుంది. ఈ నెల 7న 2025-26 రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన సందర్భంలో ఈ బిల్లు ప్రతిపాదన గురించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మొదటిసారిగా వెల్లడించారు. ఈ నెల 14న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కెటిపిపి బిల్లుకు సవరణలు ఆమోదించారు. దీని ప్రకారం రూ.2 కోట్ల వరకూ విలువైన ప్రజా పనులు, రూ. 1 కోటి వరకూ విలువైన వస్తు, సేవల కాంట్రాక్టుల్లో 4 శాతం ముస్లింలకు కేటాయిస్తారు. ప్రస్తుతం కర్ణాటకలో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్‌సి, ఎస్‌టిలకు 24 శాతం, ఒబిసి కేటగిరి 1కు 4 శాతం, ఒబిసి కేటగిరి 2ఎకు 15 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. తాజా ప్రతిపాదనను కోర్టులో సవాలు చేస్తామని బిజెపి ప్రకటించింది.

22న మణిపూర్‌కు సుప్రీం న్యాయమూర్తుల బృందం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అల్లర్లు జరిగి ఏడాది గడిచినా అటువైపు చూడని ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మణిపూర్‌ను ఆరుగురు సభ్యుల సుప్రీంకోర్టు న్యాయమూర్తుల బృందం సందర్శించనుంది. అల్లర్ల బాధితులకు చట్టపరమైన పునరావాస సహాయాన్ని అంచనా వేయడానికి, బలోపేతం చేయడానికి ఈ నెల 22న ఈ పర్యటన ఉంటుంది. న్యాయమూర్తులు సహాయ శిబిరాలను కూడా సందర్శిస్తారు. జాతీయ న్యాయ సేవల అథారిటీ (ఎన్ఎల్ఎస్ఎ) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిప్ కెవి విశ్వనాథన్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎన్‌కె సింగ్ తదితరులు మణిపూర్‌లో పర్యటించనున్నారు.

క్రమపద్ధతిలో ఉపాధి హామీ నిర్వీర్యం

- రాజ్యసభలో సోనియా గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి నేతృత్వంలోని కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఉపాధి హామీని క్రమపద్ధతిలో నిర్వీర్యం చేస్తోందని కాంగ్రెస్ నేత సోనియా గాంధీ విమర్శించారు. మంగళవారం ఆమె రాజ్యసభలో మాట్లాడుతూ.. ఉపాధి హామీ కోసం బడ్జెట్ కేటాయింపులను కాలక్రమేణా తగ్గిస్తుందని విమర్శించారు. ' ఈ పథకం బహుళ సవాళ్లను ఎదుర్కొంటుంది. వాటిలో ఆధార్ ఆధారిత చెల్లింపు, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్, వేతన చెల్లింపులో నిరంతర జాప్యాలు, ద్రవ్యోల్బణాన్ని భర్తీ చేయడానికి సరిపడిన వేతన రేట్లు లేకపోవడం' అని ఆమె పేర్కొన్నారు. సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు, కనీస వేతనాన్ని రోజుకు రూ.400కు పెంచాలని, ఏడాదికి హామీ ఇవ్వబడిన పనిదినాల సంఖ్యను 100 నుండి 150కి పెంచాలని డిమాండ్ చేశారు.

బూత్‌ల వారీగా ఓటింగ్ శాతం అప్‌లోడ్

- పిటిషనర్లతో భేటీకి ఇసి అంగీకారం

న్యూఢిల్లీ : ప్రతి దశ పోలింగ్ తరువాత బూత్‌ల వారీగా నమోదైన స్పష్టమైన ఓటింగ్ శాతాన్ని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) అధికారిక వైబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ పిటిషన్‌దారులతో సమావేశమై వారి డిమాండ్లపై చర్చించాలని ఇసిఐను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనికి ఎన్నికల సంఘం అంగీకరించింది. దీంతో వచ్చే 10 రోజుల్లోగా ఇసిఐ ముందు సమావేశానికి హాజరుకావాలని పిటీషనర్లను సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ప్రతి దశ పోలింగ్ తరువాత బూత్‌ల వారీగా నమోదైన స్పష్టమైన ఓటింగ్ శాతాన్ని ఇసిఐ వైబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరుతూ ఎన్‌జిఓ ఎడిఆర్ పిటిషన్ దాఖలు చేసింది. ఎడిఆర్ తరుపున న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహ రతి, చెర్లీ డి సౌజ వాదనలు వినిపించారు. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఇసిఐ ప్రారంభంలో విడుదల చేసి ఓటింగ్ శాతానికి, తరువాత విడుదల చేసిన తుది ఓటింగ్ శాతానికి తీవ్రమైన వ్యత్యాసం వుందని, అలాగే ఈ తుది వివరాలు విడుదల చేయడానికి విపరీతమైన జాప్యం జరిగిందని పిటిషన్ తరుపు న్యాయవాదులు వాదించారు. 'పౌరులకు తెలుసుకునే హక్కు ఉంది. అభ్యర్థుల నేర చరిత్ర పౌరులకు తెలిసేలా సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. ఈ కేసులోనూ జోక్యం చేసుకోవాలి' అని అభ్యర్థించారు. దీంతో పిటిషనర్ల డిమాండ్ల విషయంలో వారితో సమావేశం నిర్వహించాలని ఇసిఐను సుప్రీంకోర్టు ఆదేశించింది. గత విచారణలో ఓటింగ్ శాతం డేటాను బహిర్గతం చేయడాన్ని వ్యతిరేకిస్తూ అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్నికల సంఘం, తాజా విచారణలో మాత్రం పిటిషనర్లతో సమావేశానికి అంగీకరించింది.

పుతిన్‌కు ట్రంప్ ఫోన్!

- ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించడమే లక్ష్యం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారని వైట్‌హౌస్ తెలిపింది. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు 30రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనపై సంతకాలు చేసేలా రష్యా నేతను ఒప్పించాలని ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. శాంతి చేరువలోనే వుందని వైట్‌హౌస్ ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో నేతృత్వంలో సౌదీలో గత వారం జరిగిన చర్చల్లో అమెరికా చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అధికారులు అంగీకరించారు. ఆ నేపథ్యంలో ఈ ఫోన్ కాల్ చోటుచేసుకుంది. పుతిన్‌తో ఫోన్ కాల్‌కు ముందుగా సోమవారం ట్రంప్ విలేకర్లతో మాట్లాడుతూ, రష్యా, ఉక్రెయిన్‌ల్లో పరిస్థితులు ఏమీ బాగాలేవన్నారు. శాంతి ఒప్పందం కుదిరేలా చూడాలన్నది మా ప్రయత్నం, కాల్పుల విరమణ జరగాలి, శాంతి నెలకొనాలన్నది తమ అభిమతమని స్పష్టం చేశారు. తుది ఒప్పందంలోని పలు అంశాలపై ఇప్పటికే ఒక అంగీకారానికి వచ్చామని, ఇంకా కొన్ని అంశాలపై చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ చెప్పారు. మూడేళ్లుగా సాగుతున్న యుద్ధంలో రష్యా స్వాధీనం చేసుకున్న భూభాగాలు, విద్యుత్ ప్లాంట్లపై కూడా పుతిన్‌తో చర్చించనున్నట్లు ట్రంప్ అంతకుముందు తెలిపారు.

దక్షిణ ఉక్రెయిన్‌లోని జపోరిజియా అణు విద్యుత్ ప్లాంట్‌పై ఇప్పటికే చర్చలు జరిగాయని వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరోలిన్ తెలిపారు. శాంతిని సాధించడానికి ఇంతకంటే మంచి తరుణం రాబోదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు కుదరకపోతే ఎప్పటికీ సాధ్యం కాదని అన్నారు.

మరోవైపు పుతిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ, ఉక్రెయిన్‌పై ఇరువురు నేతలు చర్చిస్తారని చెప్పారు. అమెరికా-రష్యా సంబంధాలపై కూడా అనేక ప్రశ్నలు వున్నాయని, వాటిపై కూడా చర్చలు జరుగుతాయని అన్నారు.

జనార్ధన్ సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎఐఐఇఎ నాయకులు కె వేణుగోపాల్

అభ్యుదయ, మానవతావాది జనార్ధన్

- సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి- విజయవాడ

అభ్యుదయవాది ఆర్.జనార్ధన్ బీమా ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలపై పోరాడారని, పెన్షనర్ల సంఘాలకు స్ఫూర్తిగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. జనార్ధన్ అభ్యుదయ, మానవతా సేవా కార్యక్రమాలు అనుసరణీయమన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులుగా, ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ సహాయ కార్యదర్శిగా, డివిజన్ అధ్యక్షులుగా రెండు దశాబ్దాలకుపైగా సేవలందించి ఈ నెల 7న తుదిశ్వాస విడిచిన ఆర్.జనార్ధన్ సంస్మరణ సభ మంగళవారం రాత్రి విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగింది. ఐసిఇయు, ఐసిఆర్ఇఎ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభకు జె.సుధాకర్ అధ్యక్షత వహించారు. ఎఐఐఇఎ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, జనార్ధన్ పెద్ద కుమారుడు, నవ తెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్, సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎల్ఐసి యూనియన్ జోనల్ అధ్యక్షులు పి.సతీష్, ఎల్ఐసి పెన్షనర్ల నాయకులు బిహెచ్‌విఎల్.రాధాకృష్ణమూర్తి, ఉద్యోగ సంఘ నాయకులు జి.కిషోర్ కుమార్, జనార్ధన్ రెండో కుమారుడు ఆర్ రఘు, కుటుంబ సభ్యులు, పలు సంఘాల నాయకులు పాల్గొని నివాళు లర్పించారు. 1953లో మచిలీపట్నం ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగిగా చేరి బీమా రంగ జాతీయకరణ, ఆటోమేషన్ వ్యతిరేక పోరాటాల్లో, బీమా ఉద్యోగుల కార్యక్రమాల్లో జనార్ధన్ చురుకైన పాత్ర పోషించారని వక్తలు కొనియాడారు. మచిలీపట్నంలో మారుతీ వ్యాయామశాల స్థాపకునిగా, రామకృష్ణ మిషన్ వ్యవస్థాపక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. దివిసీమ తుపాను, మచిలీపట్నంలో వరదలు, గుంటూరు జిల్లాలో కరువు వంటి సందర్భాల్లో ప్రజలకు ఆయన అందించిన సేవలు మారువలేనివన్నారు. యూనియన్ వ్యవహారాలను చిత్తశుద్ధితో నడపడంతోపాటు తన కుటుంబ సభ్యులను అభ్యుదయ, ప్రజా ఉద్యమాల వైపు ప్రోత్సహించడంలో కీలకపాత్ర పాత్ర పోషించారని కొనియాడారు. కులమత భావాలకు వ్యతిరేకంగా నిలబడ్డారని, శాస్త్రీయ ఆలోచనలను ప్రచారం చేశారని గుర్తు చేశారు. జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. కేవలం ఉద్యోగిగా మాత్రమే కాకుండా సమాజం పట్ల తన బాధ్యతలను నిర్వర్తించేలా ముందుకు సాగారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగ సంఘం నాయకులు సిహెచ్.కళాధర్ ఎన్ఎంకె.ప్రసాద్, ఇవి తులసీరావు, పెన్షనర్ల సంఘం నాయకులు ఎంఎన్ పాత్రుడు, సిహెచ్.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజధానిపై వరల్డ్‌బ్యాంకు బృందం సమీక్ష

- హామీలు అమలు చేస్తున్నామన్న అధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని నగరంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, తమ సమస్యలు చెప్పుకునేందుకు, పరిష్కారం పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు ప్రపంచబ్యాంకు బృందం సభ్యులకు తెలిపారు. రాజధాని అమరావతి నగరంలో జరుగుతున్న పనులు, వస్తున్న ఫిర్యాదులు, కల్పిస్తున్న సదుపాయాలపై మంగళవారం ప్రపంచబ్యాంకు బృంద సభ్యులు సిఆర్‌డిఏ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. పనుల పురోగతి తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా నిధులు విడుదల చేస్తున్న నేపథ్యంలో తొలిఏడాది ఏమి చేస్తున్నారనే అంశాలపై చర్చించారు. దీనికి కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్లు సూర్యసాయి ప్రవీణ్‌చంద్, మల్లారపు నవీన్‌తోపాటు ఇతర అధికారులు హాజరయ్యారు. డిస్బర్స్‌మెంట్ లింక్డ్ ఇండికేటర్స్(డిఎల్ఐ) అమలులో పాటిస్తున్న విధానాలను కమిషనర్ వివరించారు.

జనాభాపై మరో 'పాలసీ'

- 4 నెలల్లో తుది రూపు
- ప్రణాళికశాఖ కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జనాభా క్రమబద్ధీకరణపై వేగంగా ముందుకుసాగాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే అంశంపై ఇప్పటికే కీలక సెమినార్ ఒకటి నిర్వహించగా, త్వరలోనే మరికొన్ని సెమినార్లు నిర్వహించి ఒక పాలసీని సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రణాళిక శాఖ కూడా చర్యలు తీసుకుంటోంది. నాలుగైదు నెలల్లో ఈ పాలసీకి తుది రూపు తీసుకురావాలని భావిస్తున్నట్లు సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదల రేటు కేవలం 1.5 శాతంగా మాత్రమే ఉండడంతో అనేక అంశాల్లో ఇబ్బందులు పెరుగుతున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. ఇబ్బందులను అధిగమించేందుకు జనాభాను పెంచడం ఒక మార్గమని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పదేపదే చెబుతుండడం తెలిసిందే.అందుకే కొద్ది రోజుల క్రితం నిర్వహించిన సదస్సు తరహాలోనే రానున్న రోజుల్లో మరికొన్ని సదస్సులు నిర్వహించి దేశ విదేశీ నిపుణుల సూచనలు, సలహాలు తీసుకోవాలని నిర్ణయించారు. జనాభా పెరుగుదల శాతాన్ని కనీసం 2.1 శాతానికి పెంచేందుకుగల అవకాశాలపై అధ్యయనం చేయాలని భావిస్తున్నారు. దీనికోసం ప్రత్యేకంగా కొన్ని ప్రోత్సాహకాలను కూడా ప్రకటించనున్నారు. ఇద్దరుకన్నా ఎక్కువ పిల్లలు ఉన్న వారికి విద్యకు సంబంధించిన ప్రోత్సాహకాన్ని పెంచడం, రేషన్ సరుకులను కూడా మరింత ఎక్కువగా అందించడం, ఉపాధి అవకాశాలు ఎక్కువ కల్పించడం, ప్రభుత్వం అందించే ఇతర పథకాల్లో కూడా ఇటువంటి కుటుంబాలకు అదనపు లబ్ధి కల్పించడం వంటి అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. సుమారుగా నాలుగు నెలల కాలంలోపే ఈ కసరత్తు పూర్తి చేసి తుది పాలసీ ప్రకటించాలని నిర్ణయించారు. చివరి దశలో వైద్య ఆరోగ్యశాఖ, సంక్షేమశాఖలు, ఆర్థికశాఖ వంటి కీలక శాఖలతో కూడా భేటీ కావాలని భావిస్తున్నారు.

అనకాపల్లిలో మహిళ దారుణ హత్య

- దుప్పట్లో చుట్టి శరీర భాగాలను విసిరేసిన నిందితులు

ప్రజాశక్తి - కశింకోట (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం బయ్యవరం జంక్షన్‌కు సమీపంలో దారుణం చోటుచేసుకుంది. జాతీయ రహదారి కల్వర్టు కింద ఓ మహిళను దుండగులు హత్య చేశారు. శరీర భాగాలను వేరుచేసి దుప్పట్లో చుట్టి పడేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. దుప్పట్లో రెండు కాళ్లు, చెయ్యి ఉన్నట్లు వెల్లడించారు. హంతకులు మృతదేహం ఆచూకీ దొరక్కుండా శరీర భాగాలను వేరు చేసినట్లు తెలుస్తోంది. జాతీయ రహదారిపై వెళ్లే ఏదో ఒక వాహనం నుంచి మహిళ శరీర భాగాలను ఇక్కడ విసిరేసి ఉంటారని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందన్న అంశంపై పోలీసు దర్యాప్తును ముమ్మరం చేశారు. సోమవారం రాత్రి హత్య జరిగినట్లు భావిస్తున్నారు. వైద్య సిబ్బంది, క్లూస్ టీం రంగంలోకి దిగి మృతదేహాన్ని పరిశీలించాయి. మహిళ మృతిపై హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం : ఇన్‌ఛార్జి ఎస్‌పి వకుల్ జిందాల్

ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిసి పుటేజీలు, స్థానికుల సమాచారాన్ని విశ్లేషిస్తున్నామని వెల్లడించారు. ఘటనకు సంబంధించిన ఏ విధమైన సమాచారం ఉన్నా 9440796088 నెంబర్‌కు తెలియజేయాలని కోరారు.

కౌలురైతులకు ప్రయోజనాలు అందాలి

- ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కింద భూ యజమానులకు దక్కే ప్రయోజనాలు కౌలు రైతులకు అందాలని టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగంగా రైతులకు సరికొత్త గుర్తింపు కార్డుల అంశాన్ని లేవనెత్తారు. అగ్రి స్టాక్, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భూ యజమానులకు దక్కే ప్రయోజనాలన్నీ కౌలు రైతులకూ అందించాలన్నారు. కౌలు రైతులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. ఎపిలో మిర్చి, వరి, పత్తి వంటి పంటలను సాగు చేస్తూ 65-70 శాతానికి పైగా కౌలు రైతులు ఉన్నారని, తను కూడా కౌలు రైతుల కోసం ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టినట్లు ఆయన గుర్తు చేశారు.

మహాసభలో మాట్లాడుతున్న అశోక్ ధావలే

ఉత్తేజపూరిత వాతావరణంలో ఎఐసి 20వ మహాసభ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బ్రిటన్, ఐర్లాండ్‌లో సిపిఎం విభాగం అయిన అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ కమ్యూనిస్టుల (ఎఐసి) 20వ మహాసభ ఉత్తేజపూరిత వాతావరణంలో జరిగింది. రెండు రోజులపాటు లండన్‌లోని సౌతాల్‌లో (సీతారాం ఏచూరి నగర్)లో జరిగిన ఈ మహాసభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే పాల్గొన్నారు. ఇంగ్లాండ్, వేల్స్, స్కాట్లాండ్, ఐర్లాండ్ నుండి 110 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 15 మంది మహిళలు ఉన్నారు. 67 శాతం ప్రతినిధులు 50 సంవత్సరాల కంటే తక్కువ వయసు గలవారున్నారు. పార్టీ జెండాను 93 ఏళ్ల వయసు గల ప్రముఖ నాయకుడు అజిత్ సింగ్ దోసాంజ్ ఆవిష్కరించారు. సంతాప తీర్మానం, అమరవీరులకు పుష్పగుచ్ఛాలతో నివాళు లర్పించారు. ఈ మహాసభను పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే ప్రారంభించారు. ప్రపంచంలో, భారతదేశంలో, బ్రిటన్‌లో రాజకీయ సవాళ్లను ఎత్తిచూపారు. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదం, జియోనిజం ప్రమాదాలను, భారతదేశంలో, బ్రిటన్‌లో ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేట్ హిందూత్వ ప్రమాదాలను ఆయన వివరించారు. అన్ని లౌకిక శక్తుల ఐక్యతను తిరిగి పెంపొందించాలని, అదే సమయంలో సిపిఎం స్వతంత్ర బలం, వామపక్ష శక్తుల బలోపేతంపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎఐసి కార్యదర్శి హర్సేవ్ బెయిన్స్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ప్రతి శాఖ నుండి ఒకరు చొప్పున 20 మంది ప్రతినిధులు తమ అనుభవాలు, విమర్శలు, సూచనలతో నివేదికపై చర్చలో పాల్గొన్నారు. అనంతరం నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్మికుల హక్కులపై, క్యూబా, పాలస్తీనాపై మూడు తీర్మానాలు ఆమోదించారు. ఈ మహాసభ 19 మంది సభ్యుల కార్యనిర్వాహక కమిటీ (ఇసి)ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మధురైలో జరిగిన పార్టీ 24వ మహాసభకు ఇద్దరు ప్రతినిధులు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా మూడు సార్లు పూర్తి చేసిన హర్సేవ్ బెయిన్స్ రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో ఎఐసి నూతన కార్యదర్శిగా జనేష్ నాయర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ముగింపు ప్రసంగంలో అశోక్ ధావలే తక్షణం చేయాల్సిన నిర్మాణ పనులను సూచించారు. మహాసభ ఐక్యత, ఉత్సాహంతో ముగిసింది.

డిఎస్‌సి మరింత జాప్యం!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నాయి. అదే విధంగా కమిషన్ నియామకం, కేవలం వంద రోజుల్లోనే నివేదిక కోరడం వంటి పలు అంశాలపైనా వివిధ వర్గాల నుంచి అభ్యంతరాలు ఉండటంతో ఈ అంశం ఇప్పటికిప్పుడు తేలే పరిస్థితి లేదు. వీరు న్యాయపరంగా ముందుకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు. ఇదే జరిగితే మరిన్ని చిక్కులు ఎదురుకావచ్చు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్ల పేరుతో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఇప్పటికీ కొలిక్కి రాలేదు. ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే ఇప్పట్లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరిగే అవకాశం కనిపించడం లేదు. ఇటీవల శాసన మండలిలో మంత్రి నారా లోకేష్ ఈ ఏడాదిగానే డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చి, ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియ కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ హామీ కూడా తొలి సంతకం మాదిరిగానే అభాసుపాలయ్యే అవకాశం లేకపోలేదు.

ఇదేం పోలిక !

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఇవ్వని నేపథ్యంలో పార్లమెంట్ ఎదుట మీడియాతో రాహుల్ గాంధీ మాట్లాడారు. జనవరి 29న ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించాలని ప్రధాని మోడీకి సూచించారు. ఈ అంశాన్ని సభలో కూడా మాట్లాడాలనుకుంటున్నానని అన్నారు. ప్రధాని ప్రకటనకు మద్దతు ఇవ్వాలనుకున్నానని, కుంభమేళా మన సంప్రదాయం, చరిత్ర, సంస్కృతి అని అన్నారు. కుంభమేళాకు వెళ్లిన యువతకు ప్రధాని ఉపాధి చూపాలని, వారికి ఉపాధి అవసరమని అన్నారు. ఉపాధి అంశంపై కూడా ప్రధాని ప్రకటన చేయాల్సి వుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నిర్మాణం ప్రకారం ప్రతిపక్ష నేతకు మాట్లాడేందుకు అనుమతించాల్సి ఉన్నా, అనుమతి ఇవ్వబడదని, ఇది నవ భారతదేశమని మీడియా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ అంశంపై వయనాడ్ కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ ప్రతిపక్షాలు అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు ఎటువంటి అడ్డంకులు ఉండకూడదని చెప్పారు.

డీలిమిటేషన్‌తో మోడీ సర్కారు మరో కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఈ ఏడాది డిసెంబరు 24, 25 తేదీల్లో విజయవాడ కేంద్రంగా జాతీయ సెమినార్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి జాతీయ స్థాయి నేతలు, వివిధ కమ్యూనిస్టు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. డిసెంబరు 26వ తేదీన తెలంగాణలోని ఖమ్మంలో శత వార్షికోత్సవ ముగింపు సభ జరుగుతుందన్నారు. 9 నెలల తరువాత అంతరిక్షం నుంచి సునీతా విలియమ్స్ స్వదేశానికి తిరిగి రావడం శుభ పరిణామమని తెలిపారు. శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ పాల్గొన్నారు.

అమ్మేసే నిర్ణయంలో మార్పు లేదు

- 'ఉక్కు' ప్రైవేటీకరణ ఆగిందా? అన్న పబ్లిక్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదుపై కేంద్రం తాజా సమాధానం
- టిడిపి కూటమి మోసానికి మరో సాక్ష్యం
- ఆందోళనలో కార్మికులు, నిర్వాసితులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఉక్కును నూటికి నూరు శాతం అమ్మేయాలనుకున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో మార్పేమీ లేదన్నది మరోసారి స్పష్టమైంది. 'రూ.11440 కోట్లు ఇచ్చాం. ఉక్కును నిలబెట్టాం. ప్రైవేటీకరణ లేదా అమ్మేస్తున్నాం' అంటూ ఎవరైనా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదు' అంలూ విశాఖకు చెందిన బిజెపి నేతలు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, ఎంఎల్‌ఎ విష్ణుకుమార్ రాజు సహా కూటమిలోని టిడిపి, జనసేన నేతలు కొద్దిరోజుల క్రితం వరకూ ఊదరగొట్టి రాష్ట్ర ప్రజలను, ఉక్కు కార్మికులను మోసం చేశారనేది మరోసారి రుజువైంది. పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా కార్మిక నాయకుడు పాడి త్రినాధరావు 'నాలుగేళ్ల క్రితం కేంద్ర కేబినెట్ కమిటీ ఆన్ ఎకనమిక్ ఎఫైర్స్ (సిసిఇఎ) వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తామని స్టీల్‌ప్లాంట్‌పై నిర్ణయం చేసిందని, తాజా పరిస్థితి ఏమిటని' వివరణ కోరారు. 'అప్పటి నిర్ణయంలో ఏ మార్పూ ఇంతవరకూ జరగలేదు' అని కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అజయ్ నాగ్‌పాల్ నుంచి సమాధానం వచ్చింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉండే డిపార్టుమెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్

మేనేజిమెంట్ (దీపం) నుంచి పైవిధంగా సమాధానం రావడంపై ఉక్కు కార్మికుల్లో ఆందోళన నెలకొంది.

ఉక్కుపై టిడిపి కూటమి మోసం

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి, సహాయ మంత్రి ఇద్దరూ కొద్ది రోజుల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించారు. పలు దఫాలుగా కార్మికులు, ఉద్యోగులు, అధికారులతో చర్చలు జరిపారు. 'ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు' అంటూ కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి చెప్పుకొచ్చారు. కార్మిక సంఘాలు పోరాటాన్ని విరమించాలని ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాసవర్మ ఉచిత సలహా ఇచ్చారు. అన్నీ సర్దుకుంటాయని, ఓపిక పట్టాలని మభ్యపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా టిడిపి కూటమి నేతలంతా రూ.11440 కోట్లు ప్యాకేజీ ప్లాంట్‌కు రావడం 'కూటమి సాధించిన గొప్ప విజయమంటూ ప్రకటనలు గుప్పించి రాష్ట్రమంతటా విజయోత్సవాలు జరిపారు. ఇది ఎంత మోసమన్నది తాజాగా అర్థం చేసుకుని కార్మికులు మండిపడుతున్నారు. బ్యాంకులకు స్టీల్‌ప్లాంట్ పడిన అప్పులను తీర్చడానికి, పన్నులు కట్టడానికి తప్ప ఈ ప్యాకేజీ వాడకూడదన్న కేంద్రం షరతులను ఇప్పుడిప్పుడే కార్మికులు అర్థం చేసుకుంటున్నారు.



F.No.11/02/2021- DIPAM-V
Government of India
Ministry of Finance
Department of Investment and Public Asset Management
(DIPAM)
***

Block No.11/14, CGO Complex,
Lodhi Road, New Delhi-110003
Dated the 18th March, 2025

To,
Shri Padi Thrinadha RAo,
38-37-84,
Manikya Bhaskar Gardens Marripalem,
Visakhapatnam, AP.

Subject: Public Grievance relating to the decision of CCEA for disinvestment of Rashtriya Ispat Nigam Limited (RINL)- reg.

Sir,

I am directed to refer to your Grievances registration numbers DOEAF/E/2025/0000175 and DARPG/E/2025/0003322 dated 25.02.2025 and 02.03.2025 respectively on the subject mentioned above and to say that there is no change, as on date, in the decision of Cabinet Committee on Economic Affairs (CCEA).

2. In view of position explained above, I hope your concerns are addressed.

Yours faithfully
(Ajay Nagpal)
Under Secretary to the Govt. of India

అప్పటి నిర్ణయంలో ఏ మార్పూ ఇంతవరకూ జరగలేదని కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అజయ్ నాగ్‌పాల్ నుంచి సమాధానం

విశాఖ ఉక్కును అమ్మేయడానికి సన్నాహాలు తెరవెనక సాగిపోతున్నాయని వారంతా భయపడుతున్నారు. మరోవైపు కాంట్రాక్టు కార్మికులను తొలగించే కుట్రలను ఉక్కు యాజమాన్యం ఆపడం లేదు. జీతాల చెల్లింపులూ అరకొరగానే సాగుతున్నాయి. రాష్ట్రంలోని టిడిపి కూటమి నేతలెవరూ ప్లాంట్‌ను పట్టించుకున్న పరిస్థితి కనిపించడం లేదు. టిడిపి విశాఖ ఎంపి భరత్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎంఎల్‌ఎ పల్లా శ్రీనివాసరావు పూర్తిగా ఉక్కు వైపు కన్నెత్తి చూడకుండా ముఖం చాటేశారన్న విమర్శలు కార్మికుల నుంచి వినిపిస్తున్నాయి.

వినువీధి వీడి..

- సునీతా, విల్మోర్‌లను తీసుకుని ఫ్లోరిడా తీరంలో దిగనున్న డ్రాగన్ కేప్సూల్
- భారత్‌కు రావాలంటూ సునీతాకు మోడీ ఆహ్వానం

న్యూఢిల్లీ : దాదాపు తొమ్మిది నెలలుగా అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బారీ విల్మోర్ మంగళవారం ఉదయం అంతరిక్షం నుండి భూమికి స్పేస్ ఎక్స్‌కి చెందిన డ్రాగన్ కేప్సూల్‌లో బయలుదేరారు. వాతావరణం అంతా అనుకూలిస్తే భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 3.27గంటల సమయంలో వారు నేలపై అడుగిడతారని భావిస్తున్నారు. ఫ్లోరిడా తీర ప్రాంతంలో ఈ నౌక దిగవచ్చని భావిస్తున్నట్లు నాసా పేర్కొంది. ఐఎస్ఎస్‌నుండి డ్రాగన్ విడివడే ప్రక్రియను నాసా ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ మొత్తం ప్రయాణ గమనాన్ని నాసా శాస్త్రవేత్తలు అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. కేవలం వారం రోజుల పర్యటన కోసం వెళ్ళిన వారిని వెనక్కి తీసుకురావాల్సిన స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో వారు నిరవధికంగా అక్కడే వుండిపోవాల్సి వచ్చింది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో వున్నందున వారికి భూమికి వచ్చిన వెంటనే వైద్య పరీక్షలు, ఫిజికల్ ఎక్సర్‌సైజ్‌లు వంటివి చేపడతారు. మళ్లీ గురుత్వాకర్షణ బలానికి వారి శరీరం సర్దుకుపోయేలా, ఆరోగ్యవంతంగా వుండేలా చర్యలు తీసుకుంటారు. తిరిగి వస్తున్న అంతరిక్ష నౌకలో సునీత, విల్మోర్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు గొర్బునొవ్, హేగ్ కూడా వున్నారు. వీరు ఐఎస్ఎస్‌లో ఆరు మాసాల పాటు గడిపి తిరిగి వస్తున్నారు.

భారత్‌కు రండి

సునీతా విలియమ్స్ భువికి తిరిగివస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆమెను ఒకసారి భారత్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ మేరకు ఈ నెల ఒకటవ తేదీన సునీతకు రాసిన లేఖను నాసా మాజీ వ్యోమగామి మైక్ మాసిమినో ద్వారా పంపారు. ఆమె వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ తమ మనసులకు దగ్గరగానే ఉన్నారని మోడీ వ్యాఖ్యానించారు. ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, భూమికి విజయవంతంగా చేరుకోవాలని భారతీయులందరూ ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. మోడీ లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు.

అమెరికా మాత్రమే అని కాదు

- తులసీగబ్బర్డ్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్-అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై దృష్టిసారించారని అన్నారు. ఈ సమావేశాన్ని ఇద్దరు పాతస్నేహితుల పున:కలయికగా అభివర్ణించారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ పాలసీ మాదిరిగానే, ప్రధాని మోడీ ఇండియా ఫస్ట్ అనే పాలసీకి కట్టుబడి ఉన్నారని అన్నారు. అమెరికా ఫస్ట్ అంటే అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని తులసి గబ్బర్డ్ అన్నారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం, స్నేహం పెరుగుతూనే ఉంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. శాంతి భద్రతల స్థిరత్వాన్ని ట్రంప్ కట్టుబడి ఉన్నారని అన్నారు.

ఓటరు ఐడితో ఆధార్ అనుసంధానం

- సిఇసి గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ : ఓటరు కార్డుతో ఆధార్‌ను అనుసంధానించాలని కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) నిర్ణయించింది. దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలపై చర్చించబోతోంది. న్యూఢిల్లీలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి సిఇసి ఉన్నతాధికారులు, కేంద్ర హోం శాఖ అధికారులు హాజరయ్యారు. ఓటరు ఐడితో ఆధార్ అనుసంధానంపై సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. దీనిపై సాంకేతిక నిపుణులతో సంప్రదింపులు ప్రారంభిస్తామని సిఇసి తెలిపింది. 1950వ సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఆర్టికల్ 326, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి ఓటరు గుర్తింపు కార్డులను ఆధార్‌తో అనుసంధానించే ప్రక్రియను ప్రారంభిస్తున్నామని చెప్పింది.

కేరళలో ఆశాలకు అధిక ప్రాధాన్యత : మనోజ్ ఝా

- కాంగ్రెస్ కేరళ నేతలు బిజెపికి వ్యతిరేకంగా నిరసన తెలపగలరా? : జాన్ బ్రిట్టాస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేరళలో ఆశాలకు అక్కడి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని బీహార్‌కు చెందిన ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా అన్నారు. రాజ్యసభలో జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనికి అనుబంధంగా సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ మరికొన్ని అంశాలను లేవనెత్తారు. కేరళ ఆశా వర్కర్లకు అక్కడి ప్రభుత్వం ఎక్కువ గౌరవ వేతనం చెల్లిస్తోందని మనోజ్ కుమార్ ఝా చేసిన ప్రకటన వాస్తవం కాదా? ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాస్తవాలను వక్రీకరించడానికి కాంగ్రెస్, బిజెపి చేతులు కలపడం లేదా? "కాంగ్రెస్ ఢిల్లీకి వచ్చి బిజెపికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయగలదా?" అనే ప్రశ్నలను జాన్ బ్రిట్టాస్ లేవనెత్తారు.

కేంద్ర ప్రభుత్వం రూ.15.69 లక్షల కోట్లు రుణం

2025-2026 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.15.69 లక్షల కోట్లు రుణం తీసుకుంటుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందులో 73.6 శాతం మార్కెట్ నుంచి అప్పుగా తీసుకుంటుందని, ప్రభుత్వ సెక్యూరిటీలు, ట్రెజరీ బిల్లుల ద్వారా రుణాలు తీసుకుంటున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఎంపి వి. శివదాసన్‌కు ఇచ్చిన సమాధానంలో తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు వనరులను సేకరించే మార్గాలను అడ్డుకోవడానికి అన్ని రకాల ఉపాయాలను ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం, ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తోందని, ఆరోగ్యం, విద్య వంటి రంగాలలో రాష్ట్రాలు భారీగా పెట్టుబడులు పెట్టకుండా నిరోధించే వైఖరిని కేంద్ర ప్రభుత్వం సరిదిద్దుకోవాలని వి. శివదాసన్ డిమాండ్ చేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న సార్వత్రిక సమ్మె

- కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్‌డిఎ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను తీవ్రతరం చేయడాన్ని నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం నాడిక్కడ ప్యారే లాల్ భవన్‌లో కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు, అసోసియేషన్ల ఉమ్మడి వేదిక నేషనల్ కన్వెన్షన్ జరిగింది. లేబర్ కోడ్‌లను రద్దుతో పాటు 17 పాయింట్ల డిమాండ్ల చార్టర్‌పై సమ్మె నిర్వహించను న్నట్లు స్పష్టం చేసింది. లేబర్ కోడ్ అమలుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు, ఆ తరువాత రోజు దేశవ్యాప్తంగా ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. నయా ఉదారవాద వినాశకరమైన విధానాలకు ప్రత్యామ్నాయాన్ని కూడా కార్మికుల జాతీయ సమావేశం ప్రకటించింది. మతం, ప్రాంతం, కులం, సంస్కృతి, భాష మొదలైన వాటి ఆధారంగా కార్మికులను విభజించడానికి ఎన్‌డిఎ ప్రభుత్వం చేస్తున్న దారుణమైన ప్రయత్నాలను తిప్పికొట్టే ఐక్యతా స్వరాన్ని వినిపించింది. ఈ సమావేశంలో తపన్ సేన్ (సిఐటియు), అశోక్ సింగ్ (ఐఎన్‌టియుసి), అమర్‌జీత్ కౌర్ (ఎఐటియుసి), హర్భజన్ సింగ్ (హెచ్ఎంఎస్), హరీష్ త్యాగి (ఎఐయుటియుసి), కె ఇందు ప్రకాష్ మీనన్ (టియుసిసి), లతా బెన్ (ఎస్ఇడబ్ల్యుఎ), రాజీవ్ దిమ్రీ (ఎఐసిసిటియు), జవహర్ ప్రసాద్ (ఎల్‌పిఎఫ్), అశోక్ ఘోష్ (యుటియుసి) ప్రసంగించారు. నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజా సేవల ప్రైవేటీకరణను ఆపాలని అన్నారు. ఏప్రిల్ నాటికి జిల్లా, రాష్ట్ర సదస్సులను పూర్తి చేయడంతో పాటు, పాదయాత్రలు, వాహన ర్యాలీలు వంటి బహుముఖ ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ సమావేశానికి కె హేమలత (సిఐటియు), ఒఎస్ తోమర్ (ఐఎన్‌టియుసి), మోహన్ శర్మ (ఎఐటియుసి), జెఆర్ భోంస్లే (హెచ్ఎంఎస్), విజయ్ పాల్ సింగ్ (ఎఐయుటియుసి), జి శివశంకర్ (టియుసిసి), ఆశా బెన్ (ఎస్ఇడబ్ల్యుఎ), సంతోష్ రాయ్ (ఎఐసిసిటియు), ఆర్‌కె మౌర్య (ఎల్‌పిఎఫ్), శత్రుజిత్ సింగ్ (యుటియుసి) వంటి వారు అధ్యక్షత వహించారు. సిఐటియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, తెలంగాణ నేతలు పాలడుగు భాస్కర్, భూపాల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేట్, అసంఘటిత రంగాల సంఘాలు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకాలు, బీడీ, నిర్మాణ రంగ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం మోగిన డప్పులు!

(మొదటి పేజీ తరువాయి)

పింఛను వయో పరిమితిని 45 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. రాజకీయ కారణాలతోగానీ, సర్వేల పేరుతో గానీ డప్పుకళాకారుల పింఛన్లు తొలగించడాన్ని అంగీకరించబోమన్నారు. పింఛను పొందుతున్న డప్పు కళాకారులను ధ్రువీకరణ పత్రాలు చూపాలని అడగడం మానుకోవాలని అన్నారు. డప్పు కళాకారుల సమస్యల పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ డప్పు కళాకారుల ధర్నాకు సంఘీభావం తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు, ఎపిడికెఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.కుటుంబరావు, నాయకులు కె.రంగమ్మ, రమణ ధర్నాలో పాల్గొన్నారు.

సిఐ దురుసు ప్రవర్తన

విజయవాడ సత్యన్నారాయణపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణ అత్యుత్సాహం, దురుసు ప్రవర్తన ధర్నా చౌక్ వద్ద ఉద్రిక్తతకు దారితీసింది. అన్నక్యాంటిన్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ధర్నా ముగించుకుని డప్పులు మోగించుకుంటూ శాంతియుతంగా అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన భోజనానికి వెళుతున్నారు. వారిని ఔట్ పోస్టు వద్ద



కెవిపిఎస్ నాయకులు ఆండ్ర మాల్యాద్రిని అరెస్టు చేస్తున్న పోలీసులు

పోలీసులు అడ్డుకున్నారు. ధర్నా ముగించుకుని వెళ్లిపోతున్నామని కళాకారులు చెబుతున్నా వినిపించుకోలేదు. ఈ సందర్భంగా సిఐ సంఘ నేతలను దుర్భాషలాడారు. తాము భోజనానికివ మాత్రమే వెళు తున్నామని, ఎటువంటి కార్యక్రమమూ లేదని చెప్పినా ఆయన వినలేదు, నోటికొచ్చినట్లు దూషించారు. దీంతో పరస్పర వాగ్వివాదం జరిగింది. రెచ్చిపోయిన సిఐ నాయకులను ఈడ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కళాకారులు ప్రతిఘటించారు. ఎపిడికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, కెవిపిఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు జి. వెంకటేష్ తదితరులను ఈడ్చుకుంటూ తీసుకెళ్లి పోలీస్ వ్యాన్‌లో వేసి, అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన నేతలు స్టేషన్‌లో నిరసనకు దిగారు, అరెస్టు వార్త తెలుసుకుని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, పార్టీ నాయకులు రమణారావు, దుర్గారావు, కె.శ్రీనివాస్ స్టేషన్ వద్దకు వెళ్లారు. నిరసన తీవ్రమవుతుండటంతో పోలీసులు అరెస్టు చేసిన వారిని వదిలిపెట్టారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఖండన

కెవిపిఎస్, డప్పు కళాకారుల సంఘం నేతలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం, దుర్భాషలాడుతూ అరెస్టు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఖండించారు. భోజనానికి వెళుతున్నామని కళాకారులు చెప్పినా వినకుండా అక్రమంగా అరెస్టుచేయడం, దురుసుగా ప్రవర్తించడం సరికాదని తెలిపారు. ప్రభుత్వం, పోలీసుల తీరు గర్హనీయమని తెలిపారు. అరెస్టులను పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ వేరొక ప్రకటనలో ఖండించారు. డప్పు కళాకారులపై దౌర్జన్యం చేయడం కళారంగానికి అవమానమని తెలిపారు. అరెస్టయిన నాయకులను కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాసు పరామర్శించారు.

తాడి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలి

- సిఎంకు వి. శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ పరిశ్రమలకు ఆనుకుని ఉన్న కాలుష్య బాధిత తాడి గ్రామ ప్రజలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇళ్లు, భూములకు పరిహారం, మేజర్లకు ప్యాకేజీ, సురక్షిత ప్రాంతానికి తరలించి పునరావాసం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి లేఖ రాశారు. 2006లో 2400 ఎకరాల విస్తీర్ణంలో జెఎన్‌పిసి ఏర్పాటు చేశారని, ప్రస్తుతం 99 ఔషధ పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. డెవలపరైన రాంకీ పర్యావరణ ప్రమాణాలు పాటించకపోవడం, గ్రీన్‌బెల్టుకు కేటాయించిన స్థలం కూడా విక్రయించడం, వ్యర్థాలు శుద్ధి చేయకుండా విడిచిపెట్టడంతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయని తెలిపారు. వాయు కాలుష్యంతో తీవ్రమైన చర్మవ్యాధి, శ్వాసకోశ, గుండెజబ్బులు, కీళ్లనొప్పులు, కిడ్నీ, గర్భస్రావ, నిద్రలేమి సమస్యలతో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకూ బాధపడుతున్నారని పేర్కొన్నారు. మానవత్వంతో ఆలోచించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సిపిఎం నిర్వహిస్తున్న ప్రజాచైతన్యయాత్రలో భాగంగా ఈనెల 11న తాడి గ్రామం వెళ్లినప్పుడు ప్రతి ఇంట్లో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలను గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికి నాలుగు ప్రభుత్వాలు మారి, 18 సంతవ్సరాలు గడిచినా తాడి గ్రామాన్ని తరలించలేదని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఉపాధి కల్పించలేదని, ఎన్‌జిటి జోక్యం చేసుకుంటేగానీ తాగునీటి సదుపాయం కల్పించలేదని తెలిపారు. ఈ నీరు కూడా సురక్షితంగా లేదని, భూములు త్యాగం చేసిన రైతులకు, స్థానికులకు ఫార్మా కంపెనీల్లో ఉపాధి కల్పించడం లేదని పేర్కొన్నారు. దీంతో వాయు కాలుష్యం వాసన భరించలేక సాయంత్రం నుండి తెల్లవారి వరకూ తలుపులు వేసుకుని బయటకు రాలేక ఇళ్లలో ఉంటున్నారని పేర్కొన్నారు. సమీప పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ పిల్లలు, వృద్ధులతో ఇళ్లువదిలి ప్రాణాలు కాపాడుకోవడానికి భయంతో పరుగులు పెడుతున్నారని లేఖలో వివరించారు. 2019 ఫిబ్రవరి 6న టిడిపి ప్రభుత్వం ఆయా గ్రామాల ప్రజలను పెదముషిడివాడ తరలింపునకు రూ.57.63 కోట్లు విడుదల చేస్తూ జిఓ 29 జారీ చేసిందని, నిధులు విడుదల చేయలేదని తెలిపారు. పది రోజుల్లో తాడి గ్రామ తరలింపునకు అవసరమైన రూ.56 కోట్లు ఇస్తామని 2022 ఏప్రిల్ 28న సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో జగన్మోహన్‌రెడ్డి హామీనిచ్చారని వివరించారు. 2024 ఎన్నికల్లో తాడి గ్రామస్తులను కలవనని వాగ్దానం చేశారని తెలిపారు. సమస్య పరిష్కారం చేయకపోవడంతో 2024 ఎన్నికల్లో తాడి గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరిస్తామని చెప్పడంతో ప్రస్తుత జనసేన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, అనకాపల్లి ఎంపి సిఎం.రమేష్ తాడి గ్రామస్తులను ఒప్పించి ఎన్నికలయిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. నేటికీ ఆ వాగ్దానం చేసిన ఎమ్మెల్యే ఎంపి కనీసం తాడి గ్రామాన్ని సందర్శించకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వివరించారు. తాడి గ్రామాన్ని ఎస్ఇజెడ్, ఫార్మా కంపెనీల నిర్వాసిత గ్రామాల్లో పర్యటించి వారికి మనోధైర్యం కల్పించాలని సిఎంను కోరారు. వారి సమస్యను చట్టప్రకారం పరిష్కరించాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

ఖనిజ సంపద దోపిడీకే 'ఆపరేషన్ కగార్'

- ప్రొఫెసర్ హరగోపాల్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశంలోని అటవీ ఖనిజ సంపద దోపిడీకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' పేరిట 2026 మార్చి నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామనే నినాదాన్ని ఎత్తుకుని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనాన్ని తరిమేసే కుట్రలకు పాల్పడుతోందని సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ విమర్శించారు. 'ఆపరేషన్ కగార్' అనే అంశంపై విశాఖలోని పౌర గ్రంథాలయంలో సిపిఐ ఆధ్వర్యాన మంగళవారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఖనిజాల విధ్వంసం, పర్యావరణ నాశనాన్ని 'కగార్' కోరుతోందన్నారు. కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపిది ప్రస్తుతం నయా ఫాసిస్ట్ విధానమని, ఇది తీవ్రరూపం దాల్చితే ఫాసిస్ట్ చర్యలు పెరుగుతాయన్న సిపిఎం అంచనా, ఆందోళన సరైనదేనని అన్నారు. దాదాపు 200 ఏళ్లుగా ఆదివాసీలు దేశంలో తమ అటవీ హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన అభివృద్ధి నమూనా 'ఆపరేషన్ కగార్' పేర నడుస్తోందని తెలిపారు. కగార్‌పై ప్రజాస్వామ్య వాదులు పోరాడాలని, లేదంటే బిజెపి తన ఫాసిస్టు స్వభావంతో దేశంపై దాడి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు విఎస్.కృష్ణ, ఆదివాసీ హక్కుల నేత రామారావు దొర, పర్యావరణవేత్త గంజివరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

వైద్య బీమాలోకి ఎల్ఐసి

(మొదటి పేజీ తరువాయి)

వైద్య బీమా సంస్థలో వాటా కొనుగోలు ఉంటుందన్నారు.

ప్రస్తుతం జీవిత బీమా సంస్థలు పాలసీ తీసుకున్న వ్యక్తులు ఏదైనా కారణంతో ఆసుపత్రిలో చేరితే ఎటుంటి ఆరోగ్య బీమా కవరేజ్‌లను అందించడం లేదు. ఇటీవల మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఎల్ఐసి వాటాలను కొనుగోలు చేస్తోన్నట్లు రిపోర్టులు వచ్చాయి. బీమా రంగంలోకి ప్రవేశించడం ద్వారా తన ఉనికిని మరింత విస్తరించుకోవాలని ఎల్ఐసి లక్ష్యంగా పెట్టుకుంది. పూర్తి స్పష్టత కోసం రెండు వారాలు ఆగాలి. మోహంతి ప్రకటనతో మంగళవారం బిఎస్ఇలో ఎల్ఐసి షేర్ విలువ 1.70 శాతం పెరిగి రూ.757.65 వద్ద ముగిసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్ఐసి నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లకు చేరాయి. ముఖ్యంగా ఉద్యోగుల వ్యయాలు తగ్గడంతో ప్రధానంగా నిర్వహణ వ్యయాలు తగ్గి సంస్థ మెరుగైన లాభాలకు దోహదం చేశాయి.

విద్యుత్ ఒప్పందాలను పునఃసమీక్షించాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

ప్లాంట్‌ను, ఈ ప్లాంట్‌లోని విద్యుత్ ప్యానెళ్లను పరిశీలించారు. ఈ సోలార్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్, రైతుల భూముల వివరాలు, ఉత్పత్తి అయిన విద్యుత్‌కు ప్రభుత్వ కొనుగోలు, అమ్మకం, అగ్రిమెంట్ల గురించి ఎపి జెన్‌కో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనంతపురంలోని గణేనాయక్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వి.శ్రీనివాసరావు మాట్లాడారు. రెన్యూవబుల్ ఎనర్జీ పేరుతో వేలాది ఎకరాల భూములను ప్రయివేటు సంస్థలకు ప్రభుత్వం కట్టబెడుతోందన్నారు. ఇందులో రైతుకు భద్రత కల్పించే చర్యలేవీ ఉండడం లేదని తెలిపారు. లీజుకు తీసుకున్న భూములను ఆ సంస్థలు బ్యాంకుల్లో తనఖా పెట్టి, రుణం తిరిగి చెల్లించకపోతే నష్టాన్ని రైతులు భరించే విధంగా ఒప్పందాలు ఉన్నాయని వివరించారు. కౌలు కార్డును 11 మాసాలకు మాత్రమే ఇస్తూ భూ యజమానికి భద్రతనిస్తున్న ప్రభుత్వం... విద్యుదుత్పత్తి కంపెనీలకు మాత్రం ఏకంగా 25 సంవత్సరాలు భూములను లీజుకు ఇవ్వడం తగదన్నారు. ఎకరం భూమికి నెలకు ఐదారు లక్షల రూపాయలు సంపాదించుకునే కంపెనీలు రైతుకు మాత్రం ఏడాదికి రూ.30 వేలు పరిహారం లీజు ఇస్తామనడం సరైంది కాదని తెలిపారు. నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెకీతో అధిక ధరకు ఒప్పందం చేసుకుని అవినీతికి పాల్పడిన అదాని వ్యవహారంపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉండగా కోర్టులో కేసు వేసిన ఆయన ఇప్పుడు దీనిపై మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. దీనిపై చర్యలు తీసుకుంటారా? లేదా? అనేది ప్రజలకు చెప్పాలని నిలదీశారు. విద్యుత్ ఒప్పందాలను పున:సమీక్షించాలని కోరుతూ ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని సిపిఎం నిర్ణయించిందని తెలిపారు.

అదానీ సిమెంటు పరిశ్రమ కాలుష్యంపై చర్యలు తీసుకోండి

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం తలారి చెరువు వద్ద ఉన్న పెన్నా సిమెంటు పరిశ్రమను అదాని టేకోవర్ చేసిన తర్వాత కాలుష్యం పెరిగిందని స్థానికులతోపాటు ఎపి జెన్‌కో అధికారులు చెబుతున్నారని వి.శ్రీనివాసరావు తెలిపారు. సిమెంటు పరిశ్రమ నుంచి వస్తోన్న దుమ్ము పక్కన ఉన్న ఎపి జెన్‌కో సోలార్ పవర్‌లోని ప్యానెళ్లపై పడుతోందన్నారు. దీంతో, విద్యుదుత్పత్తి సామర్థ్యం నాలుగైదు శాతం తగ్గుతోందని తెలిపారు. పక్కనున్న గ్రామాల్లోనూ కాలుష్యం పెరిగిందన్నారు. పర్యావరణ శాఖ, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి అదాని పరిశ్రమ నుంచి వస్తోన్న కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేపటి పౌరులు

రారండోయ్.. రారండోయ్
బాలల్లారా రారండోయ్
బడికి పోదాం రారండోయ్..

గణగణ గంటలు
మ్రోగాయి
కిలకిల నవ్వుల
పువ్వులు చల్లుతు
బుడిబుడి అడుగుల
వేగం పెంచీ
బిరబిరా రారండోయ్..

ఆకాశాన
తళతళ మెరుపులు
చిటపట
చినుకుల
సవ్వడి చేసెను
పుస్తకంలో
పేపర్లన్నీ
పడవలు చేసి
ఆడుదాం
రారండోయ్..

అల్లరి మాని
బుద్ధిగ చదివీ
పాఠాలెన్నో నేర్చుకుందాం
రేపటి పౌరులం మనం
దేశం కోసం పాటుపడి
సువర్ణ భారతిని
సృష్టిద్దాం రారండోయ్..

– కాసర లక్ష్మీ సరోజా రెడ్డి,
జంగారెడ్డిగూడెం.

దారి చూపండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న కుక్క, పిల్లి స్నేహితులు. దారి తప్పిపోయిన ఆ రెండూ కలిసే దారి చూపరూ!



నేను గీసిన బొమ్మ

భార్గవి,
3వ తరగతి,
పెడన,
కృష్ణా జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గొర్రెల్లో

JEEVANA జీవన the family

గొర్రెలా తిరిగాను..

అడవిలో తప్పిపోయిన జింకపిల్లకి కొన్నాళ్లకైనా తన జాతి జాడ తెలుస్తుంది. పులి నోట పడకుండా తప్పించుకు తిరుగుతూనే తోటి జింకల ఆనవాళ్ల కోసం వెతుక్కుంటుంది. మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన 'కొండ గొర్రి' చుక్క కూడా అచ్చం ఆ జింక పిల్లలానే దారి తప్పిపోయాడు. అయితే జింక మాదిరి చుక్కకి 'తన' వాళ్లు దొరకలేదు. అతని చుట్టూ తనలాంటి మనుషులు ఉన్నారు కానీ వాళ్లకి 'చుక్క'కి సాయం చేసేంత పెద్ద మనసులు లేవు. దారి తప్పిపోయిన జింక మాదిరి కంగారుగా అటూఇటూ తిరుగుతున్న 'చుక్క'ని నక్కలాంటి ఓ పెద్ద మనిషి చూశాడు. తనతో మాటలు కలిపాడు. 'నీ వాళ్లని చేరుకునే దారి చెబుతా! నాతో రా!' అని మాయమాటలు చెప్పి తనతో తీసుకెళ్లాడు. అలా అమాయకంగా అతని వెంట వెళ్లిన చుక్క.. రెండు దశాబ్దాలకు పైగా పరాయి రాష్ట్రంలో దుర్భర జీవితం గడిపాడు. గొర్రెల్లో గొర్రెలా బతికాడు. అవి తాగిన నీళ్లు తాగాడు. వాటికి ఏర్పాటు చేసిన గుడిసెలో పడుకున్నాడు. అచ్చం గొర్రెలానే తలొంచుకుని వెళ్లే మనస్తత్వం ఉన్న 'చుక్క'.. 22 ఏళ్ల తరువాత ఇప్పుడు సొంతవాళ్లని కలిశాడు.

ఏడాదిలో మూడు నెలలు కొండభూమిని సాగు చేసుకుని, తిండిగింజలు పండించుకునే కుటుంబాలు వారివి. మిగతా కాలమంతా వలస పనులు చేసుకుని జీవిస్తారు. అడవిలో పుల్లలు ఏరడం, వెదురు కర్రలు సేకరించి, సంతలో అమ్మడం తప్ప మరే మార్గం లేని అమాయక గిరిజనులు. 'చుక్క' గురించి చెప్పాలంటే ఎవరితోనూ పెద్దగా మాట్లాడేవాడు కాదు. ఊళ్లో అందరూ 'అతనికి సరిగ్గా మాటలు రావు' అంటారు. అలాంటి 'చుక్క'కి సీతమ్మ భార్య. సాయమ్మ కూతురు. కోరాపుట్ జిల్లా బంధుగాం బ్లాక్ పెద వల్లాడ పంచాయతీ చిన వల్లాడ గ్రామానికి చెందిన 'చుక్క' పనుల కోసం నలుగురు వ్యక్తులతో 2003లో పాండిచ్చేరికి బయలుదేరాడు. ఒంటరిగా కనీసం ఊరు దాటడం కూడా చేతకాని చుక్క, వైజాగ్ స్టేషనులో టీ కోసం రైలు దిగాడు. అప్పుడే అతను ఎక్కిన రైలు బయల్దేరి వెళ్లిపోయింది. అంతా అయోమయం. ఏం చేయాలో తెలియక ఎదురుగా కనిపిస్తున్న మరో రైలు ఎక్కేశాడు.

అది మదురై వెళ్లే ట్రైన్. అందులో భయం భయంగా ఓ మూల కూర్చొన్నాడు. రైలంతా జనాలు ఉన్నారు. ఎవరూ చుక్కని పట్టించుకోవడం లేదు. 'అప్పుడే ఓ పెద్ద మనిషి నా దగ్గరకి వచ్చాడు. అప్పటికే ట్రైన్ బయల్దేరి చాలాసేపయ్యింది. 'ఎందుకు కంగారు పడుతున్నావు? ఎక్కడికి వెళ్లాలి?' అని అడిగాడు. నేను జరిగిందంతా చెప్పాను. ఏం భయంలేదు. నాతో రా! మీ వాళ్ల దగ్గరికి నేను పంపిస్తా' అన్నాడు. చాలా సంతోషమేసింది. అతనితో పాటు వెళ్లాను' అంటూ 20 ఏళ్ల క్రితం జరిగిన సంగతి కూడా కళ్లకు కట్టినట్లు 'చుక్క' చెప్పాడు.

అలా 'చుక్క' అతనితో పాటు మదురై చేరుకున్నాడు. ఆ పెద్దమనిషి 'చుక్క' పేరును అప్పారావుగా మార్చేశాడు. తన తోటలో గొర్రెల పని ఉంది కొన్నాళ్లు చేయమన్నాడు. 'ఎలాగూ డబ్బుల కోసమే కదా! బయల్దేరావు. ఆ పనేదో ఇక్కడ చేయ్. డబ్బులు తీసుకుని ఇంటికి వెళ్లు' అని నమ్మబలికాడు. యజమాని మాటలు అప్పారావు నమ్మాడు, గొర్రెలు కాయడం మొదలుపెట్టాడు. అయితే 'ఎన్నాళ్లు పనిచేసినా యజమాని ఒక్క రూపాయి జీతం ఇచ్చేవాడు కాదు. తిండి పెట్టేవాడు అంతే. గొర్రెలతో పాటు పడుకోమని చెప్పాడు. వాటికి పెట్టే నీళ్లనే తాగేవాడిని. డబ్బులు ఇస్తే మా ఊరు వెళ్తా అని ఎన్నో సార్లు అడిగా. అయినా నా మాట పట్టించుకునేవాడు కాదు. 'డబ్బులు నా దగ్గర భద్రంగా ఉన్నాయి. బ్యాంకులో దాస్తున్నాను' అని చెప్పేవాడు. ఎన్నాళ్లయ్యిందో తెలీకుండా బతికాను. భార్య, పిల్ల గుర్తొకొచ్చి వెక్కివెక్కి ఏడ్చేవాణ్ణి. రెప్ప వేసేవాడిని కాదు. నిద్ర పోయేవాడిని కాదు. ఏడ్చి ఏడ్చి గుండెలు అలిసిపోయేవి' అని చెబుతున్న అప్పారావు కళ్లు ఇప్పుడు కూడా వర్షించాయి.

మావ కోసం ఎంతో వెతికాం..

అప్పారావు కుటుంబం ప్రస్తుతం పార్వతీపురం మండలం డోకిశీల పంచాయతీ మునక్కాయ వలస గ్రామంలో నివసిస్తోంది. అప్పారావు తప్పిపోయే నాటికి కూతురు సాయమ్మని మేనల్లుడు చందూకి ఇచ్చి పెళ్లి చేశాడు. సాయమ్మకి కొడుకు పుట్టాడు. ఆ సంతోషంలో ఉండ గానే పని కోసం అప్పారావు ఊరు దాటాడు. 'మావ పాండిచ్చేరికి వెళ్లాడని మేమంతా అనుకున్నాం. అయితే వాళ్లు బయల్దేరిన మూడు రోజులకు మావతో పాటు వెళ్లినవాళ్లు తిరిగి వచ్చేశారు. మావ తప్పిపోయాడని, అతను లేకుండా ఊరు వస్తే ఏమనుకుంటారో అని భయమేసి స్టేషన్లో వెతికామని, ఎక్కడా జాడ తెలియక, పనికి వెళ్లలేక తిరిగి వచ్చేశామని వాళ్లు చెప్పారు. అప్పుడు మా అత్త కుప్పకూలిపోయింది. 'అసలే నోట్లో నాలుక లేని మనిషి.. ఎక్కడికి వెళ్లాడో.. ఏమై పోయాడో' అని నెత్తినెత్తి కొట్టుకుని ఏడ్చింది. అత్తను ఊరుకోబెట్టి మావని వెతకడానికి నేను వెళ్లాను. అప్పుడు నా దగ్గర మావ ఫొటో ఒక్కటి కూడా లేదు. తనకి సంబంధించిన ఏ గుర్తింపు కార్డు నా దగ్గర లేదు.

ఏడాది తిరక్కుండానే..

అతను దిగిన స్టేషను చుట్టుపక్కల కూలి పనులు చేసే చోటంతా వెదికాను. ఎక్కడా కనపడ లేదు. మావ లేకుండా ఊరు వచ్చేశాను. రోజులు గడుస్తున్న కొద్దీ అత్త మావ మీద బెంగపెట్టుకుంది. ఊళ్లో వాళ్లందరూ అతను చనిపోయి ఉంటాడని అనేవారు. ఆ మాటలకు అత్త మంచం పట్టి ఏడాది తిరగకుండానే చనిపోయింది' అని అప్పారావు అల్లుడు చందు ఊళ్లో సంగతులు చెప్పాడు.

బెంగ పెట్టేసుకుంది..

తండ్రి దూరమయ్యాడు. తల్లి లేదు. చంటిబిడ్డతో ఉన్న కూతురు సాయమ్మ, నాన్న తిరిగి వస్తాడని ఎదురు చూడని రోజు లేదు. అయితే సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ ఆమె ఆశలు వదిలేసుకుంది. 'నాన్న చాలా అమాయకంగా ఉండేవాడు. అమ్మే అన్ని చూసుకునేది. ఎప్పుడైతే దారి తప్పిపోయాడో, అప్పటి నుండి బెంగపెట్టేసుకుని చనిపోయింది. పుట్టింటి వాళ్లు ఎవరూ లేని నాకు చందూ, మా అత్త, చిన్నత్త ధైర్యం చెప్పారు. అమ్మానాన్న లేని లోటు లేకుండా ప్రేమ చూపించారు. ఇప్పుడు నాన్న తిరిగివచ్చాడు. చాలా సంతోషంగా ఉంది' అని సాయమ్మ గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ చీరచెంగుతో కళ్లు తుడుచుకుంది.

గొర్రెలు కాస్తున్న అప్పారావుకి తోటి పనోళ్లతో మాటలు కలపడానికి చాలా ఏళ్లు పట్టింది. అతని గోడు అర్థం చేసుకున్న వాళ్లు యజమానితో గట్టిగా మాట్లాడి డబ్బులు తీసుకుని ఇంటికి వెళ్లిపొమ్మని సలహా ఇచ్చేవాళ్లు. ఆ ధైర్యం అప్పారావుకి లేదు. తనకు తోచిన రీతిలో ప్రాధేయపడ్డాడు. ఏడ్చాడు. మొత్తుకున్నాడు. అయినా యజమాని గుండె కరగలేదు. అప్పారావు బాధని చూడలేక ఈసారి స్థానికులు తామే చొరవ చూపారు. అలా అప్పారావు గురించి శివగంగై జిల్లా అధికారులకు సమాచారం అందింది. వాళ్లు అప్పారావుని యజమాని నుండి విడిపించి నర్సింగ్ హోంలో చేర్చారు. అప్పారావు చెప్పిన వివరాల ప్రకారం పార్వతీపురం అధికారులకు విషయం చెప్పారు.

చందు, సాయమ్మ

ఇప్పుడు అధికారుల దగ్గర అప్పారావు ఫొటో ఉంది. అయితే తన వాళ్ల గురించిన ఏ వివరమూ అప్పారావు దగ్గర లేదు. పార్వతీపురం అధికారులు సోషల్‌మీడియాలో అప్పారావు ఫొటోని షేర్ చేశారు. ప్రకటన ఇచ్చారు. అది వైరల్ అయ్యి తాపీ పనికి వెళ్లిన చందూకి చేరింది. 'ఎప్పుడో తప్పిపోయిన మావని నేను సరిగ్గా ఆనమాళ్లు చేసుకోలేక పోయాను. పని ఉన్నా, మధ్యలోనే ఆపేసి ఆ రోజే ఇంటికి వెళ్లాను. సాయమ్మకి ఫొటో చూపించగానే గుర్తుపట్టింది. వెంటనే అధికారులు మమ్మల్ని మదురైకి తీసుకెళ్లారు. అక్కడ సాయమ్మని చూడగానే మావ పరుగెత్తుకు వచ్చాడు. బిడ్డని పట్టుకుని వెక్కివెక్కి ఏడ్చాడు. సాయమ్మ కూడా గట్టిగట్టిగా ఏడ్చింది. వాళ్లిద్దరినీ చూసి నాక్కూడా ఏడుపాగ లేదు' అని చందు చెప్పాడు.

అమాయకత్వం నిండిన ఈ మనుషులకు వచ్చిన కష్టం ఎవరూ తీర్చలేనిది. వాళ్లు కోల్పోయిన జీవితం ఎప్పటికీ తిరిగిరాదు. విచారించాల్సిన విషయమేమంటే, అప్పారావు చేసిన చాకిరీకి అతనికి యజమాని నుండి ఇప్పటికీ నయాపైసా రాలేదు. వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా కేసుల్లో అతను అరెస్టయి జైలుకెళ్లాడు. ఇప్పుడు అప్పారావుకి దక్కాల్సిన న్యాయం అధికారుల చేతుల్లోనే ఉంది.

- జ్యోతిర్మయి

శాసన మండలి సభ్యుల గ్రూప్ ఫొటో



శాసన సభ్యుల గ్రూప్ ఫొటో

అసెంబ్లీ ఫోటో షూట్‌కు యనమల, బాలకృష్ణ గైర్హాజరు

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులతో అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం ఫోటోసెషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు. శాసనసభ్యులు ఫోటో సెషన్ కార్యక్రమం పూర్తయిన అనంతరం శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు, డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్‌తో పాటు సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు, మండలిలో ప్రతిపక్ష నేత బొత్ససత్యనారాయణ సభ్యులు పాల్గొన్నారు. ఫోటో సెషన్‌కు సీనియర్ నేత, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ దూరంగా ఉన్నారు. కాగా అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్‌ను శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకు కాఫీని డిప్యూటీ సిఎంకు సిఎం అందించారు.

అనిల్ మార్క్‌తోనే

అనిల్ రావిపూడి, చిరంజీవి కాంబోలో రాబోతున్న సినిమాలో చిరంజీవిని సరికొత్తగా చూపించబోతున్నారని తెలుస్తోంది. డూయెట్లు, లవ్‌ట్రాక్ వంటి వాటి జోలికి వెళ్లడం లేదు. చిరంజీవిని కంప్లీట్ ఫ్యామిలీమెన్‌గా చూపించబోతున్నారని వార్తలు వస్తున్నాయి. అలాగే చిరంజీవి వయసు తగ్గట్టుగానే పాత్రను రాసుకున్నారని సమాచారం. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇంద్ర తర్వాత చిరంజీవి రాయలసీమ నేపథ్యంలో సినిమా చేయలేదు. ఇంద్రలో కూడా సీమ యాసను పూర్తిగా వాడలేదు. ఈ చిత్రంలో మాత్రం చిరంజీవి పూర్తిగా రాయలసీమ యాసలోనే మాట్లాడతారని తెలుస్తోంది. డైలాగుల విషయంలోనూ అనిల్ జాగ్రత్త పడుతున్నారు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రలకు భూమిక, మృణాల్ ఠాకుర్‌లను ఎంపిక చేసినట్లు టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

ప్రజాప్రతినిధుల క్రీడా సంబరాలు ప్రారంభం

ప్రజాశక్తి – ఎడ్యుకేషన్ (విజయవాడ)

శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల క్రీడా సంబరాలను మంగళవారం రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉపసభాపతి కె.రఘురామకృష్ణరాజు, మంత్రులతో కలిసి పోటీలను ప్రారంభించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు క్రీడాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, మూడు రోజులపాటు ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం 2 గంటల వరకు అసెంబ్లీ నిర్వహించి ఆ తర్వాత క్రీడా పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. ఉపసభాపతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల్లో కూడా ఎంతో మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రోత్సాహం అందిస్తోందన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల క్రీడల నిర్వహణతో పాత సంప్రదాయానికి నాంది పలికామని తెలిపారు. తొలుత మంత్రులు, చీఫ్ విప్‌లతో కలిసి స్పీకర్, డిప్యూటీ స్పీకర్ క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.

మంగళవారం జరిగిన థగ్ ఆఫ్ వార్ పోటీలో మహిళా మంత్రులు పాల్గొని తాడు లాగారు. మంత్రి సంధ్యారాణి వెర్సెస్ మంత్రి అనిత టీమ్ మధ్య జరిగిన థగ్ ఆఫ్ వార్ పోటీలో సంధ్యారాణి టీమ్ గెలుపొందింది. మహిళా, పురుష ప్రజా ప్రతినిధుల మధ్య జరిగిన థగ్ ఆఫ్ వార్ పోటీలో మహిళా ప్రజాప్రతినిధులు గెలుపొందారు. ప్రజాప్రతినిధులు సిఎం, స్పీకర్ టీములుగా క్రికెట్‌లో పోటీపడ్డారు. వాలీబాల్, షటిల్ తదితర పోటీలు జరిగాయి.

కోల్‌కతా టైటిల్ నిలబెట్టుకునేనా?

ఐపిఎల్ సీజన్-18

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్-18 మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ (కెకెఆర్) డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. 2024 సీజన్‌లో ఏమాత్రం అంచనాల్లేకుండా బరిలోకి దిగిన కోల్‌కతా ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. టైటిల్‌ను చేజిక్కించుకొనే క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను క్వాలిఫయర్-1తో పాటు ఫైనల్‌లోనూ చిత్తు చేసి హ్యాట్రిక్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. కానీ ఈసారి కోల్‌కతాకు పెను సవాళ్లు ఎదురవుతున్నాయి. దశాబ్ది విరామం తర్వాత తమకు ట్రోఫీని అందించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను సైతం పక్కనబెట్టి అతడిని వేలానికి వదిలేసిన కెకెఆర్ యాజమాన్యం పెద్ద తప్పే చేసింది. ఈ క్రమంలోనే ఈ ఫార్మాట్‌లో గొప్ప రికార్డేమీ లేని అజింక్యా రహానేకు సారథ్య బాధ్యతలు అప్పగించింది.

కెప్టెన్ అజింక్యా రహానేతో వైస్ కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్, రింకూ సింగ్

శ్రేయస్‌ను వదులుకున్న కెకెఆర్ యాజమాన్యం వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను ఏకంగా రూ. 23.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఈ క్రమంలో అతడికే సారథ్య పగ్గాలు అప్పజెప్పుతారని అంతా భావించినా.. టీమ్ మేనేజ్‌మెంట్ అనూహ్యంగా రహానేను కెప్టెన్‌గా, వెంకటేశ్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. వీరు ఈసారి కెకెఆర్‌ను ఏ మేరకు ముందుకు తీసుకెళ్తారనేది ఊహాజనితం. రహానే గతేడాది జరిగిన సయ్యిద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీలో 164.56 సగటుతో టాప్ స్కోరర్(469)గా నిలిచాడు. ఇక 2021 నుంచి కోల్‌కతాకు ఆడుతూ గత సీజన్‌లో 46 సగటుతో 370 పరుగులు చేసిన వెంకటేశ్ మిడిలార్డర్‌లో అత్యంత కీలకం. తనదైన రోజున అతడి విధ్వంసం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుంది. మిడిలార్డర్‌తో పాటు లోయరార్డర్‌లో దుర్బేధ్యమైన లైనప్ కెకెఆర్ సొంతం. సిక్సర్ల రింకూ సింగ్, హార్డ్ హిట్టర్లు ఆండ్రీ రస్సెల్, మన్‌దీప్ సింగ్ వంటి నాణ్యమైన ఫినిషర్లు కోల్‌కతాకు ఉన్నారు. ఇక భారత చాంపియన్స్ ట్రోఫీలో కీలకపాత్ర పోషించిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నైట్‌రైడర్స్‌కు వెలకట్టలేని ఆస్తి. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్‌కు సహకరించే ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై అతడు అత్యంత ప్రమాదకారి. నరైన్‌కు అండగా వరుణ్ మ్యాజిక్ చేస్తే ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టడం ఖాయం.

పొగాకు, మద్యం, క్రిప్టో ప్రకటనలు నిషేధం

ఈనెల 22నుంచి ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-18 ప్రారంభం కానుంది. ఈ క్రమంలో భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) తాజాగా ఒక ప్రకటనను విడుదల చేసింది. ఐపిఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్టేడియాలకు విచ్చేసి అభిమానులు పొగాకు, మద్యం, క్రిప్టో ప్రకటనలను ప్రదర్శించకూడదని ప్రకటించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే ఈ నిషేధం విధిస్తున్నట్లు తాజా ప్రకటనలో తెలిపింది. ఈనెల 22న కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్‌గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌తో ఈ ఏడాది ఐపిఎల్ సీజన్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ ప్రారంభానికి ముందు బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం కూడా కోల్‌కతాలోనే జరగనుంది.

మలయాళీ గీత రచయిత గోపాల కృష్ణన్ మృతి

ప్రముఖ మలయాళీ గీత రచయిత మంకొంబు గోపాలకృష్ణన్ (78) అనారోగ్యంతో మార్చి 17వ తేదీ కొచ్చిలో కన్నుమూశారు. దాదాపు 200 చిత్రాలలో 700లకు పైగా ఆయన పాటలు రాశారు. పలు చిత్రాలకు కథ, మాటలు, స్క్రీన్ ప్లే సమకూర్చారు. వివిధ భాషల నుండి మలయాళంలోకి అనువాదమైన చిత్రాలకు ఆయన ఎక్కువ పని చేశారు. గోపాలకృష్ణన్ మృతి పట్ల రాజమౌళి సంతాపం వ్యక్తం చేశారు. రాజమౌళి రూపొందించిన 'ఈగ, బాహుబలి, ట్రిపుల్ ఆర్' చిత్రాల మలయాళ వర్షన్‌కు గోపాలకృష్ణన్ మాటలు, కొన్ని పాటలు రాశారు. 1976లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆయన ఓ పాట రాశారు.

అస్మిత్, సుబ్రమణ్యం శుభారంభం

స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

బసెల్(స్విట్జర్లాండ్): స్విస్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు అస్మిత్ శెట్టి, సుబ్రమణ్యం శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన క్వాలిఫయర్-1లో అస్మిత్ శెట్టి 21-6, 21-8తో రఫేల్(ఫ్రాన్స్)ను, సుబ్రమణ్యం 21-7, 21-10తో భారత్‌కే చెందిన మన్నేపల్లిని చిత్తుచేశారు. మరో పోటీలో కరుణాకరణ్ 19-21, 21-19, 16-21తో హోయ్(కజకిస్తాన్) చేతిలో ఓడారు. మహిళల సింగిల్స్‌లో బరూహ 21-16, 21-11 తో ఫ్రాన్స్ షట్లర్‌ను చిత్తుచేశారు. మరో పోటీలో వాలిశెట్టి 21-16, 22-24, 5-21తో నల్‌బనిటోవా(బల్గేరియా) చేతిలో పోరాడి ఓడింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో ఎస్.మిశ్రా, అగర్వాల్ జంట 21-14, 16-21, 21-14తో ఫ్రాన్స్ జంటను ఓడించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68